ప్రభాత
# నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | TGTEL/25/A0100 | వాస్తవాలే వార్తలుగా..

16.8.2025 శనివారం Saturday | సంపుటి (volume): 1 సంచిక (Issue): 68 | పేజీలు : 16 Pages : 16 | వెల రూ. 2.00 | Published from : Hyderabad Circulated to : Telangana

రిపోర్టర్లు కావలెను
జర్నలిజంలో ఆసక్తి ఉన్నవారికి నేటి సాక్షి ఆహ్వానం పలుకుతుంది.
తెలుగు రాష్ట్రాలలో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తి, అనుభవం ఉన్నవారు ఈ క్రింది నంబర్లకు కాల్ చేసి సంప్రదించగలరు.
9119949944
7897222788 - 7897222789

## భారత్‌ను రక్షించే సుదర్శన చక్రం సిద్ధం

రక్షణ విషయంలో కేంద్రం కీలక నిర్ణయం

- ఆపరేషన్ సిందూర్‌తో పాక్‌ను దెబ్బతీశాం
- యువతకు పిఎం వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన
- దీపావళి నుంచి జిఎస్టీ సవరణలు అమలు
- ఎర్రకోటపై జెండా ఆవిష్కరించిన ప్రధాని మోడీ



భారత్‌ను ఎలాంటి ముప్పు నుంచైనా రక్షించేందుకు బహుళ అంచెల భద్రతా వ్యవస్థగా మిషన్ 'సుదర్శన్ చక్ర'ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రకటించారు. దేశీయ సాంకేతికతో వచ్చే పదేళ్లలో దీనిని అభివృద్ధి చేస్తామని చెప్పారు. నిఘా, సైబర్ ప్రొటెక్షన్‌తో ప్రతి పౌరుడు దీని కింద సురక్షితంగా ఉంటాడని భావిస్తున్నట్టు చెప్పారు. ఈ వ్యవస్థ శత్రువులు, ఉగ్రవాదాలను నుంచి కీలక ప్రదేశాలను కాపాడుతుందని భరోసా ఇచ్చారు. మహాభారతంలోని శ్రీ కృష్ణుడి స్ఫూర్తిగా ఈ నిర్ణయం తీసుకున్నామని అన్నారు. దేశ 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోటపై జాతీయజెండాను ఎగురువేసిన అనంతరం జాతినుద్దేశించి మోదీ ప్రసంగించారు.

04



## సంక్షేమానికి కేరాఫ్ కాంగ్రెస్ పాలన

ఆలోచనలో స్పష్టత.. అమలులో పారదర్శకత ▪ రాష్ట్రాన్ని అగ్రభాగాన నిలబెట్టడమే లక్ష్యం

- ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించాం
- ప్రజలు, ఉద్యమకారులు, అమరవీరుల ఆకాంక్షలకు పెద్దపీట
- 3.10 కోట్ల మందికి సన్నబియ్యం అందిస్తున్నాం
- 25.35 లక్షల మంది రైతులకు, రూ.20,616 కోట్ల రుణమాఫీ
- డ్రగ్స్‌పై దాడితో యువతను మత్తు నుంచి విముక్తి చేస్తున్నాం..
- గోల్కొండ కోటలో త్రివర్ణ పతకాం ఎగురేసిన సీఎం రేవంత్

**హైదరాబాద్, ఆగస్ట్ 15:** సంక్షేమానికి కేరాఫ్ కాంగ్రెస్ పాలన అని, దీనికి చరిత్రే సాక్ష్యం అని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. పాలనలో పారదర్శకత, అభివృద్ధిలో ఆధునికత, సంక్షేమంలో సరికొత్త చరిత్రను రాస్తూ.. తెలంగాణను 20 నెలల కాలంలోనే దేశానికి రోల్ మోడల్‌గా నిలబెట్టాం అని చెప్పారు.

మిగతా 2 లో



## నీటి వాటాల విషయంలో రాజీలేదు

కృష్ణ, గోదావరి జలాలను పూర్తిగా వినియోగిస్తాం
హైడ్రాతోనే హైదరాబాద్‌కు రక్షణ
కాళేశ్వరంతో అప్పలకుప్ప చేసిన గత ప్రభుత్వం

02

## ఫెర్టిలిటీ సెంటర్ల గుట్టురట్టు

- ఆంధ్రాకు చెందిన తల్లీ కొడుకుల అరెస్ట్



.. వివరాలు 2లో

## 60కి చేరిన కాశ్మీర్ క్లౌడ్ బరస్ట్ మృతులు

- మరో వందమందికి తీవ్ర గాయాలు
- కొనసాగుతున్న సహాయక చర్యలు

04



## రాహుల్‌కు కనీస అవగాహన లేదు

కేంద్రమంత్రి బండి సంజయ్



.. వివరాలు 3లో

## శూన్యం నుంచి సునామీని సృష్టించిన కేసీఆర్

- ఉద్యమ నిర్మాణం ఆశామాషీ వ్యవహారం కాదు
- ప్రజా యోధుడు పుస్తకావిష్కరణలో కేటీఆర్



**హైదరాబాద్, ఆగస్ట్ 15:** శూన్యం నుంచి సునామిని సృష్టించిన నాయకుడు కేసీఆర్ అని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశంసించారు. తెలంగాణ ప్రజల మనోభావాలను భారత పార్లమెంట్‌కు చేరేలా ఉద్యమ నిర్మాణాన్ని చేయడం ఆశామాషీ వ్యవహారం కాదు. 'తల్లికి జన్మనిచ్చిన తనయుడు ఇతడు' అని గోరటి వెంకన్న కేసీఆర్‌ను ప్రశంసించడం ఏమాత్రం అతిశయోక్తి కాదు అని కేటీఆర్ అన్నారు. మహేంద్ర తోటకూరి రచించిన ప్రజా యోధుడు పుస్తకాన్ని తెలంగాణ భవన్‌లో కేటీఆర్ ఆవిష్కరించి మాట్లాడారు. 2004లో భారతదేశానికి తిరిగి వచ్చి ఉద్యోగం చేస్తూనే 2006 వరకు జయశంకర్ సార్, విద్యాసాగర్ సార్, కేసీఆర్‌తో గడిపే అవకాశం దక్కింది. ఈ రెండు సంవత్సరాల కాలంలో చాలా అనుమానాలు, సందేహాలను నివృత్తి చేసుకునే అవకాశం కలిగింది.

మిగతా 3 లో



## రాజ్‌భవన్ ఎట్‌హోమ్‌కు సీఎం

స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ రాజ్‌భవన్‌లో ఎట్‌హెూం కార్యక్రమం జరిగింది. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఇచ్చిన తేనీటి విందుకు సీఎం రేవంత్‌రెడ్డి , డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కతో పాటు మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నేతలు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు హాజరయ్యారు. కార్యక్రమానికి హాజరైన వారి వద్దకు గవర్నర్, సీఎం వెళ్లి పలకరించారు.

2వ పేజీలో..

## రెండేళ్ల పాలనలో అప్పులు.. పన్నులు

03



రేవంత్ సర్కార్‌పై హరీష్ రావు విమర్శలు



## దొంగ ఓట్లపై రాహుల్ పోరాటం

గాంధీభవన్‌లో మహేశ్ కుమార్ గౌడ్

03



02

## రంగారెడ్డిలో బీఆర్ఎస్‌కు బిగ్‌షాక్

- కాంగ్రెస్‌లో చేరిన 250 మంది నాయకులు
- ఆహ్వానించిన ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్

రంగారెడ్డి జిల్లాలో బీఆర్ఎస్‌కు బిగ్ షాక్ తగిలింది. పార్టీకి చెందిన కీలక నేతతో పాటు 250 మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. శుక్రవారం రాజేంద్ర నగర్ సర్కిల్ మైలర్ దేవ్ పల్లి డివిజన్ నేతలు మూకుమ్మడిగా బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి షాక్ ఇచ్చారు.



# జెండా ఎగరేసిన గవర్నర్

**హైదరాబాద్, ఆగస్ట్ 15:** తెలంగాణ వ్యాప్తంగా 79వ స్వాతంత్య్ర వేడుకలు ఘనంగా జరిగాయి. రాజ్‌భవన్‌లో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అసెంబ్లీ ప్రాంగణంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మండలిలో ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి జాతీయ పతాకావిష్కరణ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి పనులు, పథకాలను గురించి వివరించారు. హైదరాబాద్‌లో జీహెచ్‌ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి జాతీయ జెండా ఎగురవేశారు. వివిధ నియోజకవర్గ కేంద్రాల్లో ఎమ్మెల్యేలు, ఎంపీలు జెండా ఎగురవేశారు. వివిధ జిల్లా కార్యాలయాల ఎదుట ఆయా జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు పతాకావిష్కరణ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలు, కళాశాల ప్రాంగణాలు మువ్వన్నెల జెండాలతో మెరిసిపోయాయి. జిల్లా కేంద్రాల్లో మంత్రులు జెండా ఎగురేసి ప్రభుత్వ ప్రాధాన్యాలను వివరించారు. హైకోర్టులో చీఫ్ జస్టిస్ జెండా ఎగురేశారు. ఈకార్యక్రమానికి న్యాయవాదులు, న్యాయమూర్తులు హాజరయ్యారు.

# రాజ్‌భవన్ ఎట్‌హోమ్‌కు సీఎం హాజరు



**హైదరాబాద్, ఆగస్ట్ 15:** స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ రాజ్‌భవన్‌లో ఎట్‌హోం కార్యక్రమం జరిగింది. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఇచ్చిన తేనీటి విందుకు సీఎం రేవంత్‌రెడ్డి , డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కతో పాటు- పలువురు మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నేతలు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు హాజరయ్యారు. కార్యక్రమానికి హాజరైన వారి వద్దకు గవర్నర్, సీఎం వెళ్లి పలకరించారు. ఏటా స్వాంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇలా కార్యక్రమం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.


## CHANGE OF NAME

**Shaik Mubarak Hussain** S/oMohammed Mukthar Hussain, H.No. 2-8-496, old colony, Kagaznagar, Komaram Bheem Dist. My Name was changed as **MOHAMMED MUBARAK HUSSAIN S/O MOHAMMED MUKTHAR HUSSAIN.**

(NS_ 18821)

**Shaik Mehraj Begum** W/o Mohammed Mukthar Hussain, H.No. 2-8-496, old colony, Kagaznagar, Komaram Bheem Dist. My Name was changed to **MEHRAJ BEGUM WIO MOHAMMED MUKTHAR HUSSAIN.**

(NS_ 18822)

**Shaik Mukthar Hussain** S/o Mohammed Kara Hussain, H.No. 2-8-496, old colony, Kagaznagar, My Name was changed to **MOHAMMED MUKTHAR HUSSAIN S/O MOHAMMED KARAR HUSSAIN.**

(NS_ 18823)


# సంక్షేమానికి కేరాఫ్ కాంగ్రెస్ పాలన

మొదటి పేజీ తరువాయి



ద్విముఖ విధానంతో తమ ప్రభుత్వం పాలన సాగిస్తోందన్నారు. తమ ఆలోచనలో స్పష్టత ఉందని, అమలులో పారదర్శకత ఉందన్నారు. అందరినీ కలుపుకుని, అద్భుతాలు సృష్టించే సమ్మిళిత అభివృద్ధి విధానాన్ని తాము ఎంచుకున్నాం అని సీఎం చెప్పారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గోల్కొండ కోటలో జాతీయ పతాకాన్ని సీఎం రేవంత్ ఆవిష్కరించారు. అంతకుముందు అమరవీరులకు నివాళి అర్పించారు. భారత ప్రజలకు 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు చెప్పారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం తమ జీవితాలు త్యాగం చేసిన మహనీయులకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నా. గాంధీజీ సారథ్యంలో సాగిన భారత స్వాతంత్ర్య పోరాటం ప్రపంచానికి ఆదర్శంగా నిలిచింది. అహింసే అస్త్రంగా మహా సంగ్రామాన్ని గెలిచి ప్రపంచానికి సరికొత్త పోరాట పంథాను పరిచయం చేసింది. మహాత్ముడి సారథ్యంలో బయట శత్రువులైన బ్రిటీషర్లపై యుద్ధం గెలిచాం. పండిట్ జవహర్ లాల్ నెహ్రూ సారథ్యంలో ప్రజాస్వామ్య పాలనకు పునాదులు వేసుకున్నాం. ఆ నాటి స్ఫూర్తిని, ఆ మహనీయుల వారసత్వాన్ని కొనసాగిస్తూ.. తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచంలోనే అగ్రభాగాన నిలబెట్టే లక్ష్యాలతో మేం పరిపాలన సాగిస్తున్నాం. స్వాతంత్ర్యం సిద్ధించే సమయానికి దేశం అల్లకల్లోల పరిస్థితుల్లో ఉంది. శూన్యం నుండి మన ప్రయాణం మొదలైంది. శిఖరాలే లక్ష్యంగా సంకల్పం తీసుకుని మన పెద్దలు ఈ దేశాన్ని ముందుకు నడిపించారు. ఈ రోజు మనం చూస్తున్న ఆధునిక భారతం ఐదేళ్లలోనో, పదేళ్లలోనో సాధించిన విజయం కాదు. దీని వెనుక 79 ఏళ్ల కఠోర శ్రమ ఉంది. ఎందరో గొప్ప నాయకుల త్యాగం, చెమట, రక్తం ఉంది. ఈ సుదీర్ఘ ప్రస్థానం తర్వాతే నేడు మనం ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తున్నాం. వారు అందించిన ఈ ఘనమైన వారసత్వాన్ని విజయవంతంగా ముందుకు తీసుకువెళ్లడం మన ముందున్న కర్తవ్యం. ఆ స్ఫూర్తితోనే తెలంగాణలో ప్రజా ప్రభుత్వం పని చేస్తోందని సీఎం రేవంత్ చెప్పారు. 2023 డిసెంబర్ 7న మేము బాధ్యతలు స్వీకరించగానే రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించాం. ప్రజలు, ఉద్యమకారులు, అమరవీరుల ఆకాంక్షలు, ఆశయాలకు అనుగుణంగా విధాన నిర్ణయాలు తీసుకున్నాం. రైతులు, మహిళలు, యువత భవితకు పెద్దపీట వేశాం. కుల గణనతో బలహీనవర్గాల వందేళ్ల కలను నిజం చేశాం. ఎస్సీ వర్గీకరణతో దశాబ్దాల నిరీక్షణకు తెరదించాం. ఇవి గొప్ప నిర్ణయాలు మాత్రమే కాదు.. అత్యంత సాహసోపేత నిర్ణయాలు కూడా. పాలనలో పారదర్శకత, అభివృద్ధిలో ఆధునికత, సంక్షేమంలో సరికొత్త చరిత్రను రాస్తూ తెలంగాణను 20 నెలల కాలంలోనే దేశానికి రోల్ మోడల్ గా నిలబెట్టాం. సంక్షేమానికి కేరాఫ్ కాంగ్రెస్ పాలన, దీనికి చరిత్రే సాక్ష్యం. 70 ఏళ్లుగా పీడీఎస్ వ్యవస్థ పేద ప్రజల ఆహార భద్రతకు భరోసా ఇస్తోంది. అదే స్ఫూర్తితో ప్రజా ప్రభుత్వం ఉగాది నుంచి సన్న బియ్యం పంపిణీని ప్రారంభించింది. 13 వేల కోట్ల రూపాయల వ్యయంతో 3.10 కోట్ల మందికి సన్నబియ్యం అందిస్తున్నాం. ఈ రోజు ధనికులతో సమానంగా పేదవారు సన్న బియ్యంతో భోజనం చేస్తున్నారు. ప్రజా ప్రభుత్వం వచ్చాకే ఆ ఎదురుచూపులకు పరిష్కారం లభించింది. ఈ ఏడాది జూలై 14 నుంచి రాష్ట్రం వ్యాప్తంగా నూతన రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభించాం. తెలంగాణ రైతుకు 2022 మే 6న వరంగల్ వేదికగా రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని మేం మాట ఇచ్చాం. గత ఏడాది ఇదే ఆగస్టు 15న రైతు రుణమాఫీకి శ్రీకారం చుట్టాం. రాష్ట్రంలోని 25.35 లక్షల మంది రైతులకు, రూ.20,616 కోట్ల రుణమాఫీ చేసి కొత్త చరిత్ర రాశాం. ఇందిరమ్మ రైతు భరోసా కింద ఎకరాకు రూ.12 వేల పెట్టుబడి సాయం ప్రకటించాం. కేవలం తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్లు రైతుల ఖాతాల్లో వేశాం. తొలి విడతగా ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశాం. దీనికి రూ.22,500 కోట్లు వెచ్చిస్తున్నాం. రాష్ట్రంలోని నాలుగు ఐటీడీఏ ప్రాంతాల్లో 22,016 ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చాం. సామాజిక న్యాయం కాంగ్రెస్ డీఎన్ఏలోనే ఉంది. మసకబారిన ఆరోగ్య శ్రీ పథకానికి పూర్వవైభవం తెచ్చాం. బాధ్యతలు స్వీకరించిన వెంటనే ఆరోగ్యశ్రీ పరిధిని రూ.10 లక్షలకు పెంచాం. 27 ఎకరాల విస్తీర్ణంలో 2,700 కోట్ల రూపాయల వ్యయంతో నయా ఉస్మానియా ఆస్పత్రి భవన సముదాయాన్ని నిర్మిస్తున్నాం. రాష్ట్రంలో అనేక చోట్ల వైద్య విద్యా కళాశాలలు నిర్మిస్తున్నాం. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వైద్యారోగ్య రంగంపై 16 వేల 521 కోట్ల రూపాయలు వ్యయం చేశాం. మహిళా ఉన్నతి-తెలంగాణ ప్రగతి అనే నినాదంతో కోటి మంది ఆడబిడ్డలను కోటీ-శ్వరులను చేయాలన్న లక్ష్యంతో మేం పని చేస్తున్నాం. బాధ్యతలు స్వీకరించిన 48 గంటల్లోనే మహాలక్ష్మి పథకం కింద ఆడబిడ్డలకు ఆర్టీసీలో ఉచిత రవాణా సౌకర్యాన్ని కల్పించాం. ఈ పథకం కింద ఆడబిడ్డలకు రూ.6790 కోట్లు- ఆదా అయ్యింది. ఇటీ-వలే 200 కోట్ల జీరో టికెట్ల మైలురాయిని దాటడం మా విజయాలలో మరో మైలురాయి. రాష్ట్రంలో ఆడబిడ్డల సంక్షేమం, అభివృద్ధి కోసం మా ప్రభుత్వం మొత్తంగా 46,689 కోట్లు- సమకూర్చింది. యువత తెలంగాణ శక్తికి ప్రతీక. గడచిన పదేళ్లలో యువతను మత్తుకు బానిసలను చేసే కుట్ర జరిగింది. ఆ కుట్రను మేం ఛేదించాం. ఇవ్వాళ తెలంగాణలో డ్రగ్స్ అనే మాట వినబడటానికి వీలు లేకుండా కఠినంగా వ్యవహరిస్తున్నాం. 20 నెలల కాలంలో దాదాపు 60 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం' అని సీఎం చెప్పుకొచ్చారు.

# నీటి వాటాల విషయంలో రాజీలేదు

**కృష్ణ, గోదావరి జలాలను వినియోగిస్తాం**

**హైడ్రాతోనే హైదరాబాద్‌కు రక్షణ**

**కాళేశ్వరంతో అప్పులకుప్ప చేసిన గత ప్రభుత్వం**

**గోల్కొండ కోటపై నుంచి రేవంత్ ప్రసంగం**



**హైదరాబాద్, ఆగస్ట్ 15:** కృష్ణా గోదావరి జలాల్లో మన వాటాల సాధనలో రాజీ పడబోమని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. గత పాలకుల నిర్లక్ష్యంతో జరిగిన నష్టాన్ని భర్తీ చేస్తూనే.. శాశ్వత హక్కుల సాధనలో విజయం సాధించేలా ప్రభుత్వం వ్యూహాత్మక ప్రణాళికతో పని చేస్తుందన్నారు. స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా గోల్కొండ కోటలో జాతీయ పతాకాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణకు రావాల్సిన వాటా విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. నీటి కోసమే ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకున్నామని కృష్ణా, గోదావరి నదుల్లో తెలంగాణ వాటాలోని ప్రతి చుక్కా నీటిని తీసుకుంటామని పేర్కొన్నారు. ఎవరి ఒత్తిడికి లొంగేది లేదు.. బెదిరేది లేదని.. కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణకు రావాల్సిన వాటాను తీసుకుని తీరుతామని తేల్చి చెప్పారు. 4 కోట్ల ప్రజల పక్షాన తెలంగాణ హక్కులను సాధించుకుంటామన్నారు. తెలంగాణకు నీరు ఇచ్చాకే మిగితా ఎవరికైనా ఇచ్చేదన్నారు. ఎవరెన్ని కుట్రలు చేసిన తిప్పికొట్టే బాధ్యత మాదని అన్నారు. హైదరాబాద్ తెలంగాణకు బలమని.. రాష్ట్ర రాజధానిలో సగర్వంగా మిస్ వరల్డ్ కాంపిటిషన్ నిర్వహించుకున్నామని గుర్తు చేశారు. ప్రపంచ నగరాలతో పోటీ- పడేలా హైదరాబాద్‌ను మరింత తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. తెలంగాణ గొప్పతనాన్ని ప్రపంచానికి తెలియజేయాలని.. ఇందు కోసం తెలంగాణ రైజింగ్ 2047 డాక్యుమెంటరీని రూపొందిస్తున్నామని తెలిపారు. తెలంగాణ రైజింగ్ 2047 డాక్యుమెంటరీని ఈ ఏడాది డిసెంబర్ కల్లా రిలీజ్ చేసి జాతికి అంకితమిస్తామని చెప్పారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రూ.లక్ష కోట్లు ఖర్చు పెట్టిన కాళేశ్వరం గోదావరిలో కలిసిపోయిందని విమర్శించారు. రాజకీయ ప్రయోజనాల కోసం ప్రతిపక్షాలు హైడ్రాను అస్త్రంగా వాడుకుంటున్నాయని సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. హైదరాబాద్ నగరంలో భారీ వర్షాలు కురుసినప్పుడు గతంలో పరిస్థితికి, ఇప్పటి పరిస్థితికి భేరీజు వేడుకోండన్నారు. ఎంత భారీ వర్షం పడినా గంటా, రెండు గంటల వ్యవధిలోనే ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించి.. వరద నీటిని మళ్లించడంలో హైడ్రా బాగా పని చేస్తోందని ప్రశంసించారు. అక్రమ నిర్మాణాల విషయంలో చర్యలు తీసుకోవడం, చెరువుల పునరుద్ధరణలో హైడ్రా సమర్ధవంతంగా పని చేస్తోందన్నారు. హైడ్రా అవసరాన్ని హైదరాబాద్ గుర్తిస్తోందని, హైడ్రాను బూచిగా చూపి రాజకీయ లబ్ది పొందాలనుకోవడం దుర్మార్గం అని విమర్శించారు. పేదలు మురికి కూపంలో జీవితాలు వెల్లదీయాలని సంకుచితంగా ఆలోచించే వాళ్లే హైడ్రాను వ్యతిరేకిస్తూ దానిని ఒక బూచిగా చూపిస్తూ పేదల్లో అలజడి సృష్టించే ప్రయత్నాలు చేస్తున్నారని సీఎం మండిపడ్డారు. ఇప్పటి వరకు హైడ్రా 13 పార్కులు, 20 సరస్సులను ఆక్రమణల నుంచి రక్షించింది. అంబర్ పేట బతుకమ్మ కుంటను పునరుద్ధరించింది. 30 వేల కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూములను కాపాడింది. ఈరోజు సామాన్య ప్రజలు హైడ్రాకు పాలాభిషేకం చేస్తున్నారు. మేం అధికారం చేపట్టే నాటికి వారసత్వంగా 8 లక్షల 21 వేల 651 కోట్ల అప్పులు, బకాయిలుగా మిగిల్చి వెళ్లారు. దీనిలో 6 లక్షల 71 వేల 757 కోట్ల అప్పులు.. ఉద్యోగుల, ఇతర పథకాలకు సంబంధించిన బకాయిలు 40 వేల 154 కోట్లు-. ఎస్సీ, ఎస్టీ సబ్ ఎ÷-లాన్, సింగరేణి, విద్యుత్ ఇతర విభాగాలకు చెల్లించాల్సిన బకాయిలు లక్షా 9 వేల 740 కోట్లు-. గత పాలకులు చేసిన అప్పును సర్వీస్ చేయడానికి ఇప్పటి దాకా అసలు రూపేణా లక్షా 32 వేల 498 కోట్లు-, వడ్డీలకు 88 వేల 178 కోట్లు- అలిసి మొత్తం 2 లక్షల 20 వేల 676 కోట్ల డేట్ సర్వీసింగ్ చేశాం' అని సీఎం చెప్పారు.

# పారదర్శకతతోనే అభివృద్ధి పరుగులు

**హైదరాబాద్ అభివృద్దిలో ఎందరిదో పాత్ర**

**క్రెడాయ్ ప్రాపర్టీ షో ప్రారంభోత్సవంలో సీఎం**

**హైదరాబాద్, ఆగస్ట్ 15:** ప్రభుత్వ విధానపరమైన నిర్ణయాల్లో పారదర్శకత ఉండాలని, అప్పుడే అభివృద్ధి పరుగులు పెడుతుందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్ హైటెక్స్‌లో క్రెడాయ్ ప్రాపర్టీ షోను ఆయన ప్రారంభించారు. 3 రోజుల పాటు ఈ ప్రాపర్టీ షో కొనసాగనుంది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. శతాబ్దాలుగా సాగిన హైదరాబాద్ అభివృద్ధిలో ఎంతో మంది పాత్ర ఉందన్నారు. పాలకులు మారినా పాలసీ పెరాలసిస్ లేకపోవడంతో అభివృద్ధి కొనసాగిందని చెప్పారు.రాష్ట్రాభివృద్ధిని పణంగా పెట్టే ఎలాంటి నిర్ణయాలను ఈ ప్రభుత్వం తీసుకోదు. పెట్టుబడులకు రక్షణ కల్పించడమే కాదు.. లాభాలు వచ్చేలా ప్రోత్సహించే బాధ్యత నాది. దేశ విదేశాలు తిరుగుతూ పెట్టుబడుల కోసం ప్రయత్నిస్తున్నాం. స్వదేశీ పెట్టుబడుల విషయంలో కొందరు అపోహలు సృష్టిస్తున్నారు. విదేశీ సంస్థలను ప్రోత్సహించిన మేము.. ఈ దేశవాసులను ఎందుకు ప్రోత్సహించమో ఆలోచించాలన్నారు. త్వరలోనే వరంగల్, ఆదిలాబాద్‌కు విమానాశ్రయాలు సాధిస్తాం. రీజినల్ రింగ్‌రోడ్డు, రీజినల్ రింగ్‌రోడ్డు రైలు రింగ్ కోసం కృషి చేస్తున్నామని రేవంత్ తెలిపారు. విదేశీ సంస్థలను ప్రోత్సహించిన తాము.. ఈ దేశ, రాష్ట్ర సంస్థలను ఎందుకు ప్రోత్సహించమో ఆలోచించాలన్నారు. మిమ్మల్ని ఎందుకు వదులుకుంటాం అని, అపోహలు సృష్టించే వాళ్లతో ప్రయాణిస్తే ఇలాగే ఉంటుందని పేర్కొన్నారు. ప్రభుత్వ విధానపరమైన నిర్ణయాల్లో పారదర్శకత ఉండాలని, అప్పుడే అభివృద్ధి పరుగులు పెడుతుందన్నారు. పెట్టు-బడులకు రక్షణ కల్పించడమే కాదు, లాభాలు వచ్చేలా ప్రోత్సహించే బాధ్యత తనది అని సీఎం హామీ ఇచ్చారు. ప్రతీ వ్యక్తిని సంతోష పెట్టకపోవచ్చు. నేను మధ్యతరగతి ఆలోచన ఉన్న వాణ్ణి, ఉన్నంతలో సర్దుకుపోయే తత్వం నాది. నేను ఓపెన్ మైండ్‌తో ఉన్నా. నాకు 10 ఆప్షన్స్.. మీకు ఒకటే ఆప్షన్. వైఎస్ ఔటర్ వేసినప్పుడు కూడా ఆరోపణలు చేశారు, అపోహలు సృష్టించారు. ఎవరు ఏం ఆలోచన చేసినా దాని వెనక ఎవరో ఒకరు బెనిఫిట్ అవుతారు. ఫోర్త్ సిటీ- అంటే.. కొందరు ఫోర్ బ్రదర్స్ అంటున్నారు. మీరే కదా నా ఫోర్ బ్రదర్స్. మెట్రో విస్తరణ చేయకపోవడం వల్ల పదేళ్లు వెనక పడ్డం. డిల్లీ పోతున్నారు అని లెక్కలు వేస్తున్నారు. అనుమతులు ఇచ్చే వారు డిల్లీలోనే కదా ఉన్నది. సీఎంకి డిల్లీలో బంగ్లా ఎందుకు ఇచ్చారు. ఫార్మ్ హౌస్ లాగ వాడటానికి ఇవ్వలేదు' అని అన్నారు. కాళేశ్వరం కోసం 11.50కి వడ్డీకి అప్పులు తెచ్చారు. మనం తెస్తమా..?. కాళేశ్వరంపై తెచ్చిన అప్పులో 29 వేల కోట్ల అప్పు కట్టిన ఇప్పటి వరకు. డెట్ రిస్ట్రాక్షన్ ఇవ్వండి అని అడిగా. ప్రధాని మోదీతో మాట్లాడి 7.5 ఇంట్రెస్ట్ కి తగ్గించా. అది నా కమిట్‌మెంట్. జపాన్లో ఏ కంపెనీతో మాట్లాడినా పోర్ట్ కనెక్టివిటీ- అడుగుతున్నారు. 45 కిమీ మేర రింగ్ రోడ్డు ఉంది, 11 రేడియల్ రోడ్డులు ప్లాన్ చేస్తున్నాం. హైడ్రా ఎందుకు తెచ్చాం. చెరువులు మనమే మూసేస్తిమి. నీళ్ళు ఇంట్లకు రాకుంటే ఎటు- పోతాయి. యుద్ధం వచ్చినప్పుడు సైనికులే కాదు.. అక్కడక్కడ సామాన్యులు కూడా చనిపోతారు' అని సీఎం రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు.



ప్రభాత
నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల్ వార్తలుగా..
శనివారం 16 ఆగస్టు 2025 కరీంనగర్


# రాహుల్‌కు కనీస అవగాహన లేదు


- ఓట్ల చోరీ జరిగితే బిజెపి సీట్లు ఎందుకు తగ్గుతాయి
- ఇండియా కూటమి సీట్లు ఎలా పెరిగాయి
- తెలంగాణ, కర్నాటకలో కాంగ్రెస్ ఎలా గెలుస్తుంది
- కేంద్రమంత్రి బండి సంజయ్ ఘాటు విమర్శలు



**హైదరాబాద్, ఆగస్ట్ 15:** ఓట్ల చోరీకి, భాజపాకు ఏం సంబంధమని కేంద్రమంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు. తాము ఓట్ల చోరీ చేస్తే తెలంగాణ, కర్ణాటకలో కాంగ్రెస్ గెలిచేదా అని నిలదీశారు. హైదరాబాద్ యూసుఫ్‌గూడలో భాజపా సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు లంకల దీపక్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన 'హర్ ఘర్ తిరంగా'ర్యాలీలో భాజపా రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచంద్రరావుతో కలిసి బండి సంజయ్ పాల్గొన్నారు. ఓట్ల చోరీ జరిగితే.. ఇండి కూటమికి 230 ఎంపీ సీట్లు- వచ్చేవా? భాజపాకు 240 ఎంపీ సీట్లు- మాత్రమే ఎందుకు వస్తాయన్నారు. ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ కనీస అవగాహన లేకుండా మాట్లాడుతున్నారు. అందుకే కాంగ్రెస్ పరిస్థితి కుక్కలు చింపిన విస్తరిలా మారిందని బండి సంజయ్ ఎద్దేవా చేశారు. తెలంగాణలో తిరంగా ర్యాలీలు ఘనంగా నిర్వహించారని మంత్రి బండి సంజయ్ తెలిపారు. ఈ ర్యాలీలో విద్యార్థులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారని చెప్పారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం మూర్ఖత్వంతో జెండాలు ఎగురవేయనీయ లేదని ఆయన మండిపడ్డారు. ప్రధాని మోదీ వచ్చిన తరువాత ప్రతి ఒక్కరూ జెండా ఎగురవేసే కార్యక్రమాన్ని చేపట్టారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమం ప్రధాని మోదీ ఆలోచన అని పేర్కొన్నారు. మోదీ పాలనకు ముందు పరిస్థితి.. ఆ తర్వాత ఏమిటనేది ప్రజలు చూస్తున్నారని చెప్పారు. అవినీతి రహిత పాలన అందిస్తున్నారంటూ ప్రధాని మోదీపై ప్రశంసల వర్షం కురిపించారు. రెండు రాజ్యాంగాలు అవసరం లేదంటూ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ పోరాటం చేశారని వివరించారు. ఓట్లు- గల్లంతు విషయంలో ఎన్నికల సంఘానికి, బీజేపీకి, ప్రధాని మోదీకి ఏం సంబంధమంటూ ఆయన ప్రశ్నించారు దీనిపై ఫిర్యాదు చేస్తే.. ఈసీ చర్యలు తీసుకుంటుందన్నారు. ఎన్నికల సంఘాన్ని తాము మేనేజ్ చేసేలా ఉంటే 240 ఎంపీ సీట్లకు ఎందుకు పరిమితమవుతామంటూ ప్రతిపక్షాలను బండి సంజయ్ సూటిగా ప్రశ్నించారు. హైదరాబాద్ ఓల్డ్ సిటీలో ఒక్క ఇంట్లోనే 300 ఓట్లు ఉన్నాయని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అయితే కాంగ్రెస్ వాళ్లు 60 ఏళ్ళు దేశాన్ని దోచుకున్నారని.. దీనిపై తాము మీరు రిగ్గింగ్ చేశారని ఎప్పుడైనా అన్నామా అంటూ ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ వ్యవహారంతో కాంగ్రెస్ పార్టీ కుక్కలు చింపిన విస్తరి అయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీహార్‌లో మీ పార్టీని నమ్మరని.. అక్కడ గెలిచేది బీజేపీనే అంటూ కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకత్వానికి ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఇక మార్వాడీలు గో బ్యాక్ అనేది కొంతమంది కమ్యునిస్టులు, కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలతో కలిసి నేతలు ఆడుతున్న నాటకమని ఆయన అభివర్ణించారు. గుజరాతీలు, మార్వాడీలు సంపద దోచుకునేందుకు రాలేదన్నారు. వారు వ్యాపారాలు చేసుకుని రాష్ట్ర సంపదను పెంచేందుకు వస్తున్నారని వివరించారు. దమ్ముంటే నగరంలో అక్రమంగా నివసిస్తున్న రోహింగ్యాల గురించి మాట్లాడాలంటూ రాజకీయ పార్టీలకు ఆయన సవాల్ విసిరారు. వాళ్ళ వల్లే బాంబు పేలుళ్లు జరుగు తున్నాయని ఆరోపించారు. మైనారిటీ-లు.. అన్ని వృత్తులలోని బీసీల పొట్ట కొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మార్వాడీలు ఎవరి ఉత్పత్తులు దోచుకోవడం లేదని పేర్కొన్నారు. ఇది ఒక కుట్ర అని ఆయన అన్నారు. హిందూ సమాజం జాగృతం అవుతుందని.. ఆ క్రమంలో రోహింగ్యాలు గో బ్యాక్ అని తాము అంటామని కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు.

# రెండేళ్ల పాలనలో అప్పులు..పన్నులు

## రేవంత్ సర్కార్‌పై హరీష్ రావు విమర్శలు



**సిద్దిపేట, ఆగస్ట్ 15:** మాజీ సిఎం కెసిఆర్ ప్రజలపై పన్నుల భారం దించితే.. సిఎం రేవంత్ రెడ్డి పెంచుతున్నారని బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే హరీశ్ రావు తెలిపారు. రెండేళ్ల రేవంత్ పాలనలో ప్రజలపై అప్పులు, పన్నుల భారం మోపారని అన్నారు. సిద్దిపేటలోని తన క్యాంప్ కార్యాలయం లో హరీశ్ రావు మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. ప్రజల పై పన్నుల భారం పై హరీష్ రావు మండిపడ్డారు. ప్రజలపై పన్నులు వేయడం లేదని శాసనసభలో చెబుతున్నారని, అసలే ఆర్థిక మాంద్యం.. వరసగా రెండో నెల డిఫ్లేషన్‌లో ఉందని తెలియజేశారు. తెలంగాణలో వరసగా ఇది రెండో సారి అని విమర్శించారు. పాలనలో కాంగ్రెస్ పూర్తిగా విఫలం అయ్యిందని, రోజుకో పన్ను వేస్తూ ప్రజలకు షాక్ ఇస్తుందని మండిపడ్డారు. రెండు నెలల నుంచి ట్రాన్స్ పోర్ట్ డిపార్ట్‌మెంట్‌లో రెండు వేల కోట్ల భారం పడిందని, గతంలో 100 సర్వీస్ టాక్స్ ను 200 లు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండు నెలల నుంచి పెనాల్టీల రూపంలో రెండు వేల కోట్ల భారం మోపారని ధ్వజమెత్తారు. గతంలో 7100 కోట్లు- టాక్స్ వసూలు అయితే.. ఈ ఏడాది 6900 కోట్లు- మాత్రమే వచ్చిందని చెప్పారు. ప్రజల కొనుగోలు శక్తి తగ్గిందని, బడ్జెట్ 8000 కోట్లు- అంచనా వేశారని, ఇదేలా సాధ్యం అని హరీశ్ రావు ప్రశ్నించారు. అసెంబ్లీలో సుద్దపూస మాటలు మాట్లాడారని, వాస్తవంలో అన్ని పన్నుల పెంపు విధించారని చురకలంటించారు. పదేళ్ల బిఆర్ ఎస్ ప్రభుత్వంలో ట్రాన్స్పోర్ట్ లో టాక్స్ లు రద్దు చేశామని, పేదలకు సాయం చేశామని గుర్తు చేశారు. పేదలపై ఈ పన్నుల భారాన్ని ఈ ప్రభుత్వం తొలగించాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి తుగ్లక్ చర్యల వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, తాము పన్నులు తొలగిస్తే.. తమరు పన్నులు వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదేనా మార్పు అని నిలదీశారు. ఆర్ అండ్ బి, పిఆర్ లో అన్యూటీ మోడల్ లో రోడ్లు వేయాలని కుట్రలు చేస్తున్నారని, ప్రజలపై దొడ్డి దారిన భారం వేసి ఆ అప్పులు కడుతున్నాని, దీన్ని ఉపసంహరించుకోవాలని హరీశ్ రావు హెచ్చరించారు. పండగలు వస్తే పాపం.. పండగకు ముందు వారం, పండగ తరువాత వారం ఆర్టీసీ ఛార్జీలు డబుల్ చేస్తున్నారని దుయ్యబట్టారు. కాంగ్రెస్ పంచడం బందు చేసి, పెంచడం షూరు చేసిందని, మద్యం ధరలు రెండు సార్లు పెంచారని చెప్పారు. ప్రతి గ్రామానికి మద్యం షాపులు తెరుస్తున్నారని, భూముల రిజిస్ట్రేషన్ ఛార్జీలు కూడా రేపో మాపో పెంచుతారని జోస్యం చెప్పారు. పేద ప్రజల రక్తమాంసాలు పీలుస్తారా అని ఢిల్లీకి డబ్బుల సంచులు మోయడం తప్ప ప్రజల సమస్యలు పట్టించుకోవడం లేదని దుయ్యబట్టారు. తమ ఆర్ఆర్ టాక్స్ వల్ల రాష్ట్రంలో స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ తగ్గిందని హరీశ్ రావు విమర్శలు గుప్పించారు.

# గాంధీలది త్యాగాల చరిత్ర

## బిజెపికి అలాంటి చరిత్ర లేదు: జగ్గారెడ్డి

**హైదరాబాద్,ఆగస్ట్15:** స్వాతంత్య్ర ఉద్యమం సమయంలో బిజెపి పాత్ర ఏమీ లేదని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు జయప్రకాష్ రెడ్డి విమర్శించారు. ప్రధాని నరేంద్ర మోడి, కేంద్ర హోం మంత్రి అమిత్ షా పూర్వికులను అడిగితే వాస్తవాలు ఏమిటో చెబుతారని ఆయన శుక్రవారం విలేకరుల సమావేశంలో అన్నారు. ఏఐసిసి అగ్ర నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీపై విమర్శలు చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నారని బిజెపి నాయకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. త్యాగాల గురించి తెలియని బిజెపి నాయకులు త్యాగాల కుటుంబంపై నిందలు వేస్తున్నారని జగ్గారెడ్డి విమర్శించారు. ధర్మం గురించి మాట్లాడే బిజెపి నేతలకు వారసత్వం గురించి తెలియదా? అని ఆయన ప్రశ్నించారు. రాహుల్ గాంధీ కుటుంబం కాశ్మీర్‌లోని బ్రాహ్మణ కుటు-ంబానికి చెందిన వారన్నారు. సోనియా, రాహుల్ గాంధీలకు ఉన్న గొప్ప గుణం బిజెపి నేతల్లో ఎవరికైనా ఉందా? అని ఆయన ప్రశ్నించారు. దేశ ప్రజలు గతంలో సోనియా గాంధీని ప్రధానిని చేయాలన్న భావనతో కాంగ్రెస్‌ను గెలిపిస్తే, సోనియా గాంధీ ఆ పదవిని తీసుకోకుండా ప్రధానిగా మన్మోహన్ సింగ్‌ను నియమించారన్నారు. త్యాగాల గురించి మీకు తెలుసా? అని ఆయన ప్రశ్నించారు. తనకు ఎమ్మెల్యే టిక్కెట్ ఇవ్వకపోతే కొట్లాడుతానని జగ్గారెడ్డ ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.




# శూన్యం నుంచి సునామీని సృష్టించిన కేసీఆర్

- ఉద్యమ నిర్మాణం ఆశామాషీ వ్యవహారం కాదు
- ప్రజా యోధుడు పుస్తకావిష్కరణలో కెటిఆర్



**హైదరాబాద్,ఆగస్ట్15:** శూన్యం నుంచి సునామిని సృష్టించిన నాయకుడు కేసీఆర్ అని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశంసించారు. తెలంగాణ ప్రజల మనోభావాలను భారత పార్లమెంట్‌కు చేరేలా ఉద్యమ నిర్మాణాన్ని చేయడం ఆశామాషీ వ్యవహారం కాదు. 'తల్లికి జన్మనిచ్చిన తనయుడు ఇతడు' అని గోరటి వెంకన్న కేసీఆర్‌ను ప్రశంసించడం ఏమాత్రం అతిశయోక్తి కాదు అని కేటీఆర్ అన్నారు. మహేంద్ర తోటకూరి రచించిన ప్రజా యోధుడు పుస్తకాన్ని తెలంగాణ భవన్‌లో కేటీఆర్ ఆవిష్కరించి మాట్లాడారు. 2004లో భారతదేశానికి తిరిగి వచ్చి ఉద్యోగం చేస్తూనే 2006 వరకు జయశంకర్ సార్, విద్యాసాగర్ సార్, కేసీఆర్‌తో గడిపే అవకాశం దక్కింది. ఈ రెండు సంవత్సరాల కాలంలో చాలా అనుమానాలు, సందేహాలను నివృత్తి చేసుకునే అవకాశం కలిగింది. పార్టీ ఆవిర్భావానికి దారితీసిన పరిస్థితులు, చరిత్రలో జరిగిన అంశాలపై అవగాహన పెంచుకున్నాను. రాష్ట్రం సాధించిన తర్వాత ఎవరైనా ఏదైనా మాట్లాడవచ్చు, కేసీఆర్ ఏం చేశాడని కొట్టిపారేయవచ్చు. కానీ 25 ఏళ్ల కిందటి పరిస్థితి మాత్రం ఇలా లేదు. ఆ రోజు కేంద్రంలో వాజపేయి నేతృత్వంలో ఎన్డీఏ అధికారంలో ఉంది. ఎన్డీఏ కన్వీనర్‌గా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా తెలంగాణ బద్ధ వ్యతిరేకి చంద్రబాబునాయుడు ఉన్నారు. మరోవైపు తెలంగాణ దుర్భర పరిస్థితికి కారణమైన వందేళ్ల చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ ఉంది. కాంగ్రెస్, కమ్యూనిస్టు, బీజేపీ వంటి జాతీయ పార్టీలు, తెలుగుదేశం, డీఎంకే వంటి ప్రాంతీయ పార్టీలు మాత్రమే ఇవాళ నిలదొక్కుకున్నాయి. కేసీఆర్ పార్టీ పెట్టినప్పుడు, ప్రపంచమంతా కుగ్రామంగా మారుతుంటే, సరిహద్దులు చెరిగిపోతుంటే ఇంకా ప్రాంతీయ తత్వాలు ఏమిటని విమర్శించారు. ఎన్నో ప్రతికూల శక్తులు అడ్డంగా ఉన్నప్పుడు, దుర్మార్గమైన రాజకీయ వ్యవస్థ పార్టీని చిదిమివేయాలని చూస్తున్నప్పుడు, తెలంగాణను నడిపే సమర్థత ఉందా అని మనల్ని అవహేళన చేస్తున్నప్పుడు కేసీఆర్ ఒక్కరే తెలంగాణ కోసం నిలబడ్డారు. మన భాష, మన యాసను సినిమాల్లో జోకర్లకు, విలన్లకు మాత్రమే ఉపయోగించారు. అలాంటి పరిస్థితుల్లో తెలంగాణ కోసం కొట్లాడాలంటే తెగింపు కావాలి. కలిసి వచ్చే కాలానికి నడిచొచ్చిన కొడుకులా కేసీఆర్ తెలంగాణ కోసం ఉద్యమించారు. ఎన్నో ఎదురుదెబ్బలు తగిలినా ఏ రోజు నమ్మకాన్ని కోల్పోకుండా, ప్రజల మీదనే భారాన్ని ఉంచి, దేవుడి ఆశీర్వాదంతో తెలంగాణ ఉద్యమాన్ని కేసీఆర్ కొనసాగించారు. ఆంధ్రప్రదేశ్ నుంచి వెళ్తున్న తాను తిరిగి తెలంగాణ గడ్డ మీదనే కాలు పెడతానని చెప్పాలంటే దానికి ఎంతో గుండె ధైర్యం కావాలి. 'నేను ఎత్తిన జెండా దించితే రాళ్లతో కొట్టి చంపండి' అని 2001లో జరిగిన సింహగర్జనలో కేసీఆర్ ప్రజలకు చెప్పారు అని కేటీఆర్ గుర్తు చేశారు. ఆరు గ్యారెంటీలతో హామీలు ఇచ్చి ఏ ఒక్కటీ అమలు చేయని నేటి రాజకీయ నాయకుల మధ్య అలాంటి మాటను ఊహించలేం. కేసీఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడో అని చెప్పే గుండె ధైర్యం కేసీఆర్‌కు మాత్రమే ఉంది. తెలంగాణ వచ్చాక ఒక అకుంఠిత దీక్షతో రాష్ట్రాన్ని పునర్నిర్మించారు. పల్లెల్లో ఏమేమి ఉండాలో ఆలోచించిన ఒకే ఒక్క నాయకుడు భారతదేశంలో కేసీఆర్ అని గుర్తు చేశారు.



# రంగారెడ్డిలో బీఆర్ఎస్‌కు బిగ్‌షాక్

## కాంగ్రెస్‌లో చేరిన 250 మంది నాయకులు

## ఆహ్వానించిన ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్

**హైదరాబాద్, ఆగస్ట్15:** రంగారెడ్డి జిల్లాలో బిఆర్ఎస్‌కు బిగ్ షాక్ తగిలింది. పార్టీకి చెందిన కీలక నేతతో పాటు- 250 మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. శుక్రవారం రాజేంద్రనగర్ సర్కిల్ మైలర్‌దేవ్‌పల్లి డివిజన్ నేతలు మూకుమ్మడిగా బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసారు. బిఆర్ఎస్ పార్టీకి చెందిన సంఘసేవకుడు సోమ శ్రీనివాస్ గుప్తా తో పాటు సుమారు 250 మంది బీఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వీరందరికీ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీ వీడి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు- ఈ సందర్భంగా సోమ శ్రీనివాస్ గుప్తా అన్నారు.

# దొంగ ఓట్లపై రాహుల్ రాజీలేని పోరాటం

## గాంధీభవన్‌లో జెండా ఆవిష్కరణలో మహేశ్ కుమార్ గౌడ్



**హైదరాబాద్,ఆగస్ట్15:** దొంగ ఓట్లపై రాహుల్ గాంధీ అలుపెరగని పోరాటం చేస్తున్నారని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. సింగిల్ బెడ్ రూం ఉన్న ఇంట్లో 45 మంది ఓటర్లా? అని విస్మయం వ్యక్తం చేశారు. ఓట్ల దొంగతనం జరిగిందని తమ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆధారాలతో నిరూపించారని ఆయన తెలిపారు. స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం గాంధీ భవన్‌లో మహేష్ కుమార్ గౌడ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన ప్రసంగిస్తూ బిజెపికి వ్యతిరేకంగా ఉన్న ఓట్లను పథకం ప్రకారం తొలగిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ విషయంలో సుప్రీం కోర్టు కేంద్రానికి మొట్టికాయలు వేసిందన్నారు. మహారాష్ట్ర పార్లమెంటు- ఎన్నికల్లో ఘన విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో ఎందుకు ఓడిపోయిందో అర్థం చేసుకోవాలని ఆయన అన్నారు. పేదలకు సన్న బియ్యం ఇవ్వడం చారిత్రాత్మకమైన నిర్ణయం అని ఆయన అన్నారు. అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నామని, దీంతో వారి కళ్ళలో కనిపిస్తున్న ఆనందం చూస్తే ఇందిరమ్మ పాలన గుర్తు వస్తున్నదని ఆయన తెలిపారు. కులగణన చేసి బిసి బిల్లు తీసుకుని రావడంతో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డికి బిసిల పట్ల ఉన్న చిత్తశుద్ధి స్పష్టమైందన్నారు. కాంగ్రెస్, గాంధీ కుటుంబం లేకపోతే దేశానికి స్వాతంత్యం÷-ర రావడం అంత తేలికైన పనేమి కాదన్నారు. బ్రిటిష్ పాలకుల అడుగులకు మడుగులు వత్తారని, స్వాతంత్యం÷-ర వద్దు అని అన్నారని ఆయన బిజెపి నాయకులనుద్దేశించి విమర్శించారు. స్వాతంత్య్ర సమరయోధులను ఈ సందర్భంగా గుర్తు చేసుకోవాలని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐసిసి నాయకుడు, మాజీ ఎంపి వి. హనుమంత రావు తదితరులు పాల్గొన్నారు.

# ఆస్ట్రేలియాలో స్వాతంత్య్ర వేడుకలు

## అడ్డుకోబోయిన ఖలిస్తానీ అనుకూల వాదులు

**న్యూఢిల్లీ, ఆగస్ట్ 15:** ప్రపంచవ్యాప్తంగా భారతీయులు ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు నిర్వహించుకున్నారు. ఆస్ట్రేలియా లోని కాన్సులేట్ కార్యాలయంలో కూడా వేడుకల నిర్వహణకు సిద్ధం కాగా.. అక్కడకు వచ్చిన ఖలిస్థానీయులు రెచ్చిపోయారు. మెల్‌బోర్న్‌లో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించేం దుకు భారతీయులు కాన్సులేట్ వద్ద హాజరయ్యారు. దేశభక్తి గీతాలు పాడుతుండగా.. కొందరు ఖలిస్థానీలు చొరబడ్డారు. అనంతరం తమ జెండాలు ఊపుతూ నినాదాలు చేయడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ క్రమంలో పోలీసులు జోక్యం చేసుకుని.. ఎలాంటి ఘర్షణలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. ఇటీవల మెల్‌బోర్న్‌లోని ఓ హిందూ ఆలయంపై గుర్తుతెలియని వ్యక్తులు విద్వేషపూరిత వ్యాఖ్యలు రాసిన సంగతి తెలిసిందే. ఆలయం గోడలపై హిట్లర్ చిత్రాన్ని ఉంచి, దానిపై 'గో హోమ్ బ్రౌన్..' అని రాశారు. అంతకుముందు కూడా కొందరు దుండగులు ఓ భారతీయ విద్యార్థిపై దాడి చేసి జాత్యహంకార వ్యాఖ్యలు చేశారు. ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్ భారతీయులకు స్వాతంత్య్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. సుదీర్ఘ కాలంగా భారత్‌తో తమ స్నేహం కొనసాగుతోందని, న్యూఢిల్లీ విజయాన్ని తాము కూడా నిర్వహించుకుంటు-న్నామని చెప్పారు.

నేటి సాక్షి

TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా...




## సంపాదకీయం



# ప్రకృతి ప్రకోపానికి బలవ్వాల్సిందేనా!

క్లౌడ్ బరస్ట్ ..ఈ మధ్య కొత్తగా వింటున్నదేమీ కాదు. క్యుములో నింబస్ మేఘాలు ఉరుము ఉరిమినట్లుగా కురియడంతో ఒకేచోట కుండపోత వానగా వస్తోంది. ఉమ్మడి ఎపిలో ఈ క్యుములో నింబస్ మేఘాల వల్లనే అప్పటి సిఎం రాజశేర్ రెడ్డితో పాటు, అయన పరివారం మృత్యువాత పడింది. ఇదంతా కేవలం ప్రకృతి విధ్వంసం వల్ల జరుగుతున్న విపరిణామంగా చూడాలి. మనం నిత్యం కొండలను గుట్టలను కొట్టేస్తున్నాం. అడవులను నరికేస్తున్నాం. కాశ్మీర్ ,ఉత్తరాఖండ్, కేరళ, హిమాచల్, ఎపి, తెలంగాణ ఇలా రాష్ట్రం ఏదైనా ప్రకృతిని నాశనం చేయడం వల్లనే ఉత్పాతాలు జరుగుతున్నాయి. వాటినుంచి మనం గుణ-పాఠం నేర్చుకోవడం లేదు. అడ్డుకునే ప్రయత్నాలు చేయడం లేదు. ఈక్రమంలో తాజాగా జమ్మూకశ్మీర్ కొండల్లో ఆకస్మిక వరదల కారణంగా 60 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 100 మందికి గాయాల పాలయ్యారు. జమ్మూలో గురువారం మేఘ విస్ఫోటం విరుచుకుపడింది. ఫలితంగా మచైల్ మాతా దేవి దర్శనానికి వెళ్తున్న యాత్రికులు బలయ్యారు. ఒక్కసారిగా వచ్చి పడిన ఆకస్మిక వరదతో అనేక మంది ప్రాణాలు కోల్పోయారు. చాలామంది గల్లంతయ్యారు. పలు భవనాలు, దుకాణాలు తుడిచిపెట్టుకుపోయాయి. వరదల కారణంగా తీవ్ర విషాదం నెలకొనడంతో మచైల్ మాతా దేవి యాత్రను నిలిపివేశారు. ఇకపోతే ఉత్తరాఖండ్‌లో ఖీర్‌గంగా నది మెరుపు వరదతో ధరాలీ పట్టణంపై విరుచుకుపడిన తీరును కూడా చూశాం. ఎగువ ప్రాంతాల్లో జరిగిన క్లౌడ్ బరస్ట్ కారణంగా అనూహ్య స్థాయిలో భారీ వరద చోటుచేసుకుంది. వరద ధాటికి ధరాలీ పట్టణంలోని దాదాపు సగభాగం కొట్టుకుపోయింది. కొన్ని అడుగుల మేర పేరుకుపోయిన బురద తప్ప అక్కడ ఉన్నట్టి ఇళ్లు, హోటళ్లు, దుకాణాలు వంటివి ఏవీ ప్రస్తుతం కనిపించడం లేదు. వరద ధాటికి మూడు నాలుగు అంతస్తుల భవనాలు పేకమేడల్లా కూలిపోయాయని, యాత్రికుల కోసం నిర్మించిన 20-25 హోటళ్లు, పలు హోం స్టేలు ప్రస్తుతం కనపడటం లేదని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. అధికారిక సమాచారం ప్రకారం 40 నుండి 50 ఇళ్లు కొట్టుకుపోయాయి. ఐదుగురు మరణించారు. ఉత్పాతం చోటు-చేసుకున్న సమయంలో పర్యాటకులు ఎవరైనా ధరాలీలో ఉన్నారా ఉంటే వారి పరిస్థితి ఏమిటి? అన్న దానితో పాటు-, స్థానికులందరూ క్షేమంగా ఉన్నారా అన్న అంశంపై కూడా స్పష్టత రావడం లేదు. దుర్ఘటన జరిగిన వెంటనే సమీపంలోని హర్సిల్‌లో ఉన్న సైనిక బృందాలు అక్కడికి చేరుకున్నాయి. ఆ సైనిక క్యాంపునకు చెందిన వారే 10 మంది వరద ధాటికి గల్లంతు కావడం గమనార్హం. మిగిలిన సైన్యం తమ శక్తి మేరకు సహాయ కార్యక్రమాలు చేపట్టారు. క్లౌడ్ బరస్ట్ కారణంగా రహదారులు ధ్వంసం కావడం, నిరవధికంగా కురుస్తున్న వర్షంతో హెలికాప్టర్ ప్రయాణానికి వాతావరణం అనుకూలించకపోవడం వంటి పరిస్థితులు దాపురిస్తున్నాయి. దుర్ఘటన జరిగిన తరువాత కూడా ఆ ప్రాంతంలో అధిక వర్షపాతం కురవడం కానీ, క్లౌడ్ బరస్ట్ వంటి ఉత్పాతాలు చోటు చేసుకోవడం చూస్తున్నాం. ఖీర్‌గంగ ఇలా ఉప్పొంగడం ఇదే మొదటిసారి కాదు. ఇటీవల కాలంలో 2018లో, 2021లో కూడా ఈ నదికి భారీగా వరదలు వచ్చి, తీవ్ర నష్టం వాటిల్లింది. 1835లో అతి పెద్ద వరద ఈ నదికి వచ్చినట్లు చెబుతున్నారు. ఇప్పటి మాదిరే బురద వరద అప్పుడు కూడా ధరాలీని ముంచెత్తిందని, దాంతో అప్పటి పట్టణం పూర్తిగా ధ్వంసం అయిందని చెబుతున్నారు. ఆ శిధిలాలపైన ప్రస్తుత పట్టణం నిర్మాణ మైంది. ధరాలీకి ఎగువన ఖీర్ గంగా ప్రవాహాన్ని ఆనుకుని పెద్ద గడ్డిమైదానాలు, కొండలు, పాతకాలపు హిమాని నది శిధిలాలు ఉండటంతో వరదలు వచ్చిన ప్రతిసారీ బురద వెల్లువెత్తుతోందని జిల్లా అధికార యంత్రాంగం నిర్ధారించింది. మరోవైపు అభివృద్ధి పేరుతో పెద్దఎత్తున సాగుతున్న అడవుల విధ్వంసం కూడా ఉత్తరాఖండ్‌లో కొనసాగుతోంది. ఒక్క గత సంవత్సరంలోనే 998 హెక్టార్లలోని అటవీ ప్రాంతం నష్టపోయినట్లు అధికారిక నివేది వెల్లడించింది. 2021-24 మధ్య అటవీ ప్రాంతాల్లో 41 శాతం చెట్లను కోల్పోయినట్లు తాజాగా విడుదలైన ఫారెస్ట్ సర్వే ఆఫ్ ఇండియా నివేదిక పేర్కొంది. విచ్చలవిడిగా సాగుతున్న ఈ తరహా విధ్వంసం కూడా ప్రకృతి ప్రళయాలకు కారణమౌతోంది. అదే విధంగా ఖీర్‌గంగా పొడవునా రక్షిత గోడ నిర్మించాలని స్థానిక ప్రజలు కొన్ని సంవత్స రాలుగా కోరుతున్నారు. అధికార యంత్రాంగం ఈ విషయాలపై దృష్టి సారిస్తే స్థానిక ప్రజలకు కొంత మేర ఊరట లభిస్తుంది. ఉమ్మడి ఎపిలోనూ వరదలు బీభత్సం సృష్టిస్తున్నాయి. వర్షం నీరు వస్తే పోయే దారులను ఆక్రమించి ఇళ్లు కట్టుకుంటున్నాం. దీంతో ఆకస్మిక వరదలు వస్తున్నాయి. మొన్నటికి మొన్న వరంగల్‌లో మరోమారు వర్షబీభత్సం సృష్టిం చింది. ఖమ్మంలో జోరుగా వర్షాలు పడుతున్నాయి. హైదరాబాద్ నగరంలో రోడ్లు చెరువులను తలపి స్తున్నాయి. చెరువులను మాయం చేసిన పాపానికి ఇలా తయ్యారయ్యింది. ఇకపోతే మూసీ ఆక్రమణల కారణంగా హైదరాబాద్‌లో మూసీ ఉధృతంగా ప్రవహించింది. పురానాఫూల్ శ్మశాన వాటిక మునిగి పోయింది. గత రెండు రోజులుగా ఈ ప్రాంతంలో భారీ వర్షాలు కురుస్తున్న కారణంగా ఉమ్మడి ఎపిలో పలు ప్రాంతాలు మళ్లీ వరదలకు గురవుతున్నాయి. వివిధ జిల్లాల్లో చిన్నా పెద్దా జలపాతాలు పొంగి ప్రవహిస్తున్నాయి. ఇప్పుడు మనం చూస్తున్న వరదలు, వానలు సకాలంలో కురవక పోవడం, క్లౌడ్ బరస్ట్‌లు అన్నీ కూడా ప్రకృతి విధ్వంసానికి నిదర్శనాలు. పాలకులు వీటిపట్ల నిర్లక్ష్యంగా ఉంటున్నారు. ప్రజల్లో కూడా చైతన్యం రావడం లేదు. అందుకే వీటి విధ్వంసానికి మనం బలవ్వాల్సిందే.

# భారత్‌ను రక్షించే సుదర్శన చక్రం సిద్ధం

- రక్షణ విషయంలో కేంద్రం కీలక నిర్ణయం
- ఆపరేషన్ సిందూర్‌తో పాక్‌ను దెబ్బతీసాం
- యువతకు పీఎం వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన
- దీపావళి నుంచి జీఎస్టీ సవరణలు అమలు
- ఎర్రకోటపై జెండా ఆవిష్కరించి.. ప్రసంగించిన ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, ఆగస్ట్ 15:** రక్షణ విషయంలో కేంద్ర ప్రభుత్వం ఓ కీలక నిర్ణయం తీసుకొంది. భారత్‌ను ఎలాంటి ముప్పు నుంచైనా రక్షించేందుకు వీలుగా మిషన్ సుదర్శన్ చక్రను ప్రధాని మోదీ ప్రకటించారు. వచ్చే పదేళ్లలో దేశీయ సాంకేతికతతో అభివృద్ధి చేయనున్న ఈ వ్యవస్థ కీలక ప్రదేశాలను కాపాడనుంది. 79వ స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా ఎర్రకోట వేదికగా జాతినుద్దేశించి ప్రసంగించిన ప్రధాని.. ఇటీవలి ఆపరేషన్ సిందూర్, జీఎస్టీ, యు-వత కోసం కొత్త పథకం వంటి అనేక విషయాలను ప్రస్తావించారు. ఇది 140 కోట్ల మంది సంకల్ప పండగ అని, 75 ఏళ్లుగా రాజ్యాంగం మనకు మార్గదర్శనం చేస్తోందని మోడీ అన్నారు. దేశ 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం న్యూఢిల్లీలో ఎర్రకోటపై జాతీయ జెండాను మోడి ఆవిష్కరించారు. దీనికి ముందుగా త్రివిధ దళాల నుంచి ప్రధాని గౌరవ వందనం స్వీకరించారు. రాజ్‌ఘాట్ వద్ద నివాళి అర్పించారు. అనంతరం ప్రధానమంత్రి మాట్లాడుతూ.. ఇది సమైక్య భావనతో దేశం ఉప్పొంగే సమయం అని అన్నారు. కోట్ల మంది త్యాగాలతో మనకు స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. మన సైనికులు ఊహకందనంత దారుణంగా శత్రువులను దెబ్బతీశారని ప్రశంసించారు. పహల్గాంలో దాడి చేసిన ఉగ్రవాదులకు గట్టి గుణపాఠం చెప్పాం అని మోడీ అన్నారు. సుదర్శన చక్రం గురించి వివరిస్తూ.. ప్రతి పౌరుడు దీని కింద సురక్షితంగా ఉన్నట్లు భావిస్తారని ప్రధాని భరోసా ఇచ్చారు. మహాభారతంలోని శ్రీ కృష్ణుడి స్ఫూర్తితో ఈ నిర్ణయం తీసుకొన్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుత కాలంలో దేశంలోని కీలకమైన మౌలిక వసతులను ముప్పు నుంచి రక్షించాల్సిన అవసరం ఉందన్నారు. సుదర్శన్ చక్రను బహుళ అంచెల భద్రతా వ్యవస్థగా భావిస్తున్నారు. దేశ యువత కోసం రూ.లక్ష కోట్లతో కొత్త ప్రణాళిక రూపొందించినట్లు ప్రధాని మోదీ పేర్కొన్నారు. ప్రధానమంత్రి వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన కింద అమలుచేయనున్నామని చెప్పారు. ప్రైవేటు కంపెనీల్లో కొత్తగా చేరే ఉద్యోగులకు ప్రభుత్వం తరఫున నెలకు రూ.15వేలు అందించనున్నట్లు చెప్పారు. ప్రతి రంగంలోనూ స్వయంసమృద్ధి వైపు అడుగులు వేస్తోన్న భారత్, ఎన్ని ఇబ్బందులొచ్చినా వెనకడుగు వేసేదే లేదని ప్రధాని స్పష్టం చేశారు. స్వయంసమృద్ధి అంటే డాలర్లు, పౌండ్లు కాదు. సమున్నతంగా నిలబడటం. ఎగుమతి, దిగుమతులు, ఆదాయ వ్యయాలే స్వయంసమృద్ధి కాదు. మేకిన్ ఇండియా ఏంటో ఆపరేషన్ సిందూర్ చాటి చెప్పింది. భారత్‌లో తయారీ నినాదం రక్షణరంగంలో మిషన్ మోడ్‌లో పనిచేస్తోంది. భారత్ సమున్నత శక్తిగా ఎదుగుతోంది. త్వరలో మేడ్ ఇన్ ఇండియా చిప్‌లు మార్కెట్‌ను ముంచెత్తనున్నాయని మోదీ వివరించారు. అన్ని రంగాల్లో సంస్కరణలు తెస్తున్నాం. జీఎస్టీపై రాష్ట్రాలతో చర్చించి మార్పులు, చేర్పులు చేస్తున్నాం. దీపావళి కానుకగా జీఎస్టీలో మార్పులు తెస్తామని అన్నారు. ప్రసంగం ముగిసిన అనంతరం ఆయన ఈ కార్యక్రమంలో పాల్గొన్న బాలలను కలిశారు.

### వేడుకలకు రాహుల్, ఖర్గే దూరం

ఎర్రకోట కార్యక్రమంలో అధికార, ప్రతిపక్ష పార్టీలకు చెందిన పలువురు నేతలు పాల్గొన్నారు. కాంగ్రెస్ కీలక నేతలు రాహుల్ గాంధీ, మల్లిఖార్జున్ ఖర్గే మాత్రం దూరంగా ఉన్నారు. వీరు ఎర్రకోటలో జరిగిన స్వాతంత్య్ర వేడుకల్లో పాల్గొనకపోవటంపై పలు పుకార్లు షికార్లు చేస్తున్నాయి. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం.. సీటింగ్ సదుపాయాలు సరిగా ఉండవన్న కారణంతోటే ఈ ఇద్దరూ ఎర్రకోటకు వెళ్లలేదని తెలుస్తోంది. గత సంవత్సరం అనుభవాల దృష్ట్యా.. ఈ సంవత్సరం ఎర్రకోటకు వెళ్లటం మానుకున్నారని సమాచారం. అయి-ంతే, రాహుల్, ఖర్గే ఎర్రకోటకు ఎందుకు వెళ్లలేదన్నా దానిపై కాంగ్రెస్ నుంచి ఎటువంటి అధికారిక ప్రకటన లేదు. ఇక, ఈ ఇద్దరు సోషల్ మీడియా వేదికగా దేశ ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# 60కి చేరిన కాశ్మీర్ క్లౌడ్ బరస్ట్ మృతులు

### మరో వందమందికి తీవ్ర గాయాలు

### కొనసాగుతున్న సహాయక చర్యలు




**శ్రీనగర్, ఆగస్ట్ 15:** జమ్మూకశ్మీర్ కొండల్లో ఆకస్మిక వరదల కారణంగా ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్య 60కి చేరుకుంది. గురువారం అమాంతంగా వరద ఉధృతి రావడంతో ప్రజలు కొట్టుకు పోయారు. ఈ ఘటనలో మరో 100 మందికి గాయాలైనట్లు- సీఎం ఒమర్ అబ్దుల్లా వెల్లడించారు. గల్లంతైన వారి కోసం రెండోరోజు ఆపరేషన్ కొనసాగుతోందన్నారు. ప్రధాని మోదీ ఫోన్ చేసి పరిస్థితుల గురించి ఆరా తీసినట్లు-చెప్పారు. అయితే, మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు- భావిస్తున్నారు. జమ్మూలో గురువారం మేఘ విస్ఫోటనం విరుచుకుపడింది. ఫలితంగా మచైల్ మాతా దేవి దర్శనానికి వెళ్తున్న యాత్రికులు బలయ్యారు. ఒక్కసారిగా వచ్చి పడిన ఆకస్మిక వరదతో అనేక మంది ప్రాణాలు కోల్పోయారు. చాలామంది గల్లంతయ్యారు. పలు భవనాలు, దుకాణాలు తుడిచిపెట్టు-కుపోయాయి. వరదల కారణంగా తీవ్ర విషాదం నెలకొనడంతో మచైల్ మాతా దేవి యాత్రను నిలిపివేశారు. అయితే స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఘటనా సమయంలో అక్కడ దాదాపు 1200 మంది ఉండవచ్చని అంచనా వేస్తున్నారు. కిశ్త్‌వాడ్‌లో రెస్క్యూ ఆపరేషన్ ముమ్మరం చేయడంలో భాగంగా ఎన్డీఆర్ఎఫ్ బృందాలు అక్కడకు చేరుకున్నాయి. ప్రతికూల వాతావరణం కారణంగా హెలికాప్టర్లు వెళ్లడం లేదని అధికారులు వెల్లడించారు. దీంతో సహాయక బృందాలు రోడ్డు మార్గాన్ని ఎంచుకున్నాయన్నారు. పోలీసులు, ఎస్డీఆర్ఎఫ్, స్థానిక స్వచ్ఛంద సంస్థలతోపాటు- దాదాపు 300 మంది సైనిక బృందం రెస్క్యూ ఆపరేషన్‌లో నిమగ్నమైంది. ఇప్పటివరకు లభ్యమైన మృతదేహాల్లో 21 మందిని గుర్తించినట్లు- అధికారులు వెల్లడించారు.

# దేశవ్యాప్తంగా స్వాతంత్ర్య వేడుకలు

### అభినందనలు తెలిపిన అమెరికా,రష్యా తదితర దేశాలు



**న్యూఢిల్లీ, ఆగస్ట్ 15:** దేశ 79వ స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం ప్రధాని నరేంద్రమోడీ ఢిల్లీలో ఎర్రకోటపై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ వేడుక కోసం ఎర్రకోట పరిసరాల్లో 11 వేల మంది భద్రతా సిబ్బందిని మోహరించారు. 'నయా భారత్ ఇతివృత్తంతోఈ స్వాతంత్య్ర దినోత్సవాన్ని నిర్వహించారు. భారత స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా ప్రపంచ దేశాల నుంచి శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. అమెరికా, సింగపూర్, మాల్దీవుల నుంచి సందేశాలు అందాయి. భారత్‌తో తమ బంధాన్ని మరింత బలోపేతం చేసుకొంటామని ఈ సందర్భంగా ఆయా దేశాధినేతలు, మంత్రులు పేర్కొన్నారు. తమ 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని సగర్వంగా నిర్వహించుకుంటున్న భారత ప్రజలకు అమెరికా ప్రజల తరఫున విదేశాంగ మంత్రి మార్కో రూబియో శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్యమైన భారత్, ప్రపంచంలో పురాతన ప్రజాస్వామ్యమైన యూఎస్‌ల మధ్య చారిత్రాత్మక సంబంధం కొనసాగుతోందని పేర్కొన్నారు. భారత్, అమెరికా సంబంధాలు ఎంతో దృఢమైనవని, ఇరు దేశాలు మరింత శక్తివంతమైన ఒప్పందాలను చేసుకోవడం కోసం ఎదురు చూస్తున్నామని వెల్లడించారు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భారత ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. న్యూఢిల్లీ సామాజిక ఆర్థిక, శాస్త్రీయ, సాంకేతిక ఇతర రంగాల్లో విజయాన్ని సాధిస్తూ.. వేగవంతంగా ముందుకు సాగుతోందని, ప్రపంచ వేదికపై తగిన గౌరవం పొందుతోందని పేర్కొన్నారు. అంతర్జాతీయ ఎజెండాలోని కీలక సమస్యలను పరిష్కరించడంతో చురుకుగా వ్యవహరిస్తోం దన్నారు. భారత్‌తో ప్రత్యేక, వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని విలువైనదిగా భావిస్తున్నాం. మా ఉమ్మడి ప్రయత్నాల ద్వారా బహుళ రంగాల్లో నిర్మాణాత్మక, ద్వైపాక్షిక సహకారాన్ని మరింత విస్తరించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. భారత్, ఇజ్రాయెల్ మధ్య ఉన్న స్నేహబంధం ఇలాగే కొనసాగాలని కోరుకుంటున్నట్టు ఇజ్రాయెల్ ఎంబసీ ఒక ప్రకటనలో పేర్కొంది. మాల్దీవులకు న్యూఢిల్లీ ఎల్లప్పుడూ విశ్వసనీయ అభివృద్ధి భాగస్వామిగా ఉంటుందని, ఇరు దేశాల మధ్య ఉన్నతస్థాయి సంబంధాలు మరింత ముందుకు వెళ్లాలని కాంక్షిస్తున్నట్టు- మాల్దీవుల అధ్యక్షుడు ముయిజ్జు ప్రకటించారు. భారత ప్రజలకు స్వాతంత్య్ర దినోత్సవ శుభాకాంక్షలను సింగపూర్ విదేశాంగ మంత్రి వివియన్ బాలకృష్ణన్ ప్రకటించారు. ఈ వారం ప్రారంభంలో న్యూఢిల్లీతో జరిపిన చర్చలు ఇరు దేశాల బంధాన్ని మరింత బలోపేతం చేశాయని , మరిన్ని దౌత్యసంబంధాల కోసం ఎదురు చూస్తున్నామని ప్రకటించారు.



# ఉక్రెయిన్ యుద్ధం ఆపితేనే రష్యాతో వాణిజ్యం

### పుతిన్‌తో భేటీకి ముందు ట్రంప్ కీలక వ్యాఖ్యలు

**వాషింగ్టన్, ఆగస్ట్ 15:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ అలాస్కా వేదికగా భేటీ-కానున్నారు. సమావేశం కోసం ఎయిర్‌ఫోర్స్ వన్ విమానంలో బయల్దేరే ముందు మీడియాతో మాట్లాడుతూ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఉక్రెయిన్‌తో యుద్ధం ఆపే వరకు రష్యాతో వ్యాపారాలు చేయబోమని స్పష్టం చేశారు. సమావేశానికి పుతిన్ కొంతమంది రష్యా వ్యాపారులను వెంటతీసుకొస్తున్నట్లు- తెలిసింది. వాళ్లు అమెరికాతో వ్యాపారం చేయాలని భావిస్తున్నారు. ఇది చాలా మంచి విషయం. అయితే, ఉక్రెయిన్‌తో యుద్ధానికి ముగింపు పలికిన తర్వాతే వ్యాపారాల గురించి చర్చలుంటాయి. చర్చలు సాఫీగా సాగనిస్తే తప్పకుండా పురోగతి ఉంటు-ంది. లేదంటే చర్చలు తొందరగా ముగుస్తాయి. మేమిద్దరం చాలాకాలంగా రాజకీయాల్లో ఉన్నాం. ప్రస్తుతం దేశాధ్యక్షులుగా కొనసాగుతున్నాం. ఈ చర్చల ద్వారా కచ్చితంగా మంచి ఫలితాలు ఉంటాయని భావిస్తున్నా అని ట్రంప్ అన్నారు. మరోవైపు రష్యా అధ్యక్షుడు పుతిన్ ప్రస్తుతం మగడాన్‌లో స్థానిక ప్రభుత్వాధికారులతో సమావేశాలు నిర్వహిస్తున్నారు. మాస్కో నుంచి మగడాన్‌కి 8 గంటలు విమానంలో ప్రయాణించాల్సి ఉంటు-ంది. అక్కడి నుంచి అలాస్కాకు మరో నాలుగు గంటల సమయం పడుతుంది. -టైమ్ జోన్ వల్ల పుతిన్ రెండుసార్లు శుక్రవారంలోనే ఉండనున్నారు. ప్రస్తుతం మగడాన్‌లో శుక్రవారం సాయంత్రం 6 గంటలు అవుతుండగా.. అలాస్కాలో శుక్రవారం ఉదయం 7 గంటలు అవుతోంది. ట్రంప్-పుతిన్ భేటీ-పై ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ మరోసారి స్పందించారు. 'ఇది యుద్ధాన్ని ముగించాల్సిన సమయం. దీనికి అవసరమైన చర్యలను రష్యా చేపడుతుందని భావిస్తున్నాం. అమెరికా మంచి విషయం చెబుతుందని ఆశిస్తున్నాం'అని జెలెన్‌స్కీ సోషల్‌మీడియాలో పోస్టు పెట్టారు.

నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శనివారం 16 ఆగస్టు 2025 కరీంనగర్


# పాండ్యకు నిరాశ తప్పదా?

టీమ్ఇండియాకు వైట్ బాల్ ఫార్మాట్ కెప్టెన్‌గా రోహిత్‌కు వారసుడిగా హార్దిక్ పాండ్య సరైన ఎంపిక అని గతంలో చర్చ జరిగింది. బ్యాట్, బంతితో అదరగొట్టగల సామర్థ్యం ఉన్న హార్దిక్ తదుపరి పరిమిత ఓవర్ల కెప్టెన్‌గా బాధ్యతలు స్వీకరించడం ఖాయం అనిపించింది. కానీ మారిన పరిస్థితులు హార్దిక్ కెప్టెన్ ఆశలను సన్నగిల్లేలా చేస్తున్నాయి. ఇప్పుడు రేసులో టీమ్ ఇండియా టెస్టు కెప్టెన్ శుభ్ మన్ గిల్ వచ్చేశాడు. పరిమిత ఓవర్లలో భారత జట్టుకు నాయకత్వం వహించేందుకు ముందంజలో ఉన్నాడు. సెప్టెంబర్ 9- 28 వరకు యూఏఈ వేదికగా జరగనున్న ఆసియా కప్ నకు జట్టును ప్రకటించేందుకు టీమ్ ఇండియా సిద్ధమవుతోంది. ఈ క్రమంలో అజిత్ అగార్కర్ నేతృత్వంలోని బీసీసీఐ సెలెక్షన్ కమిటీ ఆగస్టు 19 లేదా 20వ తేదీల్లో జట్టును ప్రకటించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ స్పోర్ట్స్ సైన్స్ బృందం పంపే ఆటగాళ్ల వైద్య నివేదికల ఆధారంగా జట్టును ఎంపిక చేయనున్నారు. ఇటీవలే హెర్నియా సర్జరీ చేయించుకున్న భారత టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ఫిట్ నెస్‌పై అప్పుడే అనుమానాలు వీడనున్నాయి. ప్రస్తుతమైతే అతడు బెంగళూరులో నెట్స్‌లో ముమ్మరంగా ప్రాక్టీసు చేస్తున్నాడు. ఒకవేళ సూర్య కుమార్ దూరమైతే ఆసియా కప్ నకు ఎవరు కెప్టెన్సీ వహిస్తారనే ఆసక్తి నెలకొంది. పాండ్యకు పగ్గాలు అప్పగిస్తారా? గిల్ వైపునకు మొగ్గు చూపుతారా? అనే ఉత్కంఠ నెలకొంది.గతేడాది శ్రీలంక పర్యటనలో సూర్యకుమార్ టీ20 కెప్టెన్సీ పగ్గాలు చేపట్టాడు. అప్పుడు గిల్ వైస్ కెప్టెన్. ఇటీవల ఇంగ్లాండ్ తో జరిగిన సిరీస్ లో అక్షర్ పటేల్ వైస్ కెప్టెన్?గా వ్యవహరించాడు. హార్దిక్ పాండ్య ట్రాక్ రికార్డ్ బాగున్నప్పటికీ అతడికి కెప్టెన్సీ పదవి ఇటీవల సిరీస్?లలో దక్కలేదు. సూర్యకుమార్ యాదవ్ పొట్టి ఫార్మాట్లో టీమ్ ఇండియాను నడిపించాడు. రోహిత్ టీ20లకు గుడ్ బై చెప్పిన తర్వాత సూర్య ఆధ్వర్యంలోనే భారత జట్టు ఎక్కువ మ్యాచ్‌లను ఆడింది.పాండ్య టీ20ల్లో టీమ్ ఇండియాకు సక్సెస్ ఫుల్‌గా నాయకత్వం వహించాడు. ఐపీఎల్ లోనూ బలమైన ముద్ర వేశాడు. 2022లో గుజరాత్ టైటాన్స్‌ను ఆ జట్టు తొలి సీజన్ లో టైటిల్‌ను అందించాడు. 2023లో ఫైనల్?కు చేర్చాడు. గతేడాది టీ20 ప్రపంచకప్ గెలిచిన అనంతరం రోహిత్ శర్మ పొట్టి ఫార్మాట్‌కు గుడ్ బై చెప్పాడు. దీంతో టీ20 ఫార్మాట్‌కు కెప్టెన్‌గా హార్దిక్ పాండ్యనే బెస్ట్ ఆప్షన్ అని అందరూ భావించారు. అయితే, సెలెక్టర్లు పాండ్యా ఫిట్ నెస్‌పై సందేహాలను వ్యక్తం చేశారు. సూర్యకుమార్ యాదవ్ వైపునకు మొగ్గు చూపి టీ20 పగ్గాలు అప్పజెప్పారు.కెప్టెన్?గా సూర్య బాగానే జట్టును నడిపించాడు. సంజు శాంసన్ వంటి ప్లేయర్ల ప్రతిభను బయటకు తీసుకురావడంతో సూర్యకు ప్రశంసలు దక్కాయి. అయితే పాండ్యకు వైస్ కెప్టెన్?గా అవకాశం దక్కలేదు. గిల్, అక్షర్ ఇప్పటివరకు టీ20 ఫార్మాట్?లో వైస్ కెప్టెన్లుగా వ్యవహరించారు. టీమ్ ఇండియా హెడ్ కోచ్?గా రాహుల్ ద్రవిడ్ స్థానంలో గౌతమ్ గంభీర్ వచ్చిన తర్వాత పరిస్థితి మారిపోయింది. సూర్యను కెప్టెన్?గా నియమించారు. గిల్?ను వైస్ కెప్టెన్‌గా పదోన్నతి కల్పించారు. గంభీర్ రాక పాండ్య అవకాశాలను మరింత తగ్గించిందనే వాదనలు ఉన్నాయి. అయితే ప్రస్తుతం టీ20ల్లో పాండ్య ప్రదర్శన కూడా అంతంతమాత్రంగానే ఉంది. 2024 ప్రపంచ కప్ ఫైనల్ లో రాణించాడు. కెప్టెన్?గా టీమ్?ఇండియాకు 10 విజయాలు అందించాడు.టీమ్?ఇండియా యంగ్ బ్యాటర్ శుభ్?మన్ గిల్ అదరగొడుతున్నాడు. ఇటీవల ఇంగ్లాండ్?తో జరిగిన టెస్టు సిరీస్?లో రాణించాడు. సిరీస్ చేజారిపోకుండా సమం అయ్యేలా చూశాడు. అలాగే అదే సిరీస్?లో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్?గా నిలిచాడు. గతేడాది శ్రీలంకతో జరిగిన టీ20 సిరీస్?కు వైస్ కెప్టెన్?గా ఉన్నాడు. ఇటీవలే జింబాబ్వేలో జరిగిన టీ20 సిరీస్?కు కెప్టెన్?గా వ్యవహరించాడు. 4-1తేడాతో భారత్ సిరీస్‌ను గెలవడంలో కీలక పాత్ర పోషించాడు.అయితే గిల్‌పై మాజీ సెలెక్టర్ దేవాంగ్ గాంధీ ప్రశంసలు కురిపించాడు. టీమ్ఇండియాకు గిల్ అన్ని ఫార్మాట్ల కెప్టెన్?గా ఉండాలని అభిప్రాయపడ్డాడు. గిల్ 2017లో విరాట్?కు ఉన్నటువంటి దూరదృష్టి ఉందని చెప్పాడు. గిల్‌ను టెస్ట్ కెప్టెన్‌గా నియమించడం ద్వారా అజిత్ అగార్కర్ గొప్ప దూరదృష్టిని చూపించాడని కొనియాడాడు. "టీ20ల్లో గిల్ నాయకత్వ పాత్ర పోషించాలి. సూర్య తర్వాత ఎవరు బాధ్యతలు స్వీకరిస్తారనే దానిపై స్పష్టమైన సందేశం ఉండాలి. 2000 నుంచి టీమ్ ఇండియా అన్ని ఫార్మాట్లకు ఒకే కెప్టెన్ ఉన్న సమయంలో ఐసీసీ ట్రోఫీలను గెలుచుకుంది. గిల్ ఒక బ్యాటర్ గా రాణిస్తున్నాడు. ఐపీఎల్?లో కెప్టెన్?గా బాధ్యతలు చేపట్టాడు" అని గాంధీ తెలిపాడు.టీ20 ఫార్మాట్?లో టీమ్?ఇండియాకు హార్దిక్ చాలా కీలకం. ఆయన అవసరం జట్టుకు చాలా ఉంది. గేమ్‌ను పూర్తిగా మార్చేయగల పవర్ హిట్టర్ పాండ్య. కీలక వికెట్లు తీయగల బౌలర్. కెప్టెన్సీ పదవిని పక్కన పెట్టి ప్రస్తుతం పాండ్య తన ప్రదర్శనపై దృష్టి సారించాలి. బ్యాచ్, బంతితో రాణించి తన ఫామ్?ను నిరూపించుకోవాలి.



# ధోనీపై కోపంతో ముందే రిటైర్మెంట్ ప్రకటించాలనుకున్నా

## డాషింగ్ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ కీలక వ్యాఖ్యలు



విధ్వంసకర బ్యాట్స్‌మన్‌గా వీరేంద్ర సెహ్వాగ్ ఫేమస్. అతనికి బౌలింగ్ చేయాలంటనే మ్యాచ్ ముందు మంచి బౌలర్లు వణికిపోయేవారు. ఎందుకంటే అతను తన వికెట్‌ను సైతం పట్టించుకోకుండా మొదటి బంతి నుంచే భారీ షాట్లు కొట్టడానికి ప్రయత్నించేవాడు. అయితే చాలా సంవత్సరాల తర్వాత భారత డాషింగ్ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ ఓ ఆసక్తికర విషయాన్ని షేర్ చేసుకున్నాడు. గతంలో ఎంఎస్ ధోని తనను జట్టు నుండి తీసేసినప్పుడు రిటైర్మెంట్ తీసుకోవాలనుకున్నానని షాకింగ్ విషయాన్ని వెల్లడించాడు. సచిన్ టెండూల్కర్ సలహాతో తాను ఎలా కం బ్యాక్ చేశాడో మాజీ బ్యాటర్ వివరించాడు. యాంకర్ పద్మజిత్ తో సెహ్వాగ్ యూట్యూబ్ ఛానెల్ లో మాట్లాడుతూ.. "2007-08లో ఆస్ట్రేలియాతో జరిగిన సిరీస్ తొలి 3 మ్యాచ్‌ల తర్వాత, ఎంఎస్ ధోని నన్ను జట్టు నుండి తప్పించాడు. ఆ తర్వాత కొంతకాలం నాకు భారత జట్టులో స్థానం దొరకలేదు. అప్పుడు నేను ప్లేయింగ్ 11 లోకి రాకపోతే, వన్డే క్రికెట్ ఆడకూడదని నిర్ణయం తీసుకున్నాను' అని తెలిపాడు. ఆ తర్వాత సచిన్ దగ్గరకు వెళ్ళానని వీరేంద్ర సెహ్వాగ్ చెప్పాడు. "నేను సచిన్ టెండూల్కర్ దగ్గరకు వెళ్లి వన్డేల నుండి రిటైర్మెంట్ తీసుకోవాలని భావిస్తున్నట్లు చెప్పాను. సచిన్ తాను సైతం 1999 నుండి 2000 వరకు అలాంటి ఇబ్బంది పడ్డానని, రిటైర్మెంట్ తీసుకోవాలనుకున్నానని చెప్పారు. కానీ ఆ కష్టకాలం గడిచిపోయింది. భావోద్వేగంతో ఎలాంటి పెద్ద నిర్ణయాలు తీసుకోకూడదు. 1 లేదా 2 సిరీస్‌ల సమయం తీసుకో.. మళ్లీ మంచి రోజులు వస్తాయి. ఆ తర్వాత ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని సచిన్ నాకు చెప్పారు." అని సెహ్వాగ్ ఆసక్తికర విషయం తెలిపాడు.వీరేంద్ర సెహ్వాగ్ 1999 నుండి 2013 వరకు భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించాడు. 2007 టీ20 వరల్డ్ కప్, 2011 వన్డే ప్రపంచ కప్ నెగ్గిన భారత జట్టులో సభ్యుడు సెహ్వాగ్. 2002 %×జజ% ఛాంపియన్స్ ట్రోఫీని పంచుకున్న టీంలోనూ సభ్యుడు. విధ్వంసకర భారత బ్యాటర్‌గానే కాదు, ప్రపంచంలోనే బెస్ట్ డ్యాషింగ్ బ్యాటర్‌గా పేరు గాంచాడు. తన ప్రదర్శనకు 2008లో విజ్డెన్ లీడింగ్ క్రికెటర్ ఇన్ ది వరల్డ్‌గా నిలిచిన సెహ్వాగ్.. మరుసటి ఏడాది అవార్డు నిలుపుకున్న తొలి భారత బ్యాటర్‌గా నిలిచాడు. ICC క్రికెట్ హాల్ ఆఫ్ ఫేమ్‌లో సైతం చేరాడు. 20 అక్టోబర్ 2015న అన్ని రకాల అంతర్జాతీయ క్రికెట్ నుండి రిటైర్ అయ్యాడు సెహ్వాగ్. వన్డేల్లో రెండు డబుల్ సెంచరీలు చేశాడు. టెస్ట్ క్రికెట్‌లో రెండు ట్రిపుల్ సెంచరీ సాధించిన బ్యాటర్. ప్రపంచంలో వన్డే క్రికెట్లో డబుల్ సెంచరీ, టెస్టుల్లో ట్రిపుల్ సెంచరీ చేసిన ఇద్దరు ఆటగాళ్లలో ఒకడు. సెహ్వాగ్ తరువాత భారత్ నుంచి టెస్టుల్లో ట్రిపుల్ సెంచరీ సాధించిన రెండో బ్యాటర్ కరుణ్ నాయర్. సెహ్వాగ్ 104 టెస్టుల్లో.. 180 ఇన్నింగ్స్ ల్లో 49.34 సగటుతో 8,586 పరుగులు సాధించాడు. ఇందులో 23 సెంచరీలు, 32 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. 251 వన్డేల్లో 35.05 సగటు, 104.33తో 8,273 పరుగులు చేశాడు. వన్డేల్లో సెహ్వాగ్ 15 సెంచరీలు, 38 హాఫ్ సెంచరీలు చేశాడు. 19 టీ20ల్లో 145.38 స్ట్రైక్ రేట్‌తో 394 పరుగులు చేశాడు.

# సంపదలో అంబానీతో టీమిండియా క్రికెటర్ పోటీ



విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ క్రికెట్ ప్రపంచంలో కీలక పేర్లు. తమ ఆట ఆధారంగా ఎంతో డబ్బు సంపాదించారు. నికర విలువ పరంగా వీరు అగ్రశ్రేణి క్రికెటర్ల జాబితాలో ఉన్నారు. అయితే, వీళ్లను మించి ప్రపంచంలోని అత్యంత ధనవంతులైన క్రికెటర్ల జాబితాలో చేరిన 28 ఏళ్ల భారతీయ ఆటగాడి గురించి మీకు తెలుసా? సంపాదన పరంగా విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ కంటే చాలా ముందున్న వ్యక్తి గురించి తెలుసుకుంటే కచ్చితంగా షాక్ అవుతారు.నికర విలువ పరంగా, ఈ ఇద్దరు ఆటగాళ్ళు ఎక్కడా కనిపించరు. ఇప్పుడు చెప్పబోయే వ్యక్తి భారతదేశానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త ముఖేష్ అంబానీకి గట్టి పోటీని ఇస్తున్నారని నేరుగా చెప్పవచ్చు. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ అంతర్జాతీయ క్రికెట్, ఐపీఎల్ ద్వారా ఎంతో డబ్బు సంపాదించారు. ఇది మాత్రమే కాదు వీరు ప్రకటనలు, ప్రమోషన్ల ద్వారా కూడా చాలా డబ్బు సంపాదిస్తున్నారు. నివేదికల ప్రకారం, విరాట్ కోహ్లీ మొత్తం నికర విలువ దాదాపు రూ. 1050 కోట్లు కాగా, రోహిత్ శర్మ నికర విలువ దాదాపు రూ. 214 కోట్లు. కానీ, 28 ఏళ్ల భారతీయ ఆటగాడు నికర విలువ పరంగా చాలా ముందున్నాడు.ఆదిత్య బిర్లా గ్రూప్ ఛైర్మన్ కుమార్ మంగళం బిర్లా కుమారుడు ఆర్యమాన్ బిర్లా గురించి చాలా తక్కువ మంది క్రికెట్ ప్రేమికులకు తెలుసు. ఆయన జులై 9, 1997న మహారాష్ట్రలోని ముంబైలో జన్మించాడు. అయితే, ఆర్యమాన్ బిర్లా క్రికెట్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించాడు. ఇక మనీ గురించి మాట్లాడుకుంటే, ఆయన విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మల కంటే మాత్రమే కాకుండా సచిన్ టెండూల్కర్, మహేంద్ర సింగ్ ధోనీల కంటే కూడా చాలా ముందున్నాడు. ఇక ప్రపంచంలోని అత్యంత ధనవంతులైన క్రికెటర్లలో ఆయన మొదటి స్థానంలో ఉన్నాడు. ఆర్యమన్ బిర్లా మొత్తం సంపద 70,000 కోట్లు. 15 సంవత్సరాలుగా క్రికెట్ ఆడుతున్న కోహ్లీ (1050 కోట్లు), రోహిత్ (214 కోట్లు) ఎక్కడ ఉన్నారో మీరే ఊహించుకోండి. కాగా, ఆర్యమాన్ బిర్లా తన క్రికెట్ కెరీర్‌లో లోతైన ముద్ర వేయలేకపోయాడు. ఆర్యమాన్ బిర్లా 2022 సంవత్సరంలో క్రికెట్‌కు వీడ్కోలు చెప్పాలని నిర్ణయించుకున్నాడు. 22 సంవత్సరాల వయస్సులో క్రికెట్ నుంచి రిటైర్ కావడం ద్వారా అందరినీ ఆశ్చర్యపరిచాడు. నికర విలువ పరంగా విరాట్ కోహ్లీ కంటే ధనవంతుడైన ఆర్యమాన్ బిర్లా, మధ్యప్రదేశ్ దేశవాళీ క్రికెట్‌లో భాగంగా ఉన్నాడు. ఈ జట్టు తరపున అతను ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో 9 మ్యాచ్‌లు ఆడాడు. 16 ఇన్నింగ్స్‌లలో 414 పరుగులు చేశాడు. ఈ సమయంలో, అతని బ్యాట్ నుంచి 1 సెంచరీ, 1 హాఫ్ సెంచరీ కనిపించాయి. లిస్ట్ A గురించి చెప్పాలంటే, అతను 4 మ్యాచ్‌లలో 3 ఇన్నింగ్స్‌లలో 36 పరుగులు చేశాడు. అదే సమయంలో, అతను 2018లో ఇండియన్ ప్రీమియర్ లీగ్ మొదటి సీజన్ విజేత రాజస్థాన్ రాయల్స్‌లో భాగమయ్యాడు. రాజస్థాన్ రాయల్స్ ఆర్యమాన్ బిర్లాను రూ. 30 లక్షలకు కొనుగోలు చేసింది. కానీ, ఈ కాలంలో అతనికి ఒక్క మ్యాచ్‌లోనూ ఆడే అవకాశం రాలేదు. అటువంటి పరిస్థితిలో, IPLలో అరంగేట్రం చేయాలనే అతని కల నెరవేరలేదు.

# 10 ఏళ్ల తర్వాత సాకారం కానున్న సంజు శాంసన్ కల



ఆసియా కప్ 2025 సమరం మొదలవడానికి రంగం సిద్ధమవుతోంది. ముఖ్యంగా ఆసియా కప్ లో అభిమానులు ఎంతగానో ఎదురుచూసే భారత్-పాకిస్తాన్ మ్యాచ్ కోసం క్రికెట్ ప్రపంచం ఆసక్తిగా ఎదురు చూస్తోంది. ఈసారి సెప్టెంబర్ 14న దుబాయ్ ఇంటర్నేషనల్ స్టేడియంలో ఈ హై-వోల్టేజ్ మ్యాచ్ జరగనుంది. ఈ పోరులో భారత జట్టులో కీలక పాత్ర పోషించబోతున్న ఒక ఆటగాడి పేరు ఇప్పుడు అందరినీ ఆకర్షిస్తోంది. దాదాపు పదేళ్ల క్రితం టీ20ల్లో అడుగుపెట్టిన ఆ భారత స్టార్ ఇప్పుడు తన కెరీర్‌లో తొలిసారిగా పాకిస్తాన్‌తో తలపడనున్నాడని వార్తలు వస్తున్నాయి. అతనే కేరళ వికెట్ కీపర్ బ్యాటర్ సంజు సామ్సన్.సామ్సన్ 2015లో జింబాబ్వేపై తన టీ20 అంతర్జాతీయ కెరీర్‌ను ప్రారంభించాడు. అయితే, మొదటి కొన్ని సంవత్సరాలు అతనికి సరైన అవకాశాలు దొరకలేదు. కానీ, గత రెండు, మూడేళ్లుగా సామ్సన్ తన అద్భుతమైన ఫామ్‌తో జట్టులో స్థానం సంపాదించుకున్నాడు. ముఖ్యంగా ఐపీఎల్‌లో రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్‌గా తన బ్యాటింగ్‌తో, వికెట్ కీపింగ్‌తో సత్తా చాటాడు. ఇప్పుడు ఆసియా కప్ 2025లో అతడు ఓపెనర్‌గా బరిలోకి దిగవచ్చని తెలుస్తోంది. ఈ మెగా టోర్నీలో పాకిస్తాన్‌తో అతడి తొలి మ్యాచ్ జరగబోతుండటం విశేషం. ఈ ఆసియా కప్‌లో టీమ్ ఇండియా ఓపెనింగ్ ద్వయంపై ఆసక్తికరమైన ఊహాగానాలు వినిపిస్తున్నాయి. సన్ రైజర్స్ హైదరాబాద్ తరపున ఐపీఎల్‌లో అద్భుతమైన ప్రదర్శన కనబరిచిన యువ బ్యాటర్ అభిషేక్ శర్మతో కలిసి సామ్సన్ ఇన్నింగ్స్ ప్రారంభించవచ్చని నివేదికలు సూచిస్తున్నాయి. ఈ నిర్ణయం కనుక ఖరారైతే, ఈ యువ ఓపెనింగ్ జోడీ పాకిస్తాన్ బౌలర్లకు పెద్ద సవాల్ విసిరే అవకాశం ఉంది. సామ్సన్ ఇప్పటివరకు 42 టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లలో 861 పరుగులు చేశాడు, ఇందులో మూడు సెంచరీలు, రెండు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. అతని స్ట్రైక్ రేట్ 152.38. ఒక ఓపెనర్‌గా, వికెట్ కీపర్‌గా ఒత్తిడిలో ఎలా రాణిస్తాడనేది అభిమానులందరిలోనూ ఆసక్తిని రేకెత్తిస్తోంది.ఆసియా కప్ చరిత్రలో భారత్ అత్యంత ఆధిపత్యం ప్రదర్శించిన జట్టుగా నిలిచింది. 1984లో తొలిసారి ఈ టోర్నీని గెలుచుకున్న భారత్, ఇప్పటివరకు అత్యధికంగా 7 సార్లు (1984, 1988, 1990%-%91, 1995, 2010, 2016, 2018) టైటిల్ సాధించింది. 2016లో టీ20 ఫార్మాట్‌లో జరిగిన ఏకైక ఆసియా కప్‌ను కూడా భారతే గెలుచుకుంది. ఈ టోర్నీలో శ్రీలంక, పాకిస్తాన్ వంటి బలమైన ప్రత్యర్థులపై భారత దిగ్గజాలు ఎన్నో మరపురాని ప్రదర్శనలు ఇచ్చారు. ఇప్పుడు సామ్సన్ కూడా అదే జాబితాలో చేరి తన ప్రతిభను నిరూపించుకోవాలని అభిమానులు ఆశిస్తున్నారు.

# రెండో వన్డేలో భారత ఏ జట్టు సంచలన విజయం

భారత ఏ మహిళా క్రికెట్ జట్టు ప్రస్తుతం ఆస్ట్రేలియా పర్యటనలో ఉంది. టీ20 సిరీస్‌లో ఓటమి తర్వాత, వన్డే సిరీస్‌లో టీమ్ ఇండియా అద్భుతంగా పుంజుకుంది. ఆస్ట్రేలియా-ఎతో జరిగిన మూడు వన్డేల సిరీస్‌లో భారత ఏ జట్టు, రెండో వన్డేలో 2 వికెట్ల తేడాతో సంచలన విజయం సాధించి, సిరీస్‌ను కైవసం చేసుకుంది. చివరి ఓవర్‌లో ఉత్కంఠగా సాగిన ఈ మ్యాచ్ బ్రిస్బేన్‌లో జరిగింది. బౌలింగ్‌లో మిన్ను మణి, బ్యాటింగ్‌లో లోయర్ ఆర్డర్ చేసిన అద్భుతమైన పోరాటం ఈ చారిత్రక విజయానికి కారణం. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్‌కు దిగిన ఆస్ట్రేలియా-ఎ జట్టు, 50 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 265 పరుగులు చేసింది. ఆ జట్టు తరపున ఓపెనర్ ఎలిస్సా హీలీ 91 పరుగులతో అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడగా, కిమ్ గార్త్ 41 పరుగులతో నాటౌట్‌గా నిలిచింది. కానీ, ఇతర బ్యాట్స్‌మెన్ 30 పరుగుల మార్క్‌ను కూడా దాటలేకపోయారు. దీనికి ప్రధాన కారణం భారత బౌలర్ల అద్భుత ప్రదర్శన. భారత్ తరపున మిన్ను మణి తన స్పిన్‌తో ఆస్ట్రేలియా బ్యాట్స్‌మెన్‌లను తీవ్రంగా ఇబ్బంది పెట్టి 3 కీలక వికెట్లు తీసింది. సాయిమా ఠాకూర్ 2 వికెట్లు తీయగా, టిటాస్ సాధు, రాధా యాదవ్, ప్రేమ రావత్, తనుజా కన్వర్ ఒక్కో వికెట్ పడగొట్టారు. 266 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన భారత ఏ జట్టుకు ఆరంభం అంత బాగా లేదు. ఒక దశలో 157 పరుగులకే 6 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఓపెనర్ యాస్తిక భాటియా 66 పరుగుల అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడినప్పటికీ, టాప్ ఆర్డర్‌లో ఆమెకు ఎవరూ సహకరించలేదు. కానీ, లోయర్ ఆర్డర్ నుండి అద్భుతమైన పోరాటం మొదలైంది. రాధా యాదవ్ 60 పరుగులు చేసి జట్టును నిలబెట్టగా, తనుజా కన్వర్ 50, ప్రేమ రావత్ 32 పరుగులతో నాటౌట్‌గా నిలిచి చివరి ఓవర్‌లో జట్టుకు విజయాన్ని అందించారు.

# ధోనీ వల్లే నా కెరీర్ నాశనం

## మాజీ ఆల్‌రౌండర్ ఇర్ఫాన్ పఠాన్



టీమిండియా మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ కారణంగానే తన కెరీర్ నాశనమైందని మాజీ ఆల్‌రౌండర్ ఇర్ఫాన్ పఠాన్ తెలిపాడు. మెరుగైన ప్రదర్శన చేసినా జట్టు నుంచి తప్పించాడని ఆరోపించాడు. జట్టులో ప్రధాన పేసర్‌గా.. పేస్ ఆల్‌రౌండర్‌గా వెలుగొందిన ఇర్ఫాన్ పఠాన్ 2009లో ఉన్నట్టుండి జట్టుకు దూరమయ్యాడు. భారత్ తరఫున చివరి మ్యాచ్‌ను ఇర్ఫాన్ పఠాన్ 2012 అక్టోబర్‌లో ఆడాడు. ఆ తర్వాత మళ్లీ జట్టులోకి రాలేకపోయిన అతను.. 2020లో రిటైర్మెంట్ ప్రకటించాడు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఇర్ఫాన్ పఠాన్ తన కెరీర్‌కు సంబంధించి సంచలన విషయాలను వెల్లడించాడు. ధోనీ కారణంగానే భారత జట్టులో చోటు దక్కలేదని అప్పటి కోచ్ గ్యారీ కిర్‌స్టెన్ పరోక్షంగా చెప్పాడని తెలిపాడు. కెప్టెన్‌గా తుది జట్టును ఎంచుకునే హక్కు ధోనీకి ఉందని, అతన్ని తాను తప్పుబట్టడం లేదని స్పష్టం చేశాడు.శ్రీలంకతో జరిగిన సిరీస్‌లో నా అన్న యూసఫ్ పఠాన్‌తో కలిసి నేను అద్భుతమైన విజయాన్ని అందించా. కేవలం 27-28 బంతుల్లో 60 పరుగులు చేయాల్సిన క్లిష్ట పరిస్థితుల్లో జట్టును గెలిపించాం. మ్యాచ్ విన్నింగ్ ప్రదర్శన చేసిన తర్వాత కూడా నన్ను ఏడాది పట్టు పక్కనపెట్టారు. ఆ సిరీస్ అనంతరం న్యూజిలాండ్ పర్యటనలో నాకు ఒక్క అవకాశం కూడా ఇవ్వలేదు. ఈ విషయం గురించి నేను అప్పటి కోచ్ గ్యారీ కిర్‌స్టెన్‌ను అడిగాను. నన్ను పక్కనపెట్టడానికి గల కారణం ఏంటని ప్రశ్నించాను. కిర్‌స్టెన్ నాకు రెండు కారణాలు చెప్పారు. కొన్ని విషయాలు నా చేతుల్లో లేవని చెప్పిన ఆయన.. తుది జట్టు ఎంపిక తుది నిర్ణయం కెప్టెన్‌దే అని వెల్లడించాడు. అప్పుడు ధోనీ కెప్టెన్‌గా ఉన్నాడు.రెండో కారణంగా.. ఏడో స్థానంలో జట్టుకు ఒక బ్యాటింగ్ ఆల్‌రౌండర్ కావాలని జట్టు భావిస్తుందని తెలిపాడు. నా సోదరుడు యూసఫ్ పఠాన్ బ్యాటింగ్ ఆల్‌రౌండర్. నేను బౌలింగ్ ఆల్‌రౌండర్. జట్టులో ఒకరికే స్థానం ఉందని వారు భావించారు. తుది జట్టు ఎంపికలో కెప్టెన్‌దే తుది నిర్ణయం. ఇక ధోనీ తీసుకున్న నిర్ణయం సరైనదా? కాదా? నేను చెప్పాలనుకోవడం లేదు.'అని ఇర్ఫాన్ పఠాన్ చెప్పుకొచ్చాడు.

నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా...





# హరిహర వీరమల్లుకు నష్టాల దెబ్బ

## జీఎస్టీ కోసం బయ్యర్ల ఆందోళన



పవన్ కళ్యాణ్ ప్రధాన పాత్రలో నటించిన హరిహర వీరమల్లు చిత్రం బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్‌ను అందుకున్న విషయం తెలిసిందే. రూ.250 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ చిత్రానికి దాదాపు రూ.100 కోట్ల నష్టం వచ్చినట్లు తెలుస్తుంది. అయితే ఈ సినిమాకు వచ్చిన నష్టాలను పక్కనబెడితే ఈ మూవీ ఇంకా బ్రేక్ ఈవెన్ కాలేకపోయింది అనే విషయం ప్రస్తుతం బయ్యర్లలో ఆందోళన కలిగిస్తుంది. దీంతో ఈ సినిమా బ్రేక్-ఈవెన్ అవ్వకపోతే, జీఎస్టీని ఎవరు భరిస్తారు అనే చర్చ ఇప్పుడు టాలీవుడ్ లో మొదలైంది. విడుదలకు ముందు రెండు తెలుగు రాష్ట్రాల్లో కలిపి హరిహర వీరమల్లు దాదాపు రూ. 100 కోట్ల బిజినెస్‌ని జరిపినట్లు- సమాచారం. అయితే ఈ రూ.100 కోట్లకి జీఎస్టీ కింద సుమారు రూ. 18 కోట్లు- చెల్లించాల్సి ఉంటుంది. సినిమా విడుదలై హిట్ అయితే పెద్దగా ఈ విషయాన్ని ఎవరు పట్టించుకోరు. కానీ ఫ్లాప్ అయితే బయ్యర్లతో పాటు- నిర్మాతలలో కూడా ఈ విషయంపై ఆందోళన ఉంటుంది. ఇక ట్రేడ్ వర్గాల ప్రకారం..

సినిమా బ్రేక్-ఈవెన్ అవ్వకపోతే, జీఎస్టీని నిర్మాతే భరించాల్సి ఉంటుంది. దీంతో ఈ విషయంపై బయ్యర్లు నిర్మాతలు కలవడానికి ప్రయత్నిస్తున్నట్లు- తెలుస్తుంది. ఈ సినిమా విడుదలకు ముందు కూడా ఎటు-వంటి బజ్ లేకపోవడంతో పవన్ కళ్యాణ్ వ్యక్తిగతంగా చొరవ తీసుకుని ప్రమోషన్స్‌లో పాల్గొనమే కాకుండా ఇచ్చిన రెమ్యూనరేషన్‌లో కొంచెం వెనక్కి ఇచ్చినట్లు- వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. అయినా కూడా ఈ సినిమా అనుకున్న స్థాయిలో వసూళ్లను రాబట్టలేదు. ఇలాంటి పరిస్థితుల్లో జీఎస్టీ భారం కూడా నిర్మాతపై పడితే అది ఇంకా కష్టంగా మారే అవకాశం ఉన్నట్లు- తెలుస్తుంది. ఇప్పటికే హరిహర వీరమల్లు డిజాస్టర్‌తో సగం కుంగిపోయిన నిర్మాత రత్నం జీఎస్టీ విషయంలో ఎలా స్పందిస్తాడు అనేది ఆసక్తికరంగా మారింది.



# వెంకీ, త్రివిక్రమ్ కాంబో

## పూజా కార్యక్రమాలతో ప్రారంభం

'సంక్రాంతికి వస్తున్నాం' చిత్రంతో బ్లాక్ బస్టర్ అందుకున్న నటుడు విక్టరీ వెంకటేశ్ చాలా రోజుల తర్వాత తన అప్‌కమింగ్ ప్రాజెక్ట్ గురించి అప్‌డేట్‌ని ఇచ్చాడు. తన తదుపరి చిత్రం దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్‌తో చేయబోతున్నట్లు- ప్రకటించాడు. ఇండిపెండెన్స్ డే కానుకగా.. ఈ ప్రాజెక్ట్ పూజ కార్యక్రామాలు పూర్తి చేసుకుంది. వెంకటేశ్ సోదరుడు సురేష్ బాబు ఈ వేడుకకు ముఖ్య అతిథిగా విచ్చేశాడు. ఈ చిత్రాన్ని హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై ఎస్.రాధాకృష్ణ నిర్మించనున్నట్లు- తెలుస్తోంది. వెంకీ 77 అనే వర్కింగ్ -టైటిల్‌తో రాబోతున్న ఈ ప్రాజెక్ట్ త్వరలోనే షూటింగ్‌ను మొదలుపెట్టబోతుండగా ప్రాజెక్ట్‌కి సంబంధించి మరిన్ని వివరాలు త్వరలోనే వెల్లడించనున్నట్లు- చిత్రబృందం తెలిపింది. వెంకటేశ్ నటించిన నువ్వు నాకు నచ్చావ్, మల్లీశ్వరి చిత్రాలకు త్రివిక్రమ్ మాటలు రాశారు. దర్శకుడయ్యాక ఆయన వెంకీతో సినిమా చేస్తారని అందరూ భావించారు. కానీ ఎందుకో ఆ కాంబినేషన్ సెట్ కాలేదు. అయితే.. ఎట్టకేలకు వెంకీ, త్రివిక్రమ్‌ల కాంబినేషన్ సెట్ అవ్వడంతో అభిమానులు ఆనందం వ్యక్తం చేశారు.





# కూలీని డామినేట్ చేస్తున్న వార్ 2

రెండు బిగెస్ట్ యాక్షన్ ఎంటర్‌టైనర్ సినిమాలైన వార 2, కూలీ సినిమాలు భారీ అంచనాలు మధ్య థియేటర్స్ లో అడుగుపెట్టాయి. కానీ రెండు ఒక రకమైన టాక్ తెచుకున్నాయి. రెండు సినిమాలలో కథ, కథనాలు ఆశించిన మేర లేవు. కూలీ ప్యూర్ మాస్ యాక్షన్ సినిమాగా తెరకెక్కగా వార్ 2 స్పై యాక్షన్ సినిమాగా తెరకెక్కింది. అయితే ఈ రెండు సినిమాలకు నెగిటివ్ టాక్ అంతగా పనిచేయలేదని చెప్పాలి. ఉదయం ఆటలు నెగిటివ్ టాక్ తెచ్చుకున్నా కూడా ఫస్ట్, సెకండ్ షోలు హౌస్ ఫుల్ బోర్డ్స్ పెట్టాయి రెండు సినిమాలు. తోలి రోజు సూపర్ స్టార్ రజనీకాంత్ నటించిన కూలీ డామినేషన్ చూపించింది. బుక్ మై షో లో గంటకు 34 వేల టికెట్స్ తో దూసుకెళ్ళింది. అలాగే వార్ 2 కు 32 వేలకు పైగా బుకింగ్స్ తో జోరు చూపించింది. అయితే సెకండ్ షోస్ నుండి వార్ 2 లీడ్ తీసుకుంది. నేడు రెండవ రోజు వార్ 2 గంటకు 62.44 వేల టికెట్స్ తో సెన్సేషన్ క్రియేట్ చేసింది. కూలీ 39.47 వేల బుకింగ్స్ తో డే 2 ని సాలిడ్ గా స్టార్ట్ చేసింది. మొదటి రోజు ఎన్టీఆర్ సినిమాను రజిని సినిమా డామినేట్ చేయగా రెండవ రోజు రజనీ సినిమాను ఎన్టీఆర్ సినిమా పూర్తిగా డామినేట్ చేసింది. అయితే మేజర్ కాంట్రిబ్యూషన్ హిందీ లాంగ్వేజ్ నుండి ఉండడం గమనార్హం. నేడు ఇండిపెండ్స్ డే పబ్లిక్ హాలిడే కావడంతో రెండు సినిమాలను చూసేందుకు ఆడియెన్స్ థియేటర్స్ కు క్యూ కడుతున్నారు. రాబోయే రెండు రోజులు కూడా వీకెండ్ కావడం రెండు సినిమాలకు కాస్త అడ్వాంటేజ్.

# ఓటీటీలోకి వచ్చేస్తున్న సార్ మేడమ్



విజయ్ సేతుపతి, నిత్యా మేనన్ నటించిన తాజా చిత్రం 'తలైవా తలైవి'. దీన్ని తెలుగులో 'సార్ మేడమ్' పేరుతో విడుదల చేశారు. ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ కథ.. ఇప్పుడు ఓటీటీలో వినోదం పంచేందుకు సిద్ధమైంది. అమెజాన్ ప్రైమ్ వేదికగా ఆగస్టు 22 నుంచి స్ట్రీమింగ్ కానుంది. ఈ విషయాన్ని తెలుపుతూ నిర్మాణ సంస్థ ఓ పోస్టర్‌ను పంచుకుంది. పాండిరాజ్ దర్శకత్వం వహించిన ఈ సినిమాలో యోగిబాబు, రోషిని హరిప్రియన్ తదితరులు నటించారు. కథేంటంటే.. ఆకాశవీరయ్య (విజయ్ సేతుపతి) చేయి తిరిగిన పరోటా మాస్టర్. సొంత ఊళ్లోనే కుటుంబంతో కలిసి హోటల్ నడుపుతూ జీవనం సాగిస్తుంటాడు. వీరయ్య కోసం పక్క ఊళ్లో ఒక సంబంధం చూస్తారు. ఆ అమ్మాయి పేరు రాణి (నిత్యా మేనన్). పెళ్లి చూపుల్లోనే ఆమెపై మనసు పారేసుకుంటాడు. తొలుత వీళ్ల పెళ్లికి ఇరు కుటుంబాలు అంగీకరించినా.. ఆ తర్వాత వాళ్ల కుటుంబ నేపథ్యాల గురించి నిజం తెలిసి ఆ సంబంధం వద్దనుకుంటారు. కానీ, అప్పటికే పీకల్లోతు ప్రేమలో మునిగిపోయిన వీరయ్య, రాణి పెద్ద వాళ్లను కాదని పారిపోయి పెళ్లి చేసుకుంటారు. కొత్తలో వాళ్ల వైవాహిక జీవితం సాఫీగానే సాగినా.. ఆ తర్వాత నుంచి గొడవలు మొదలవుతాయి. అవి ఓ దశ దాటాక చినికి చినికి గాలి వానలా మారి.. ఇరు కుటుంబాల గొడవగా మారుతుంది. దీంతో ఆకాశవీరయ్య - రాణి విడాకులు తీసుకునేందుకు సిద్ధపడతారు. మరి ఆ తర్వాత ఏమైంది? అసలు నాయకానాయికల దాంపత్య జీవితంలో గొడవలకు కారణమేంటి? వారిద్దరూ తిరిగి ఒక్కటయ్యారా అన్నది చిత్ర కథ.

# శ్రీలీల మొదటి సినిమాకి ముహూర్తం ఫిక్స్

తెలుగు మూలాలు ఉన్న శ్రీలీల మొదటగా కన్నడ మూవీతో ఇండస్ట్రీలో అడుగు పెట్టింది. కిస్ సినిమాతో కన్నడ సినిమా ఇండస్ట్రీలో అడుగు పెట్టిన ఈ అమ్మడు తెలుగులో రాఘవేంద్ర రావు పెళ్లి సందడి సినిమాతో ఎంట్రీ ఇచ్చిన విషయం తెల్సిందే. పెళ్లి సందడి సినిమాతో నటిగా మంచి గుర్తింపు దక్కించుకుంది, డాన్స్‌తో మెప్పించడంతో ఒక్కసారిగా పాపులారిటీని సొంతం చేసుకుంది. శ్రీలీలకు ధమాకా సినిమాతో ఒక్కసారిగా పాపులారిటీ దక్కింది. ఆ సినిమా కమర్షియల్ విజయాన్ని సొంతం చేసుకున్న నేపథ్యంలో శ్రీలీల ఒకే సారి అరడజను సినిమాలు చేసే అవకాశం దక్కించుకుంది. ఆ సినిమాల్లో కొన్ని మంచి విజయాన్ని సొంతం చేసుకోగా, మరికొన్ని సినిమాలు నిరాశ పరిచాయి. అయినా కూడా శ్రీలీల వెనక్కి తిరిగి చూసుకోకుండా సినిమాలు చేస్తూ వచ్చింది.మహేష్ బాబుతో గుంటూరు కారం సినిమా చేయడం ద్వారా టాలీవుడ్‌లో మరింత పాపులర్ అయింది. అదే సమయంలో పుష్ప 2 లో ఐటెం సాంగ్ చేయడం ద్వారా పాన్ ఇండియా స్టార్‌గా నిలిచింది. పుష్ప 2 లో చేసిన కిస్సిక్ పాట కారణంగా శ్రీలీల హిందీలో రెండు మూడు సినిమాల్లో నటించే అవకాశాన్ని దక్కించుకుంది. మొదటగా ఈమె ఆషికి 3 సినిమాలో నటించే అవకాశం దక్కించుకుంది. అనురాగ్ బసు దర్శకత్వంలో అషికి 3 అనే టైటిల్‌తో సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకు రాబోతున్నట్లు వార్తలు వచ్చాయి. కానీ ఇటీవల చిత్ర యూనిట్ సభ్యులు సినిమాకు మరో టైటిల్ అనుకుంటున్నట్లు ప్రకటించారు. అంతే కాకుండా అషికి 3 టైటిల్ అంటూ వస్తున్న వార్తలను కొట్టి పారేశారు. శ్రీలీల ఫ్యాన్స్ మాత్రమే కాకుండా హిందీ ప్రేక్షకులు ఈ సినిమా కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

# క్షమాపణలు చెప్పిన మృణాల్ ఠాకూర్

మృణాల్ ఠాకూర్ ఈ మధ్య వరుస కాంట్రవర్సీల్లో ఇరుక్కుంటోంది. మొన్ననే ధనుష్ తో డేటింగ్ అంటూ వార్తల్లోకి ఎక్కింది. అది నిజం కాదంటూ ఎట్టకేలకు క్లారిటీ- ఇచ్చింది. ఇప్పుడు ఆమె పాత వీడియోపై తెగ కాంట్రవర్సీ నడుస్తోంది. దానిపై తాజాగా క్షమాపణలు చెప్పింది. గతంలో బిపాసా బసు మీద చేసిన పాత వీడియో వైరల్ కావడంతో మృణాల్ పై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. దాంతో ఇన్ స్టాలో పోస్టు పెట్టింది మృణాల్. తాను 19 ఏళ్ల వయసులో అలా మాట్లాడానని.. అప్పుడు తెలివి తక్కువగా మాట్లాడినట్టు- ఒప్పుకుంది. అప్పుడు నాకు పెద్దగా తెలియదు. అసలైన అందం అంటే ఏంటో ఇప్పుడే నాకు తెలుస్తోంది. అది చాలా విలువైంది. మనసుతో చూసే దాంట్లోనే అందం ఉంటుంది. కంటితో కాదు. అప్పుడు తప్పుగా మాట్లాడాను అని నాకు ఇప్పుడు అర్థం అవుతోంది. అది ఇంత పెద్ద ఇష్యూ అవుతుందని అనుకోలేదు అంటూ క్షమాపణలు చెప్పింది మృణాల్. అసలు విషయం ఏంటంటే.. మృణాల్ 19 ఏళ్ల వయసులో ఓ ఇంటర్వ్యూలో బిపాసా బసుపై సె-ట్టైర్లు వేసింది. బిపాసా బసు కంటే తానే అందంగా ఉంటానని చెప్పింది. బిపాసా కండలు తిరిగిన మగవారిలాగా ఉంటు-ందని.. ఆమె కంటే తాను బెటర్ అంటూ చెప్పింది. ఈ వ్యాఖ్యలపై తీవ్ర దుమారం రేగింది. బాలీవుడ్ సెలబ్రిటీ-లు మృణాల్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. బిపాసా కూడా ఫైర్ అయింది. దెబ్బకు మృణాల్ దిగొచ్చి సారీ చెప్పింది.





# ఏడాది తర్వాత నోరు విప్పిన టిల్లు లిల్లీ

డీజే టిల్లు సినిమాతో సిద్దు జొన్నలగడ్డ ఒక్కసారిగా స్టార్ అయ్యాడు. హీరోగా ఆయనకు మంచి క్రేజ్‌ను తెచ్చి పెట్టిన సినిమాగా డీజే టిల్లు నిలిచింది. ఆ సినిమా సూపర్ హిట్ నేపథ్యంలో వెంటనే ఫ్రాంచైజీలో టిల్లు స్క్వేర్ సినిమాను తీసుకు వచ్చారు. టిల్లు స్క్వేర్ సినిమాకు పాజిటివ్ రెస్పాన్స్ వచ్చింది. సితార ఎంటర్‌టైన్మెంట్స్ బ్యానర్‌లో వచ్చిన ఈ ఫ్రాంచైజీలో మరో సినిమా సైతం వచ్చే అవకాశాలు ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. డీజే టిల్లు సినిమాలో హీరోయిన్‌గా నేహా శెట్టి నటించగా, టిల్లు స్క్వేర్ సినిమాలో అనుపమ పరమేశ్వరన్ నటించిన విషయం తెల్సిందే. టిల్లు స్క్వేర్‌లో లిల్లీ పాత్రలో నటించిన అనుపమ తన అందంతో పాటు, కొన్ని రొమాంటిక్ సీన్స్‌తో సర్‌ప్రైజ్ చేసింది. అంతకు ముందు ఎప్పుడూ అలాంటి పాత్రను అనుపమ చేయలేదు. అనుపమ మరీ ఇంత బోల్డ్‌గా కనిపించింది ఏంటి అంటూ అంతా సర్‌ప్రైజ్ అయ్యారు. ఆ సినిమాకు మంచి రెస్పాన్స్ వచ్చినప్పటికీ అనుపమ ఇమేజ్‌కి డ్యామేజ్ ను కలిగించింది అంటూ చాలా మంది చాలా రకాలుగా విమర్శించారు. అనుపమ పరమేశ్వరన్ విషయంలో కొందరు ప్రశంసలు సైతం కురిపించారు. కానీ అంతకు ముందు అనుపమ చేసిన సినిమాలను పోల్చుతూ చాలా మంది చేసిన విమర్శలు చర్చనీయాంశం అయ్యాయి. లిల్లీ పాత్రకు అవసరం ఉన్నా లేకున్నా కాస్త ఎక్కువగానే రొమాంటిక్ సీన్స్‌లో అనుపమ పరమేశ్వరన్ నటించిందని, అందుకోసం ఆమెను ఎలా ఒప్పించారో అర్థం కాలేదు అంటూ కామెంట్స్ చేస్తున్న వారు చాలా మంది ఉన్నారు. ఆ సమయంలో సిద్దుతో రిలేషన్‌లో ఉన్న కారణంగానే అనుపమ ఆ సీన్స్ కి ఒప్పుకుందనే వార్తలు వచ్చాయి. టిల్లు స్క్వేర్‌లో అనుపమ పరమేశ్వరన్ చేసిన పాత్ర గురించి చాలా కాలంగా వార్తలు వస్తూనే ఉన్నాయి. ఇప్పుడు అనుపమ ఆ విషయమై స్పందించింది. తాను టిల్లు స్క్వేర్ లో చేసిన పాత్ర విషయంలో అసంతృప్తిగా ఉన్నట్లు పేర్కొంది. అయితే సినిమా హిట్ కావడం సంతోషాన్ని కలిగించింది అని అంది. ఆ సినిమాలోని పలు సీన్స్ చేసే సమయంలో నేను కంఫర్ట్‌గా లేను, అయినా కూడా చేయాల్సి వచ్చింది. ఆ పాత్ర బాగా లేదని నేను అనడం లేదు, కానీ ఆ పాత్ర సెట్ కాలేదని మాత్రం నేను బలంగా నమ్ముతున్నాను. ఆ సీన్స్ లో, ఆ పాత్రలో నన్ను నేను చూసుకున్నా కాస్త ఇబ్బందిగానే ఉంది అన్నట్లుగా అనుపమ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

Printed, Published and Owned by SHAIK FAREED, and Printed at Sunday Printing Press, 3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006. and Published from 6-1-303, SIDDIPET, TELANGANA - 505528, Telangana State. Editor: SHAIK FAREED. RNI NO : TGTEL/25/A0100 Email: netisakshinews@gmail.com. Phone No: 9119949944, 966605221

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శనివారం
16 ఆగస్టు 2025


# స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు మరిచిపోకూడదు

## మంత్రి శ్రీవాకిటి శ్రీహరి

**నేటి సాక్షి,నారాయణపేట, ఆగస్టు 15 :** 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఘనంగా జాతీయ పతాక ఆవిష్కరణ మక్తల్ నియోజకవర్గంలో ని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం మక్తల్ నియోజకవర్గంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నేడు 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని శు క్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక, డైరీ అభివృద్ధి, క్రీడలు, యువజన సేవలు మరియు మత్స్య శాఖ మంత్రి డా. వాకిటి శ్రీహరి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగా మనం స్వేచ్ఛాయుత భారతదేశంలో జీవించ గలుగు తున్నాం. వారి సేవలను ఎప్పటికీ మరిచి పోకూడదు," అని తెలిపారు.అలాగే, రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం, సమగ్రాభివృద్ధి, సమానత్వ లక్ష్యాలతో కృషి చేస్తుందని, రైతులు, యువత, మహిళలు తదితర అన్ని వర్గాల అభ్యున్నతికి పలు సంక్షేమ పథకాలను



అమలు చేస్తున్నదని వివరించారు. జాతీయ పతాకం కింద మనమంతా ఐక్యంగా ఉన్నామనే సందేశాన్ని గుండెల్లోనూ, చర్యల్లోనూ నిలుపుకోవాలి. దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరి పాత్ర అమూల్యం," అని మంత్రి గారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, విద్యార్థులు, మరియు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

# పేట ఎస్పీ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ



**నేటి సాక్షి,నారాయణపేట, ఆగస్టు 15 :** నారాయణపేట జిల్లా పోలీస్ కార్యాలయంలో శుక్రవారం ఉదయం 08:15 గంటలకు ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ గారు జాతీయ జెండాను ఆవిష్కరించారు. 79 వ స్వాతంత్ర దినోత్సవం ను పురస్కరించుకుని నారాయణపేట జిల్లా ప్రజలకు, మరియు జిల్లా పోలీస్ అధికారులకు, సిబ్బందికి ఎస్పీ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపినారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... నాడు ఎందరో త్యాగధనుల పలితం, నేడు దేశ ప్రజలంతా స్వేచ్ఛ వాయ-ువులు పిలుస్తూ స్వతంత్ర దినోత్సవం జరుపుకుంటున్నామని కావున వారిని ఎప్పుడూ మనం స్మరిస్తూ వారి త్యాగ ఫలం ద్వారా మనం ఎంతో స్వేచ్ఛగా, స్వతంత్రంగా జీవిస్తున్నాం అని వారి ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని తమ వంతు బాధ్యతగా దేశ సేవ కొరకు పాటుపడాలని ఎస్పీ తెలిపారు. జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది అందరు బాగా పని చేస్తున్నారని, అదే ఉత్సాహంతో మరింత బాగా పనిచేసి జిల్లా పోలీసు శాఖ కు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. తెలంగాణ పోలీసులు దేశంలోనే అత్యంత ఆధునిక సాంకేతికతను ఉ పయోగిస్తున్న పోలీసు వ్యవస్థ గా మంచి గుర్తింపు ఉంది దానికి అనుగుణంగా ప్రతి ఒక్కరు సాంకేతికతను అలవర్చుకోవాలని తెలిపారు. ప్రతి ఉద్యోగి బాధ్యత తో సక్రమంగా విధులు నిర్వర్తించి ప్రజల ఆదరాభిమానాలు పొందాలని సూచించారు. ప్రజల్లో పోలీసులు మమేకమై విధులు నిర్వర్తించి ప్రజలకు మంచి సేవలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి రియాజ్ హుల్ హక్, డీఎస్పీ ఎన్ లింగయ్య, సీఐ శివశంకర్, రామ్ లాల్, రాజేందర్ రెడ్డి, సైదులు, నరసింహ, లు, డిపిఓ స్టాఫ్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భూములు కోల్పోతున్న రైతులకు న్యాయం చేయాలి

- కానుకుర్తి రైతులకు సంఘీభావం తెలిపిన భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ రాజ్ కుమార్ రెడ్డి

**నేటి సాక్షి,నారాయణపేట, ఆగస్టు 15 :** నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పథకం కింద భూములు కోల్పోతున్న రైతులకు సరైన న్యాయం చేయాలని భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కే రాజ్ కుమార్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు.నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పథకం కింద భూములు కోల్పోతున్న నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలం కానుకుర్తి గ్రామంలో రైతులు చేపడుతున్న రిలే నిరాహారదీక్షలు శుక్రవారం 9వ రోజుకు చేరాయి. రైతులు చేపడుతున్న దీక్షలకు ఫౌండేషన్ సభ్యులు, గ్రామస్థులతో కలిసి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోరారు. నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పథకం కింద భూములు కోల్పోతున్న కానుకుర్తి రైతులకు సరైన నష్టపరిహారాన్ని చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. రైతులకు నష్టపరిహారం చెల్లించే విషయమై సీఎం రేవంత్ రెడ్డిని కలిసి కోరుతామని తెలిపారు. దీక్షలో గ్రామ రైతులు, ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న, బాలాజీ, మధుసూదన్



రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రాఘవేందర్ గౌడ్, సల్ల వెంకటేష్, శివరాజ్, వెంకటరావు, రాజప్ప, నర్సింహనాయుడు, అశోక్, ఎం.సంతోష్, నందుకుమార్, నర్సింహ, శ్రీనివాస్, జేకే.అనిల్, నాగురావు, చామకూర నగేష్, వాచ్యానాయక్, బాలునాయక్, మోహన్ నాయక్, చందు నాయక్, లక్ష్మణ్ నాయక్, గణేష్ నాయక్, రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ప్రగతి బాటలో అందరం కలిసికట్టుగా నడవాలి



- తెలంగాణ రైసింగ్ 2047 విజన్' తో అభివృద్ధి దిశగా ముందుకు సాగుతున్న ప్రభుత్వం
- నారాయణపేట జిల్లా సర్వతోముఖాభివృద్ధికి అందరం కంకణబద్ధులం కావాలి.
- ప్రగతి బాటలో అందరం కలిసికట్టుగా నడవాలి మంత్రి పిలుపు

**నేటి సాక్షి,నారాయణపేట, ఆగస్టు 15 :**నారాయణపేట జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రివర్యులు డా. వాకిటి శ్రీహరి గారు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, గౌరవ వందనం స్వీకరించారు. కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు పర్ణిక రెడ్డి గారు,జిల్లా కలెక్టర్ గారు, జిల్లా పోలీసు అధికారి గారు, పాల్గొన్నారు.మంత్రివర్యులు ఈ సందర్భంగా ప్రసంగిస్తూ భారత స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన అమర వీరులకు ఘన నివాళులు అర్పిస్తున్నాను.తెలంగాణ రాష్ట్రాన్ని భారతదేశంలోనే కాకుండా, ప్రపంచ స్థాయిలో అగ్రస్థానంలో నిలిపేందుకు గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం 'తెలంగాణ రైసింగ్ 2047 విజన్' ఆధారంగా అభివృద్ధి పథంలో దృఢంగా ముందుకు సాగుతోంది.ఈ విజన్‌లో పేదల సంక్షేమం, సమగ్ర ప్రజా పాలసీలు, ప్రపంచ స్థాయి మౌలిక వసతుల అభివృద్ధి, పారదర్శక సుపరిపాలన ం ఈ నాలుగు ప్రధాన లక్ష్యాలకు ప్రాధాన్యం ఇవ్వబడింది.ఈ లక్ష్యాల సాధనకు వెల్ఫేర్ అండ్ సోషల్ జస్టిస్ పాలసీ, గ్రీన్ ఎనర్జీ పాలసీ, ఇన్ఫ్రా ఇండస్ట్రియల్ పాలసీ, టూరిజం పాలసీ వంటి ముఖ్య విధానాలను ప్రభుత్వం ఇప్పటికే సిద్ధం చేసింది.ఈ విజన్ డాక్యుమెంట్ భవిష్యత్తులో తెలంగాణ రూపురేఖలను సమూలంగా మార్చబోతుంది." ఆడబిడ్డల సాధికారత, రైతులకు రు-ణమాఫీ, నిరుపేదలకు సన్నబియ్యం, ఎస్సీ వర్గీకరణ ద్వారా సామాజిక న్యాయం, యువతకు ఉపాధి అవకాశాలు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, హైదరాబాద్‌కు అంతర్జాతీయ హంగులు ం ఇవన్నీ ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపడుతున్న కీలక కార్యక్రమాలు.నారాయణపేట జిల్లా సర్వతోముఖాభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కంకణబద్ధులం కావాలి.అభివృద్ధి కొనసాగడానికి శాంతి భద్రతలు అత్యంత అవసరం. ఈ బాధ్యతను సమర్థంగా నిర్వర్తిస్తున్న జిల్లా పోలీసు యంత్రాంగానికి ప్రత్యేక అభినందనలు.జిల్లా అభివృద్ధికి కృషి చేస్తున్న తెలంగాణ ఉద్యమకారులు, ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, పాత్రికేయులు, మరియు ప్రజలందరికీ నా హృద యపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను."రాష్ట్ర సాధన కోసం ప్రాణాలర్పించిన అమరులకు ఘన నివాళులు అర్పించారు.చివరిగా మంత్రివర్యులు "జిల్లా ప్రగతికి అందరం పునరంకితమై, రాష్ట్రాన్ని కొత్త శిఖరాలకు తీసుకెళ్దాం" అంటూ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,వివిధ శాఖల అధికారులు, పాత్రికేయులు మరియు జిల్లా ప్రజలు పాల్గొన్నారు.

# నూతన తహసీల్దార్ కి శు భాకాంక్షలు తెలిపిన ..

## మద్దునూర్ గ్రామస్థులు



**నేటి సాక్షి, జగిత్యాల ప్రతినిధి:( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** జగిత్యాల జిల్లా బుగ్గారం మండల నూతన తహసీల్దార్ పదవీ బాధ్యతలు చేపట్టిన లకావత్ తిరుపతి నాయక్ ను శు క్రవారం రోజున మద్దునూర్ గ్రామస్థులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో నిర్వహించబడిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మద్దునూర్ గ్రామస్థులు సంద్రుగు సత్తయ్య, మేసు లక్ష్మణ్ యం.డి. రహ్మత్ ఖాన్ చుక్కల సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు చిన్నచింతకుంటకు ఎంపీ రాక



**నేటి సాక్షి, దేవరకద్ర ఆగస్టు 15 :** మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ పరిధిలోని చిన్నచింతకుంట మండల కేంద్రానికి శనివారం బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు, మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే.అరుణమ్మ వస్తున్నట్లు బిజెపి దేవరకద్ర నియోజకవర్గ ఇన్చార్జి కొండా ప్రశాంత్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఉదయం 9:30 గంటలకు పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమంలో ఎంపీ పాల్గొంటారన్నారు. అలాగే ఈ కార్యక్రమానికి పార్లమెంట్ కన్వీనర్ డోకూర్ పవన్ కుమార్ రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి లు కూడా హాజరవుతారన్నారు. కావున ఈ కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర, జిల్లా, మండల పదాధికారులు, సీనియర్ నాయకులు, బిజెపి కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కొండ ప్రశాంత్ రెడ్డి కోరారు.

# బస్వాయిపల్లిలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు




**నేటి సాక్షి, దేవరకద్ర ఆగస్టు 15 :** మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం పరిధిలోని దేవరకద్ర మండలం బస్వాయిపల్లి లో శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ స్పెషల్ ఆఫీసర్ లక్ష్మి నర్సిములు, గ్రామ పంచాయతీ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన బస్వాయిపల్లి ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను గుర్తు చేస్తూ, నేటి తరాల బాధ్యతపై ప్రసంగించారు. ప్రతి ఒక్కరూ దేశభక్తితో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నేతలు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, యువకులు,పాఠశాల విద్యార్థులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్స్, ఆశా కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**నేటి సాక్షి,కోరుట్ల టౌన్ (గణేష్ గొల్లపల్లి) :** కోరుట్ల పట్టణంలోని కాలేజ్ గ్రౌండ్ దగ్గర గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యార్థిని, విద్యార్థులు వివిధ రకాల ఆకర్షణీయమైన వేషధారణలతో ఈ వేడుకలో పాల్గొన్నారు. ఆకట్టుకునే ప్రదర్శనలతో, ఉపన్యాసాలతో, దేశభక్తి పాటలతో అలరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నల్ల భూమయ్య, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే




**నేటి సాక్షి, దేవరకద్ర ఆగస్టు 15 :** మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల లోని బాబి స్ట్రీట్ లో శుక్రవారం జరిగిన 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ పాల్గొన్నారు. జడ్చర్ల కేంద్రంలోని బాబీ వాడలో ఈ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్ ముఖ్య అతిథిగా హాజరై జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్ దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన వీర సమరయోధుల త్యాగాలను, వారి అసమాన ధైర్య సాహసాలను, దేశభక్తిని స్మరించుకుంటూ నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య చరిత్ర, మహోన్నత సాంప్రదాయాలను వివరిస్తూ, దేశభక్తి ఉపన్యాసాలతో యువతను ఉత్తేజపరిచారు. దేశం పట్ల కర్తవ్యాన్ని, బాధ్యతను గుర్తుచేస్తూ, భవిష్యత్తు తరాలకు స్ఫూర్తినిచ్చేలా ప్రసంగం నిర్వహించారు. అనంతరం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో భాగంగా అందరికీ స్వీట్లు పంచిపెట్టారు. స్థానిక కళాకారులచే వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పెద్దలు, విద్యార్థులు, అధిక సంఖ్యలో హాజరయ్యారు.

# ఘనంగా చిట్టెం నర్సిరెడ్డి, చిట్టెం వెంకటేశ్వర్ రెడ్డిల వర్ధంతి

**విగ్రహానికి పూలమాలలు వేసిన మహబూబ్నగర్ ఎంపీ డీకే అరుణమ్మ**



**నేటి సాక్షి, నారాయణపేట:** జిల్లాలోని ధన్వాడ మండల కేంద్రంలో చిట్టెం నర్సిరెడ్డి మరియు చిట్టెం వెంకటేశ్వర్ రెడ్డి గార్ల వర్ధంతి పురస్కరించుకుని ధన్వాడ మండల కేంద్రంలో వారి యొక్క ఘాట్ లకు పుష్పాంజలి ఘటిస్తున్న నారాయణ పేట్ ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి, టీపీసీసీ కార్యదర్శి చిట్టెం అభిజయ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి గారు మాజీ డీసీసీ అధ్యక్షులు శివకుమార్ రెడ్డి, పేట కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఎస్.సూర్య మోహన్ రెడ్డి,ధన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కావలి నరహరి, మరికల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వీరన్న, యూత్ అధ్యక్షులు కాటికొండ ఆంజనేయులు, మరికల్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు హరీష్ కుమార్, నాయకులు రామకృష్ణారెడ్డి చెన్నయ్య, గోవర్ధన్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వాసవి మాత పల్లకి సేవ



**నేటి సాక్షి, దేవరకద్ర ఆగస్టు 15 :** మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో కొలువుదిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో శుక్రవారం అమ్మవారి పల్లకి సేవ పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. దేవాలయంలో ప్రతి శుక్రవారం అమ్మవారి పల్లకి సేవ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో,సాంప్రదాయ రీతిలో ఘనంగా నిర్వహిస్తారు. అందులో భాగంగానే ఈ పవిత్ర పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు శ్రావణమాసం 4 వ శుక్రవారం 5 వ టీం శ్రీ అల్లంపల్లి ఉమా టీం ఆధ్వర్యంలో ఉదయం 8:30 గంటలకు వారి టీం ఆధ్వర్యంలో అమ్మవారికి అభిషేకం కార్యక్రమం నిర్వహించారు. రాత్రి 7 గంటలకు అమ్మవారి శ్రీ చక్రాలకు కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. 7:30గంటలకు లలితా సహస్రనామ పారాయణ కార్యక్రమం కూడా నిర్వహించారు. 8:30 గంటలకు అమ్మవారి పల్లకి సేవ కార్యక్రమం నిర్వహించారు. 9 గంటలకు తదుపరి అమ్మవారికి మహా మంగళ హారతి కార్యక్రమం నిర్వహించిన అనంతరం తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. తదుపరి అల్లంపల్లి ఉమా వారి టీం ఆధ్వర్యంలో అల్పాహారం టిఫిన్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ పూజ కార్యక్రమంలో దేవస్థానం ఆలయ కమిటీ అధ్యక్షుడు కల్వ కన్నయ్య శెట్టి,జిల్లా మహిళా సంఘం అధ్యక్షురాల గుద్దేటి మంజుల రాణి,జిల్లా విశ్వహిందూ పరిషత్ (మాజీ )అధ్యక్షులు గుద్దేటి చంద్రయ్య, యువజన సంఘం నాయకుడు దోమ హరికాంత్ లతో ఆటో స్థానిక ఆర్యవైశ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జగిత్యాల జిల్లాలో..అభివృద్ధి-సంక్షేమానికి రూపురేఖలు

- రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్
- 70 ఏళ్ల పిడిఎస్ స్ఫూర్తితో సన్నబియ్యం
- రుణమాఫీ, రైతుభరోసా,
- ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత విద్యుత్
- జిల్లాలో విస్తృత కార్యక్రమాల అమలు






**నేటి సాక్షి - జగిత్యాల (రాధారపు నర్సయ్య) :** స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జగిత్యాల జిల్లా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు వివరాలను రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జిల్లా ప్రజల ముందుంచారు. గాంధీజీ, నెహ్రూ స్ఫూర్తితో దేశం పేదరికం, అసమానతలపై పోరాటం సాగించిందని, ఆ దారిలోనే ప్రజా ప్రభుత్వం పేదల ఆహార భద్రత, రైతుల సంక్షేమం, మహిళా సాధికారత, విద్యా, వైద్య రంగాల అభివృద్ధి, భూ సమస్యల పరిష్కారం వంటి పలు రంగాలలో చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకువెళ్తోందని ఆయన పేర్కొన్నారు.

**మంత్రి అడ్లూరి చెప్పిన వివరాల ప్రకారం..**

పౌరసరఫరాలు:జగిత్యాల జిల్లాలో 37,943 కొత్త రేషన్ కార్డులు, 72,459 సభ్యుల చేర్పుబీ 3,18,732 కార్డులకు నెలకు 5,986 టన్నుల సన్నబియ్యం పంపిణీ.వ్యవసాయం: 80,515 మంది రైతులకు ₹721.74 కోట్లు రుణమాఫీబీ రైతుభరోసా కింద 2,25,406 మందికి ₹243.32 కోట్లుబీ 428 కొనుగోలు కేంద్రాల ద్వారా 4.63 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు, ₹1,086 కోట్లు రైతులకు చెల్లింపు.మహిళా సాధికారత: ఇందిరా మహిళా శక్తి ద్వారా 461 యూనిట్లకు ₹10.21 కోట్లుబీ మహాలక్ష్మి పథకం ద్వారా 5.01 కోట్లు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం %-₹%257.63 కోట్ల లబ్ధి.వసతి:జగిత్యాల జిల్లాలో 10,659 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు, 5,667 ఇళ్ల పనులు ప్రారంభం.భూ భారతి:25,672 దరఖాస్తులు స్వీకరణ, 1,472 సమస్యల పరిష్కారం.ఉపాధి, సంక్షేమం:1,67,154 జాబ్ కార్డులుబీ 11.12 లక్షల పని దినాలు %- ₹%32.19 కోట్లు చెల్లింపుబీ ఆసరా కింద 2,22,070 మందికి నెలకు ₹49.14 కోట్లు.విద్య: జగిత్యాల జిల్లాకు రాష్ట్రంలో 4వ ర్యాంక్బీ 744 పాఠశాలల్లో 52,000 విద్యార్థులకు మధ్యాహ్న భోజనం.వైద్యం:ఆరోగ్య శ్రీ ద్వారా జనవరి 2025 నుండి ₹46.20 కోట్ల చికిత్సలు ఉచితంబీ 1,419 కాన్పులు ప్రభుత్వ ఆసుపత్రులలో సామాజిక సంక్షేమం: ఎస్సీ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, ఫీజు రియంబర్స్‌మెంట్బీ స్టడీ సర్కిల్ ద్వారా ఉద్యోగాలుబీ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూళ్లలో 1,850 మంది ప్రవేశాలు.పర్యావరణం: 37.44 లక్షల మొక్కల నాటకం పూర్తిబీ 42.67 లక్షల మొక్కల పెంపకం.జగిత్యాల జిల్లా అభివృద్ధికి సహకరిస్తున్న ప్రజా ప్రతినిధులు, అధికారులు, సిబ్బంది, స్వచ్ఛంధ సంస్థలు, పాత్రికేయులు, ప్రజలకు మంత్రి ధన్యవాదాలు తెలిపారు.”ప్రజా ప్రభుత్వం సంకల్పం %-% ప్రజల ఆత్మగౌరవం” అని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ నినదించారు.

# వైభవంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు





- జగిత్యాల పరేడ్ మైదానంలో జాతీయ పతాకావిష్కరణ
- మంత్రి అడ్లూరి ప్రజలకు జిల్లా ప్రగతి నివేదిక

**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** జగిత్యాల జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించి, పుర ప్రముఖులు, అధికారులు, ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి జిల్లా ప్రగతి నివేదికను ప్రజల ముందుంచి, ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై వివరించారు. ఉత్తమ సేవలు అందించిన అధికారులు, సిబ్బందికి ప్రశంసాపత్రాలు అందజేశారు. వివిధ శాఖలు ఏర్పాటు చేసిన ప్రగతి స్టాల్స్‌ను పరిశీలించి, వాటి కార్యకలాపాలపై సమాచారం తెలుసు కున్నారు.స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరించాయి. పాఠశాల విద్యార్థులు, విద్యార్థినులు దేశభక్తి నింపే పాటలు, నృత్యాలు ప్రదర్శించి మన్ననలు పొందారు. ముఖ్య అతిథి మంత్రి అడ్లూరి, జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్, ఎస్పీ అశోక్ కుమార్ చిన్నారులను అభినం దించారు. ఈ వేడుకల్లో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, అదనపు కలెక్టర్ బి.ఎస్. లత, స్థానిక ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, స్వాతంత్ర్య సమరయోధులు, ప్రజలు, విద్యార్థులు భారీగా పాల్గొన్నారు.

# అభివృద్ధి పథంలో అంకితభావంతో ముందుకు సాగాలి

**కలెక్టర్ సత్య ప్రసాద్**



**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంలో ప్రతి ఒక్కరూ దేశభక్తిని హృదయంలో నిలుపుకుని, అభివృద్ధి పథంలో అంకితభావంతో ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఉదయం ఆయన తన క్యాంప్ ఆఫీస్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జిల్లా పరిషత్ కార్యాలయంలో జెడ్పి స్పెషల్ ఆఫీసర్ హోదాలో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి గౌరవ వందనం స్వీకరించారు. తరువాత సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమంలో కూడా పోలీసుల గౌరవ వందనం స్వీకరించి, జాతీయ పతాకాన్ని ఎగుర వేశారు. స్వాతంత్ర్య స్ఫూర్తితో ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగ ఫలితమే మన ఈ రోజు స్వేచ్ఛాయుత జీవనం అని, వారి స్ఫూర్తితోనే జిల్లాలో అభివృద్ధి, సంక్షేమ కార్య క్రమాలను మరింత వేగంగా అమలు చేయాలని ప్రభుత్వ యంత్రాంగం కృషి చేస్తోందని చెప్పారు. ప్రజల భాగస్వామ్యంతోనే సమగ్రాభివృద్ధి సాధ్యమవుతుందని, ప్రతి ఒక్కరూ తమ వంతు పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ బి.ఎస్. లత, జెడ్పి సిఈఓ గౌతమ్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమం దేశభక్తి నినాదాలతో ముగిసింది.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శనివారం
16 ఆగస్టు 2025


# దేశసేవకు పునరంకితం కావాలి

## జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

- జిల్లా పోలీస్ కార్యాలయంలో అంగరంగ వైభవంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** జగిత్యాల జిల్లా పోలీస్ కార్యాలయంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించి, గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం స్వాతంత్ర సమరయోధులను స్మరించుకుంటూ దేశ ప్రజలకు, అధికారులకు, పోలీస్ సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు.

### దేశసేవే పరమావధి..

ప్రతి ఒక్కరూ తమ తమ కర్తవ్యాల్లో సమర్పణ భావనతో ముందుకు సాగాలని ఎస్పీ పిలుపునిచ్చారు. భారత స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహానుభావుల త్యాగాలు మనందరికీ నిత్య స్ఫూర్తి కావాలని, వారి బాటలోనే సమాజ శాంతి, జాతి సమగ్రత కోసం కృషి చేయాలని సూచించారు.

### ప్రత్యేక ఆకర్షణగా పోలీస్ స్టాల్, డాగ్ స్క్వాడ్ ప్రదర్శన



పరేడ్ మైదానంలో పోలీస్ శాఖ ఏర్పాటు చేసిన స్టాల్, డాగ్ స్క్వాడ్ ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ స్టాల్‌లో శాంతి భద్రతల పరిరక్షణ కోసం ఉపయోగించే ఆధునిక పరికరాలు, సైబర్ క్రైమ్ నిరోధక చర్యలు, షీ టీమ్స్ పనితీరు, ఫింగర్ ప్రింట్ విభాగం, బాంబ్ డిస్పోసల్ టీమ్ సామాగ్రి, ఆయుధాల గ్యాలరీ తదితర అంశాలను ప్రజలకు పరిచయం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ డీఎస్పీ వెంకటరమణ, సైబర్ క్రైమ్ డీఎస్పీ వెంకటరమణ, మెట్పల్లి డీఎస్పీ రాములు, డీసీఆర్‌బీ, ఐటీ కోర్, ఫింగర్ ప్రింట్స్ ఇన్‌స్పెక్టర్లు శ్రీనివాస్, ఆరిఫ్ అలీ ఖాన్, రఫిక్ ఖాన్, శ్రీధర్, రిజర్వు ఇన్‌స్పెక్టర్లు కిరణ్ కుమార్, వేణు, సైదులు, రిజర్వు సబ్ ఇన్‌స్పెక్టర్లు, డిపిఓ కార్యాలయ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్పీ చేతులమీదుగా రాష్ట్ర పోలీస్ పతకాలు



- జగిత్యాల ఎస్పీ చేతులమీదుగా 25 మందికి రాష్ట్ర పోలీస్ పతకాలు
- విధినిర్వహణలో ప్రతిభ..తోటి సిబ్బందికి ఆదర్శంగా నిలవాలని పిలుపు

**నేటి సాక్షి - జగిత్యాల" ( రాధారపు నర్సయ్య ) :** పోలీస్ శాఖలో విశేషమైన సేవలందించిన వారికి ప్రభుత్వం అందించే అత్యంత ప్రతిష్ఠాత్మకమైన రాష్ట్ర పోలీస్ పతకాలను శుక్రవారం జగిత్యాలలో ఘనంగా అందజేశారు. జిల్లా పోలీస్ అధికారి అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మొత్తం 25 మంది పోలీస్ అధికారులు, సిబ్బంది ఈ గౌరవాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ %-% “విధి నిర్వర్తనలో కష్టపడి పనిచేసే వారికి గుర్తింపు దానంతటదే వస్తుంది. అదే మన స్ఫూర్తి కావాలి. రాబోయే రోజుల్లో మరింత ఉత్తమ ప్రతిభ కనబరుస్తూ, తోటి సిబ్బందికి ఆదర్శంగా నిలవాలి” అని పిలుపునిచ్చారు. పతకం పొందిన ప్రతి ఒక్కరూ శాఖ ప్రతిష్ఠను పెంచేలా సేవలందించాలని ఆయన సూచించారు.

### పతకాలు అందుకున్న అధికారులు వీరే

**సేవా పతకం :** 1. బి. రాములు %-% హెచ్‌సి-136, సారంగపూర్ 2. ఈ. ఉపేందర్ రాజు %-% హెచ్‌సి-679, డీఎస్బీ జగిత్యాల 3. అహ్మద్ మోయినుద్దీన్ %-% హెచ్‌సి-3361, సారంగపూర్ 4. మొ. నసీముద్దీన్ %-% ఏఆర్హెచ్‌సి-2880, డీఏఆర్ జగిత్యాల 5. ఏ. శంకరయ్య %-% హెచ్‌సి-2367, డీఎస్బీ జగిత్యాల 6. సయ్యద్ తఖీయుద్దీన్ ఏఆర్ఎస్ఐ-2732, డీఏఆర్ జగిత్యాల 7. వై. పోచయ్య %-% ఏఆర్హెచ్‌సి-2718, డీఏఆర్ జగిత్యాల 8. బి. మోహన్‌లాల్ %-% ఏఆర్హెచ్‌సి-2817, డీఏఆర్ జగిత్యాల 9. మొ. జమీల్ అహ్మద్ %-% ఏఎస్ఐ-771, మెట్‌పల్లి 10. జి. నర్సింహారెడ్డి %-% ఏఎస్ఐ-1929, మెట్‌పల్లి 11. ఎస్. బిక్షపతి %-% ఏఎస్ఐ-1915, కథలాపూర్ 12. ఎం. సత్తయ్య %-% ఏఎస్ఐ-2249, కోరుట్ల 13. ఎస్. శ్రీనివాస్ %-% ఏఆర్ఎస్ఐ-7398, డీఏఆర్ జగిత్యాల 14. ఎం. మల్లారెడ్డి %-% హెచ్‌సి-1996, మల్లియాల్ 15. ఎ. నీల నాయక్ %-% హెచ్‌సి-2380, కథలాపూర్ 16. డి. శ్రీనివాస్ %-% హెచ్‌సి-412, కథలాపూర్ 17. జి. రవి %-% హెచ్‌సి-2350, మల్లియాల్ 18. మొ. ఇలియాస్ అహ్మద్ %-% హెచ్‌సి-1702, మేడిపల్లి 19. ఎస్. నాగన్న %-% ఏఆర్హెచ్‌సి-2815, డీఏఆర్ జగిత్యాల 20. జి. మల్లారెడ్డి %-% ఏఆర్హెచ్‌సి-306, డీఏఆర్ జగిత్యాల 21. కె. రాజమౌళి %-% హెచ్‌సి-359, గోలపల్లి 22. ఎస్. తనోబా %-% హెచ్‌సి-2325, ఇబ్రహీంపట్నం 23. బి. ప్రకాష్ %-% హెచ్‌సి-2470, మెట్‌పల్లి

### ఉత్తమ సేవా పతకం

1. ఎం. రామస్వామి %-% ఏఆర్ఎస్ఐ-7267, డీఏఆర్ జగిత్యాల 2. ఎ. శ్రీనివాస్ %-% హెచ్‌సి-2207, మేడిపల్లి

# నేడు మన్యంకొండలో కృష్ణాష్టమి వేడుకలు

- ప్రారంభమైన 24 గంటల అఖండ భజన
- రాత్రికి ఉట్ల కార్యక్రమం



**నేటి సాక్షి, దేవరకద్ర ఆగస్టు 15 :** మహబూబ్ నగర్ జిల్లాలోని ప్రధాన ఆలయాలలో ఒకటైన మన్యంకొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో శనివారం శ్రీ కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించనున్నారు. దీనికిగాను నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ప్రతి ఏడాది దేవస్థానంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగానే ఈ ఏడాది కూడా కృష్ణాష్టమి వేడుకలకు దేవస్థానం అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ వేడుకలను పురస్కరించుకొని దేవాలయంలో శుక్రవారం 24 గంటల అఖండ భజన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అక్కడ భజన కార్యక్రమంలో ఓబులాయపల్లి మరియు కోటకద్ర గ్రామ భజన బృందం సభ్యులు పాల్గొంటున్నారు. అలాగే కృష్ణాష్టమి వేడుకలు పురస్కరించుకొని శనివారం రాత్రి దేవాలయం ఆవరణలో ఉట్ల మహోత్సవాన్ని కూడా నిర్వహించనున్నారు. దీనికిగాను కూడా దేవస్థానంలో అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. దేవాలయంలో అఖండ భజన ప్రారంభోత్సవ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్, వంశపారంపర్య ధర్మకర్త అళహరి మధుసూదన్ కుమార్, అళహరి రామకృష్ణ, ఈఓ శ్రీనివాసరాజు, ప్రధాన పూజారులు రాజేష్, నరసింహయ్య, పాలకమండలి సభ్యులు, పర్యవేక్షకుడు నిత్యానంద చారి, దేవస్థానం సిబ్బంది, పురోహితులు, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీకాంత్ చారి 39 వ జన్మదిన వేడుకలు



**నేటి సాక్షి, జగిత్యాల ప్రతినిధి: ( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** గొల్లపల్లి పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో శ్రీకాంత్ చారికి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు తెలంగాణ రాష్ట్ర సాధనలో మలిదశ ఉద్యమంలో తొలి అమరుడు అయినటువంటి శ్రీకాంత్ చారికి పూలమాలలు వేసి కేకు కట్ చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పోలుకల రాజ గణేష్ దేవరకొండ కర్ణాకర్ మండల అధ్యక్షులు బలభక్తుల కిషన్, శ్రీ కోటి భూమయ్య ఎదులాపురం భాస్కరాచారి లక్ష్మణ చారి తాడూరి సత్యనారాయణ శ్యాంసుందర్ చారి జనార్ధన్ చారి మరియు పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులు, మండల విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బీమా సంతోష్ వైస్ ప్రెసిడెంట్ రాజిరెడ్డి మాజీ సర్పంచ్ నిశాంత్ రెడ్డి మారం శేఖర్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు ముస్కు కరుణాకర్ రెడ్డి ముస్కు లింగారెడ్డి నల్ల శామ్ విక్రమ్ గౌతమ్ కట్ట మహేష్ నేరెల్ల మహేష్ విర్వస్వామి గంగాధర్ రత్నం మరియు పట్టణ విశ్వబ్రాహ్మణ యువజన సంఘం సభ్యులు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది

# కళ్యాణ లక్ష్మి చెక్కులతోపాటు తులం బంగారం కూడా ఇవ్వాలి

## ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి



**నేటి సాక్షి హుజూరాబాద్ :** కల్యాణ లక్ష్మీ చెక్కులతో పాటు తులం బంగారం కూడా వెంటనే ఇవ్వాలని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం హుజురాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడారు. కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పేద కుటుంబాల పెళ్లిళ్ల కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం చాలామంది జీవితాల్లో ఆసరా అయిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీల్లో భాగంగా కళ్యాణ లక్ష్మి పేరిట లక్ష రూపాయల తో పాటు తులం బంగారం ఇస్తామని చెప్పినప్పటికీ ప్రభుత్వము వచ్చిన తర్వాత వేల పెళ్లిళ్లు జరిగాయని వారందరికీ తులం బంగారం ఎప్పుడు ఇస్తారు చెప్పాలన్నారు. అనంతరం కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను అర్హులందరికీ పంపిణీ చేశారు. హుజురాబాద్ నియోజకవర్గం లో వీణావంక జమ్మికుంట ఐదు మొత్తం 13,01508 రూపాయల విలువ గల కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. అలాగే నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన 15,91,500 రూపాయల విలువ గల 63 చెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంల బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో విశ్వహిందూ పరిషత్



**నేటి సాక్షి, జగిత్యాల ప్రతినిధి:( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రం లో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ వద్ద 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో విశ్వహిందూ పరిషత్ గొల్లపల్లి మండల అధ్యక్షులు కుంభర్కర్ అరుణ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. స్వాతంత్ర్య సమరయోధులును స్మరించుకుని, వారి బాటలో నడవాలని వారు ప్రతినబూనారు. అందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో గొ రక్షక్ జిల్లా అధ్యక్షులు ఆడెపు నరేష్. మండల ప్రధాన ఆవుల వెంకటేష్. ప్రకాండక ప్రముఖ్ సాతల్ల లక్ష్మణ్. అంకం సతీష్. అవుల చందు. అజయ్. మని చరణ్. తదితరులు పాల్గొన్నారు

# మన్యంకొండలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**నేటి సాక్షి, దేవరకద్ర ఆగస్టు 15 :** మహబూబ్ నగర్ జిల్లా మన్యంకొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో శుక్రవారం 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ ఆవరణలో జెండావిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్, వంశపారంపర్య ధర్మకర్త అళహరి మధుసూదన్ కుమార్, అళహరి రామకృష్ణ,ఈఓ శ్రీనివాసరాజు, ప్రధాన పూజారులు రాజేశ్, నరసింహయ్య, పాలకమండలి సభ్యులు, పర్యవేక్షకుడు నిత్యానంద చారి, దేవస్థానం సిబ్బంది, పురోహితులు తదితరులు పాల్గొన్నారు

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# దేవరకద్రలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**నేటి సాక్షి, దేవరకద్ర ఆగస్టు 15 :** మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం కేంద్రంలో శుక్రవారం 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల వద్ద జెండా ఆవిష్కరణ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో ఆయా శాఖల అధికారులతో పాటు ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మరికల్లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**నేటి సాక్షి నారాయణపేట, ఆగస్టు 15 :** పేట జిల్లాలోని మరికల్,ధన్వాడ, 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ప్రజలు విద్యార్థులు యువకులు ఘనంగా జెండా పండుగలని నిర్వహించారు. మరికల్ మండల తాసిల్దార్ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఎగరవేశారు. మరికల్ సీఐ కార్యాలయం వద్ద సీఐ రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎగరవేశారు. మరికల్ ఎస్సై కార్యాలయం వద్ద ఎస్సై రాములు ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగరవేశారు. మరికల్ వాణిజ్య సంఘం కార్యాలయం వద్ద సంఘం సభ్యుల ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగరవేశారు. ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల వద్ద ఆయా యజమానులు జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్. సూర్య మోహన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వీరన్న, యూత్ అధ్యక్షులు కాటికొండ ఆంజనేయులు, హరీష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు

# ఉత్తమ ఉద్యోగినిగా జూనియర్ అసిస్టెంట్



**నేటి సాక్షి, రాయికల్ :** జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఖిలాగడ్డ ఆవరణలో జరిపిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లోరాయికల్ మున్సిపల్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న జూనియర్ అసిస్టెంట్ ఎస్. సుష్మ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమెను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ రాయికల్ మున్సిపల్ కార్యాలయ సిబ్బంది అభినందించారు.

# విశిష్ట సేవలకు ప్రశంసా పత్రం



**నేటి సాక్షి, రాయికల్ :** రాయికల్ మండలం ఓడ్డేలింగాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఫార్మసీ ఆఫీసర్గా విధులు నిర్వర్తిస్తున్న దీపికా, అత్యుత్తమ సేవలు అందించినందుకు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మంత్రి అడ్లూరి లక్ష్మణకుమార్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్, కలెక్టర్ సత్యప్రసాద్, అదనపు కలెక్టర్ లత పాల్గొన్నారు. ఫార్మసీ ఆఫీసర్ దీపికకు డీఎం అండ్ హెచ్ఓ ప్రమోద్, ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీనివాస్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కస్తూరి సతీష్తో పాటు వైద్య సిబ్బంది అభినందనలు తెలిపారు.

# పాత్రికేయుల సంక్షేమమే మా ప్రభుత్వ లక్ష్యం

- కోరుట్లలో '4-ప్రెస్ క్లబ్' వద్ద మువ్వన్నెల రెపరెపలు
- జువ్వాడి నర్సింగ్ రావు ఆత్మీయ భరోసా



**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కోరుట్ల పట్టణంలో దేశభక్తి సందేశాలతో నిండిపోయింది. పట్టణంలోని టీయూడబ్ల్యూజె(ఐజెయు), ప్రెస్క్లబ్, మన ప్రెస్క్లబ్, మా ప్రెస్క్లబ్ ల వద్ద జాతీయ పతాకారోహణ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంఛార్జి జువ్వాడి నర్సింగ్ రావు ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా హాజరై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. పతాకం రెపరెపలాడుతుండగా, దేశభక్తి నినాదాలు మార-ంమోగి వాతావరణం ఉత్సాహభరితంగా మారింది.

## పాత్రికేయుల సంక్షేమానికై నా వంతు కృషి

ఆ తరువాత ఆయా ప్రెస్ క్లబ్ లో వద్ద.. జువ్వాడి నర్సింగ్ రావు మాట్లాడుతూ పాత్రికేయులు ప్రజాస్వామ్యానికి ప్రధాన ఆధారం అని, వారి సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ఇప్పటి వరకు ఇళ్లు, పొందిన జర్నలిస్టులతో పాటు ఇంకా అందని వారికి కూడా 'ఇందిరమ్మ' పథకం కింద గృహ స్థలాలు కానీ.. ఇళ్లు కానీ.. మంజూరు చేయించే ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. ప్రత్యేక ప్రెస్క్లబ్ భవనం కోరుట్లలో ఏర్పాటు చేసి, అందులో అన్ని సౌకర్యాలు కల్పించేలా కృషి చేస్తానని స్పష్టం చేశారు.'పాత్రికేయులు సమాజానికి కళ్లజోడులాంటివారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తెచ్చి, అధికారులను అప్రమత్తం చేయడం వారి కర్తవ్యమైతే వారి అభ్యున్నతి కోసం కృషి చేయడం ప్రజా ప్రతినిధుల బాధ్యత' అని జువ్వాడి నర్సింగ్ రావు పేర్కొన్నారు. పాత్రికేయుల సమస్యలు తనకు బాగా తెలుసని, వాటి పరిష్కారం కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ఆయన భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా స్థానిక పత్రికా సంఘాల ప్రతినిధులు, జర్నలిస్టులు, కాంగ్రెస్ నాయకులు, అభిమానులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు. జాతీయ పతాకం కింద సమైక్యతా సందేశం వినిపించగా, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. వేడుకల అనంతరం పాల్గొన్న వారందరికీ మిఠాయిలు పంచిపెట్టారు. ఈ ప్రెస్ క్లబ్ ల వద్దకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి నవీన్, కాంగ్రెస్ నేత జువ్వాడి కృష్ణారావు,రంగారావు, ముబీన్, గజం.శంకర్, ముక్కెర. చంద్రశేఖర్, రాంగోపాల్, లక్ష్మీ రాజం,పెడిమల్ల.రాజు, ఉరుమడ్ల.శ్రీనివాస్, కత్తిరాజ్. శంకర్, ఐజెయూ జిల్లా ఈసీ మెంబర్ నరేష్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ఉపాధ్యక్షులు వంగ.ప్రభాకర్ లతోపాటు అన్ని ప్రెస్ క్లబ్ ల సభ్యులు పాల్గొన్నారు.

# బాల నృత్య కళాకారిణికి దుబాయి వారధి సంఘం ఆర్థిక సత్కారం



**నేటి సాక్షి, రాయికల్:** రాయికల్ మండలం లోని రామాజీ పేట్ గ్రామానికి చెందిన బాల నృత్య కళాకారిణి బొమ్మకంటి అంజనశ్రీ నీ గ్రామానికి చెందిన దుబాయ్ వారధి సంఘం (యు.ఏ.ఈ) సభ్యులు,గ్రామ నాయకుల సమక్షంలో ఘనంగా ఆర్థిక సత్కారం చేశారు. ఈ సందర్భంగా మాజీ ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ పట్టుదల ఉంటే సాధించలేనిది ఏది లేదని, వికలాంగు రాలైనప్పటికి అంజన శ్రీ ఆత్మస్థైర్యం కోల్పోకుండా గ్రామ,మండల, జిల్లా స్థాయిలో రాణించి రాష్ట్ర, జాతీయ స్థాయిలో గ్రామ ఖ్యాతిని చాటుతున్న అంజన శ్రీ అందరికి ఆదర్శం అన్నారు. విద్యార్థులు, బాలికలు అంజన శ్రీ లాగా తాను ఎంచుకున్న కళలో రాణించి తల్లిదం డ్రులకు, ఉపాధ్యాయులకు, గ్రామానికి మంచి పేరు తీసుకు రావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కళాకారిణి అంజన దుబాయ్ వారధి సంఘం సభ్యులు,నాయకులు కలిసి అంజన శ్రీ నీ ఘనంగా శాలువాతో సత్కరించి రూ.10 వేలతో పాటు,జ్ఞాపిక, ప్రశంస పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరేందర్,హేమలత,గ్రామ పంచాయతీ కార్యదర్శి మహేష్, మాజీ సర్పంచ్లు వాసరి రవి, దశ మందం వెంకటేశ్వర్లు, బెజ్జంకి మోహన్,మాజీ ఉప సర్పంచ్ ఆర్మూరు నరేందర్, దుబాయ్ వారధి సంఘం సభ్యులు ఆకుల సత్యం, మై విలేజ్ షో యు ట్యూబ్ఫేం అంజిమామ, ఉపాధ్యాయులు లక్ష్మీకాంతం, రమేష్, కిరణ్, ప్రతాప్, రమ, జ్యోతి ,రామాలయ కమిటీ చైర్మన్ కోల రాజు, గ్రామ నాయకులు రాములు, తిరుపతి, వెంకటేష్, గ్రామీణ వైద్యులు బొమ్మకంటి అనిల్, య-ంవజన సంఘాల సభ్యులు తదితరురులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థ ఎన్నికలలో మంచి వాళ్ళను ఎన్నుకోవాలి

- ప్యూరిఫైడ్ వాటర్ కోసం 20వేలు అందజేసినబిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, రియల్ ఎస్టేట్ వ్యాపారి షాహబుద్దీన్ ఖాన్



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 15 :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో... 79 వ స్వతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా. షాహబుద్దీన్ ఖాన్ మాట్లాడుతూ.... విద్యార్థినీ విద్యార్థులు ఆరోగ్యంగా ఉండాలంటే... మంచినీటి సౌకర్యం ఉండాలి అంటూ.. ప్రస్తుతం ఉన్న వాతావరణం బట్టి మంచినీరు తాగకపోతే.. ఫుడ్ ఇన్ఫెక్షన్ అయ్యే అవకాశాలు ఉంటాయి.. అలాగే వాంతులు విరోచనాలు కలిగే అవకాశాలు ఉంటాయి కాబట్టి మంచి సంకల్పంతో పిల్లలందరూ ప్యూరిఫైడ్ వాటర్ తాగాలని ఒక మంచి నిర్ణయంతో.. అలాగే గ్రామంలో ఉన్న ప్రతి ఒక్క యువకుడు మన ఊరు మనబడి మన పిల్లలు అంటూ తమకు తోచిన సహాయం చేసినట్లయితే స్కూల్లో పిల్లలకి ఎంతో మేలు చేసే వాళ్ళమైతాం కాబట్టి అందరూ ఇలాంటి సేవాభావాలకు ముందుకు రావాలని తెలియజేస్తూ.. స్కూల్ యజమాన్యానికి.. ప్రధానోపాధ్యాయులు.. వెంకటయ్య గౌడ్ కి 20వేల రూపాయలు ఆర్థిక సహాయంగా అందజేయడం జరిగింది కుండే కుమార్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరికి 79 వ స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ.. వచ్చే స్థానిక సంస్థ ఎన్నికలలో.. మంచి వాళ్ళను చూసి ఎన్నుకోవాలని తమ తమ తల్లిదండ్రులకు ఈ విషయాన్ని తెలియజేయాలని ప్రజల పట్ల ఆలోచన చేసే వ్యక్తిని ఎన్నుకోవాలని నిత్యం ప్రజల్లో ఉండే మనిషిని స్థానిక సంస్థలలో ఎంచుకోవాలని ఇప్పటి నుండే విద్యార్థిని విద్యార్థులు కూడా రాజకీయాల పట్ల అవగాహన ఉండాలని మంచి నాయకుడు ఉంటేనే గ్రామ అభివృద్ధి జరుగుతుందని కుండే కుమార్ తెలియజేయడం జరిగింది. యొక్క కార్యక్రమంలో... స్కూల్ చైర్మన్ స్రవంతి యాదగిరి, మాజీ ఉపసర్పంచ్ పల్నాటి యాదయ్య, మాజీ వార్డు సభ్యులు బూర్గుల రాజు, తదితరులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

# పాదరక్షలతోనే..పాలనాధికారి 'జెండావిష్కరణ'.!



- జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో 'అగౌరవ-ఘటన

**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** 'స్వాతంత్ర్య దినోత్సవం' దేశభక్తి ఉప్పొంగే రోజు. ఈ రోజు జాతీయ పతాకం ఎదుట మర్యాదగా నిలబడటం సంప్రదాయం. కానీ జగిత్యాల జిల్లా పాలనాధికారి 'ఫుట్ వేర్' తోనే జెండా ఆవిష్కరణ చేయడం ప్రజల్లో చర్చనీయాంశమైంది.! చట్టపరంగా తప్పు కాకపోయినా, 'గౌరవ-మర్యాద'సూచక ఆచారాల పరంగా పలు ప్రశ్నలు తలెత్తాయి.!

## జెండావిష్కరణ'కార్యక్రమంలో 'అపశృతి'

79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా కార్యాలయంలో జాతీయ పతాక ఆవిష్కరణ ఘనంగా జరిగింది. పోలీసుల గౌరవ వందనం అనంతరం, విధి నిర్వహణలో భాగంగా కలెక్టర్ జెండా ఎగురవేశారు. ఆ తరువాత జాతీయ నాయకుల చిత్రపటాలకు, భరత మాత ఫోటోకు పూలు సమర్పించారు. అయితే, ఈ క్రమంలో 'ఫుట్ వేర్' ( తొడుక్కున్న బూట్లు విప్పకుండా ) తీయకుండా కార్యక్రమం పూర్తిచేయడం కొంతమంది పౌరుల దృష్టిని ఆకర్షించింది.

## చట్టపరంగా తప్పేంటి.?

Flag Code of India, 2002 ప్రకారం footwear తొలగించడం తప్పనిసరి అనే స్పష్టమైన నిబంధన ఏదీ లేదు. Prevention of Insults to National Honour Act, 1971లో కూడా ఈ అంశంపై నేరుగా ప్రస్తావన లేదు. అయినా సరే, అనేక ప్రభుత్వ, విద్యా, సాంస్కృతిక వేదికల్లో 'footwear' తీయడం ఒక గౌరవ సూచకం, సంప్రదాయ మర్యాదగా కొనసాగుతోంది. ప్రజా అభిప్రాయం సీనియర్ సిటిజన్లు, సామాజిక వేత్తలు స్పందిస్తూ 'చట్టం అనుమతించినా, ఉన్నతాధికారులు సంప్రదాయాన్ని పాటిస్తే ప్రజల్లో దేశభక్తి ఉత్సాహం పెరుగుతుంది' అన్నారు. మరికొందరు 'ఇది ఉద్దేశపూర్వకంగా కాకపోయినా, ప్రోటోకాల్లో మర్యాద పాటించడం నాయకుల ఆదర్శంగా నిలుస్తుంది' అని పేర్కొన్నారు-

## నాయకత్వం అంటే ఆదర్శం

'యాధా రాజా-తథా ప్రజా' ఈ సామెత ప్రజా జీవితంలో మరింత స్ఫూర్తిదాయకం. ఉన్నతాధికారులు చూపే చిన్నచిన్న మర్యాదలు కూడా సామాజిక విలువలపై గాఢమైన ప్రభావం చూపుతాయి. రాజ్యాంగం జాతీయ పతాకానికి చట్టపరమైన రక్షణ ఇచ్చినా, మనసారా ఇచ్చే గౌరవమే దాని మహత్తును పెంచుతుందంటారు.



జాతీయ పతాకానికి గౌరవం-చట్టపరమైన రక్షణతో పాటు, హృదయపూర్వక 'మర్యాద' ద్వారానే పూర్తవుతుంది. నాయకులు, అధికారులు ఈ భావాన్ని ప్రజల్లోకి చొప్పించాలంటే, వారు స్వయంగా ఆచరించడం అత్యంత అవసరం. ఏది ఏమైనా..ఎవరూ ఉద్దేశ్యపూర్వకంగా అలా జెండా ఎగురవేయరని..విధినిర్వహణలో హడావుడిగానో..పని ఒత్తిడిలోనో.. అనుకో కుండా..చూసుకోకుండా.. ఎగురవేసే అవకాశాలు ఉంటాయి.! కానీ 'కామన్ మేన్' లకు ఇలాంటివి సాధారణమేమో కానీ..ఓ పాలనాధికారి ఇలా 'జెండా ఎగురవేయడం'పై జగిత్యాల జిల్లాలో చర్చానీయాంశమైంది.!

# ఎంఈఓగా బాధ్యతలు చేపట్టిన రామాచారి

- వివాదాలకు దూరంగా,సౌమ్యుడిగా మంచి పేరు
- గతంలో ఎంఈఓగా పనిచేసిన అనుభవం
- హర్షం వ్యక్తం చేస్తున్న విద్యార్థి తల్లిదండ్రులు..

**నేటి సాక్షి పాలేరు, ఆగస్ట్ 15 :** కూసుమంచి మండల నూతన విద్యాశాఖ అధికారిగా బాణాల వెంకట రామాచారి శుక్రవారం (పంద్రాగస్టు) మండల విద్యాశాఖ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు.. ఈయన కూసుమంచి మండలం నేటపట్ల గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్నారు.. గతంలో 2016 నుండి 2024 వరకు కూడా వెంకట రామాచారి మండల ఎంఈఓ గా పని చేసిన అనుభవం ఉంది.. 2024 లో వ్యక్తిగత కారణాల వలన అమెరికాకు వెళ్ళడంతో ఆయన స్థానంలో విక్రమ్ రెడ్డి మండల విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు చేపట్టారు అనంతరం వీరస్వామి కూసుమంచి మండల ఎంఈఓ గా బాధ్యతలు నిర్వహించారు.. ఎంఈఓ వెంకట రామాచారి వివాదాలకు అతీతుడుగా , సౌమ్యుడిగా మంచి పేరున్న ఈయన ఎంఈఓగా సరైన వ్యక్తిగా మండల ప్రజలు చర్చించుకుంటున్నారు.. మొన్నటి వరకు ఎంఈఓ గా పని చేసిన ప్రధానోపాధ్యాయులు వీరస్వామికి మరో పాఠశాల ప్రధానో పాధ్యాయుడుకి కొంత సంఘర్షణల నేపధ్యంలో వివాదాలకు దూరంగా ఉండే వెంకట రామాచారి లాంటి ఉపాధ్యాయులు ఎంఈఓ గా బాధ్యతలు చేపట్టటం మండల విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు చివరిలో నూతనంగా ఎంఈఓ గా బాధ్యతలు స్వీకరించిన



రామాచారి కి పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

# పంచాయతీ కార్యదర్శి ఎస్ జానయ్యకి ఉత్తమ అవార్డు

**రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి చేతుల మీదుగా ఉత్తమ అవార్డు**



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 15:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం నందు పల్లి లో సేవలందిస్తున్న.. పంచాయతీ కార్యదర్శి ఎస్ జానయ్య కి ఉత్తమ అవార్డు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి చేతుల మీదుగా.. అందుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, తదితరులు ముఖ్య నాయకులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొని.. నందు పల్లి పంచాయతీ కార్యదర్శి ని అభినందించడం జరిగింది

# మహేశ్వరం ఏఈకి ఉత్తమ అవార్డు

**కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న మహేశ్వరం ఏఈ చక్రపాణి**



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 15 :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం ఏఈ చక్రపాణి కి 79 వ స్వతంత్ర దినోత్సవ సందర్భంగా.. మహేశ్వరం మండల కేంద్రంలో.. ఎక్కడ ఎలాంటి సమస్య ఉన్న తక్షణమే.. స్పందించి అధికారులను వెంటనే ఘటన స్థలానికి పంపించి.. విద్యుత్ సమస్యలు తీర్చడం పట్ల మహేశ్వరం ఏఈ చక్రపాణి కి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి చేతుల మీదుగా.. ఉత్తమ అవార్డు పత్రాన్ని అందజేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారులు వినం నరేందర్ రెడ్డి ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, తదితరులు యొక్క కార్యక్రమంలో పాల్గొని మహేశ్వరం ఏఈ చక్రపాణిని ప్రశంసించారు

# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి,**

**నేటి సాక్షి వికారాబాద్:** 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం వికారాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయం నందు వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. జిల్లా ఎస్పీ శ్రీ కె. నారాయణ రెడ్డి, ఐ.పి.యస్. జాతీయ జెండాను ఆవిష్కరించి, సిబ్బందితో కలిసి జాతీయ గీతాలాపన చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఎస్పీ మాట్లాడుతూ జిల్లా ప్రజలకు, పోలీస్ సిబ్బందికి 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను త్యాగం చేసిన మహనీయులను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. "బ్రిటీష్ పాలన నుండి మనకు స్వాతంత్ర్యం లభించి నేటితో 78 ఏళ్లు పూర్తి చేసుకుంది. ఈ సుదీర్ఘ ప్రయాణంలో దేశం ఎన్నో రంగాలలో అభివృద్ధి సాధించింది. ఈ శుభ సందర్భంలో మన స్వాతంత్ర్య సమరయోధుల గొప్ప త్యాగాలను మనం తప్పకుండా గుర్తు చేసుకోవాలి" అని ఆయన అన్నారు.ఎస్పీ మాట్లాడుతూ దేశ, రాష్ట్ర అభివృద్ధిలో శాంతి భద్రతల ప్రాముఖ్యతను తెలిపినారు. "పోలీసు అధికారులు, సిబ్బంది పూర్తి బాధ్యత, నిబద్ధతతో పనిచేయాలి. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఒక్కరినీ సమానంగా చూడాలి. ప్రతి బాధితుడికి న్యాయం చేయగలిగినప్పుడే మన స్వాతంత్ర్యానికి నిజమైన సార్థకత లభిస్తుంది" అని ఆయన



పేర్కొన్నారు అంతేకాకుండా, భారతదేశం "భిన్నత్వంలో ఏకత్వం" అనే గొప్ప సిద్ధాంతానికి ప్రతీక అని, వివిధ భాషలు, జాతులు, మతాలు, సంస్కృతులు ఉన్నప్పటికీ భారతీయులందరం ఒకే తాటిపై నడుస్తున్నామని ఆయన గుర్తు చేశారు. "భారతీయులుగా జన్మించినందుకు మనమందరం గర్వపడాలి. ప్రతి ఒక్కరూ తమ విధులను అంకితభావంతో నిర్వహించి, ప్రజల మన్ననలు పొందాలి" అని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ శ్రీ పివి.మురళీధర్ , డిసిఆర్‌బి డిఎస్పీ శ్రీ జానయ్య, డిటిసి డిఎస్‌పి శ్రీ శ్రీనివాసులు, వికారాబాద్ డిఎస్పీ శ్రీ శ్రీనివాస్ రెడ్డి , ఏఆర్ డిఎస్పీ శ్రీ వీరేష్ , తో పాటు ఇతర పోలీసు ఉన్నతాధికారులు, ఇన్‌స్పెక్టర్లు, ఆర్ఐలు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి ఏకమై పోరాడాలి



- ఐకమత్యమే జర్నలిస్టుల బలం
- టీయూడబ్ల్యూజే(ఐజెయూ) జగిత్యాల జిల్లా అధ్యక్షులు చీటి శ్రీనివాసరావు

**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం కావాలంటే అందరూ ఒకే వేదికపై ఐకమత్యంగా ముందుకు రావాలని టియుడబ్ల్యూజే%-%ఐజేయు జగిత్యాల జిల్లా అధ్యక్షులు చీటి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని శుక్రవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో, ధరూర్ క్యాంపులో గల జిల్లా కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించారు.

**ఐకమత్యమే మన బలం**

ఆయన మాట్లాడుతూ 'ఆనాడు బ్రిటిష్ పాలన నుండి దేశ విముక్తి కోసం మహానుభావులు ఐకమత్యంగా పోరాడారు. ప్రాణత్యాగాలకు వెనుకాడలేదు. అలాంటి త్యాగమే స్వాతంత్ర్యాన్ని తీసుకొచ్చింది. జర్నలిస్టుల హక్కుల సాధనకు కూడా మనమంతా ఒకే గొంతుకతో పోరాడాలి' అని పిలుపునిచ్చారు. రెండవసారి జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన తాను స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొని జెండా ఎగురవేయడం గర్వకారణమని అన్నారు. అధికారులకు, ప్రజాప్రతినిధులకు, తోటి జర్నలిస్టులకు 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బెజ్జంకి సంపూర్ణ చారి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగుల గోపాల చారి, దాడుల కమిటీ సభ్యులు ఆదిల్, జిల్లా ఉపాధ్యక్షులు గడ్డల హరికృష్ణ, హైదర్ అలీ, కోశాధికారి సిరిసిల్ల వేణుగోపాల్, సహాయ కార్యదర్శులు గుర్రం చంద్రశేఖర్, కోరేపు రాజ్‌కుమార్, చింత నరేష్, కార్యవర్గ సభ్యులు మనోజ్ కుమార్, శ్రీకాంత్, జమీర్ అలీ, తాండ్ర శంకర్ గౌడ్, సీనియర్ పాత్రికేయులు బొడ్డుపల్లి అంజయ్య, కొడిపెల్లి పురుషోత్తం రెడ్డి, అలిషెట్టి మదన్ మోహన్, కమలాకర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, ఆరీఫ్, ఎల్లాల రాజేందర్ రెడ్డి, దేవేందర్, సిరిసిల్ల రాజేందర్ శర్మ, సత్యనారాయణ, తోట హన్మంతు పటేల్, బైరీ రాజేష్, నారాయణ రెడ్డి, ఆనంద్, మారుతి, గంగాధర్, ఎండి జహీరొద్దీన్, షఫీ, ఫజల్, ఇక్రామొద్దీన్, సల్మాన్, సాబీర్ తదితర జిల్లా పాత్రికేయులు పాల్గొన్నారు.

# జిల్లా ఉత్తమ ఎంపీడీవో గా చిరంజీవి



**నేటి సాక్షి, రాయికల్ :** జిల్లా ఉత్తమ మండల అభివృద్ధి అధికారి గా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్న రాయికల్ మండల ఎంపిడిఓ బి.చిరంజీవి. విధి నిర్వహణ లో ఉత్తమ సేవలు అందించిన చిరంజీవి ఉత్తమ అధికారి గా ఎంపిక చేశారు. జిల్లా కేంద్రం లో స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్,ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్,అడిషనల్ కలెక్టర్ బి.ఎస్.లత తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**నేటి సాక్షి, గన్నేరువరం,( బుర్ర అంజయ్య గౌడ్) :** గన్నేరువరం మండలంలోని అన్ని గ్రామాలలో 79 వ. స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ నరేందర్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాస్, పోలీస్ స్టేషన్ లో ఎస్సై జి నరేందర్ రెడ్డి, గ్రామపంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి వెంకట్ రెడ్డి, జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో కె రామయ్య, ప్రాథమిక పాఠశాలలో సాయి శిరీష, మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు తిప్పర్తి నికేష్ గౌడ సంఘంలో బుర్ర తిరుపతి గౌడ్, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. గ్రామాలలో వివిధ సంఘాల, పార్టీల నాయకులు పతాకావిష్కరణ చేయగా ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలలో స్వాతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించి వివిధ రంగాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. గ్రామ గ్రామాన చిన్న పెద్ద తేడా లేకుండా దేశభక్తి ని చాటుకున్నారు.. ఈ కార్యక్రమంలో మాతంగి అనిల్ పుల్లెల జగన్ మోహన్, పుల్లెల రాము మునిగంటి మల్లయ్య, కందాల నవీన్ కుమార్ గౌడ్, మునిగంటి తిరుపతి తదితరులు పాల్గొన్నారు

# మానవత్వం చాటుకున్న దహెగాం ఎస్సై విక్రమ్



**నేటి సాక్షి కొమరం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి ఆగస్టు 15 :** దిక్కులేని వారికే దేవుడు దిక్కు అని రుజువు చేసిన దహేగాం.ఎస్ ఐ. విక్రమ్ గతకొన్ని రోజులుగా దహెగాం మండల పరిధిలో ఇట్యాల,బోడెపల్లి సమీపంలో అందాజ దాదాపుగా 70 సంవత్సరాల వృద్ధుడు అనాధగా తిరుగుతున్నాడు ఊరు లేదు గూడు లేదు తోడు లేదు నీడ లేదు కూడు లేదు అనాధగా రోడ్లపై వర్షానికి తడుస్తూ ఎండకు ఆరుతూ ఆకలితో అలమటించిపోతున్న వృద్ధుని విషయాన్ని తెలుసుకున్న దహేగాం ఎస్సై విక్రం తన సిబ్బందితో కలిసి అనాధ వృద్ధున్ని ఆదుకొని కడుపునిండా అన్నం పెట్టి ఆకలి తీర్చి మానవత్వాన్ని చాటుకున్నారు కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పి కాంతిలాల్ పాటిల్ ఆదేశాల మేరకు కాగజ్నగర్ డిఎస్పి రామానుజం సూచనలతో సిఐ కుమారస్వామి ఆధ్వర్యంలో srs యూత్ సభ్యులు సహకారంతో అనాధగా తిరుగుతున్న వృద్ధున్ని మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఉన్న కల్వరి అనాధ ఆశ్రమానికి తరలించారు ఈ సందర్భంగా అనాధ వృద్ధున్ని ఆశ్రమానికి తరలించడంతో పాటు 50 కేజీల బియ్యాన్ని కొంత ఆర్థిక సహాయాన్ని అనాధ ఆశ్రమానికి అందజేశారు ఈ కార్యక్రమంలో ఎస్సై విక్రమ్ తోపాటు ఎస్ ఆర్ ఎస్ యూత్ అధ్యక్షుడు గుర్లె శ్రీనివాస్ యూత్ అడ్వైజర్ డోంగె సంతోష్ మరియు పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# ప్రపంచ వేదికపై తెలంగాణను నిలబెట్టే సంకల్పంతో ప్రభుత్వం పని చేస్తుంది

## గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**నేటి సాక్షి, జగిత్యాల ప్రతినిధి: గుండ ప్రశాంత్ గౌడ్ :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రం లో శుక్రవారం 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం అధ్యక్షులు గుండ గంగాధర్ గౌడ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను గుర్తు చేస్తూ నేటి తరాల బాధ్యతపై ప్రతి ఒక్కరూ దేశభక్తితో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు గుండ సాయిలు గౌడ్ గుండ లక్ష్మిరాజాం గౌడ్ పల్లె యాదగిరి గౌడ్ కొండ రాంచంద్రం గౌడ్ ముద్దం లచ్చన్న గౌడ్ మునిగాల స్వామి గౌడ్ చింతల కోట మల్లేష్ గౌడ్ మరియు గౌడ్ యూత్ సభ్యులు పాల్గొన్నారు

## ప్రశంసాపత్రం అందుకున్న ఆపరేటర్



**నేటి సాక్షి, కోరుట్ల టౌన్ (గణేష్ గొల్లపల్లి) :** కోరుట్ల మండల ప్రజా పరిషత్ కార్యాలయం DRDA-EGS లో కంప్యూటర్ ఆపరేటర్ సేవలకు గాను ధ్యావనపెల్లి రాజేందర్ కు శుక్రవారం జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో జరిగిన 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ ఆధ్వర్యంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఎంపీడీవో రామకృష్ణ, సహ ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు.

## బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**నేటి సాక్షి, కోరుట్ల టౌన్ (గణేష్ గొల్లపల్లి) :** కోరుట్ల పట్టణంలోని BRS పార్టీ కార్యాలయంలో 79వ స్వాతంత్రం దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని,జెండా ఆవిష్కరించిన జగిత్యాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, డాక్టర్.అనూప్ రావు, ముఖ్య నాయకులు, బిఆర్ఎస్ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## తంగడిపల్లిలో ఆంజనేయ స్వామి దేవాలయానికి విరాళాం



**నేటి సాక్షి రిపోర్టర్ ( సుధాకర్ గౌడ్ ముదేలి ) చేవెళ్ల న్యూస్ :** చేవెళ్ల మండల పరిధిలోని తంగడిపల్లి గ్రామంలో ఆంజనేయ స్వామి దేవాలయం చివరి రోజున ఎలిగేటి జంగారెడ్డి ఫ్యామిలీ అన్నదాన కార్యక్రమానికి వి రాళంగా ఒక లక్ష రూపాయలు అందజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అనూష సత్తయ్యగౌడ్,రాములు గౌడ్,చంద్రయ్యగౌడ్ ఎలిగేటి శ్రీకాంత్ రెడ్డి , ఎలిగేటి సురేందర్ రెడ్డి ఎలిగేటి రాజేందర్ రెడ్డి గోంగుపల్లి శ్రీపాల్ యాదవ్ సుధాకర్ గౌడ్ ఎలిగేటి శ్రీనివాస్ రెడ్డి ఎలిగేటి జనార్దన్ రెడ్డి గోపాల్ రెడ్డి మల్లవాడ రవీందర్ గౌడ్ మూల మల్క శ్రీనివాస్ గౌడ్ ఎలిగేటి శ్రీనివాస్ రెడ్డి తంగడపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య గోపాల్ విష్ణువర్ధన్ రెడ్డి బండ శేఖర్ గొల్లగూడెం శ్రీనివాస్ రెడ్డి షాబాద్ కృష్ణయ్య గౌడ్ మూలమల్క ప్రభు షాబాద్ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్

**నేటి సాక్షి వికారాబాద్:** భారతదేశ 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్ లో జరిగిన ఉత్సవాలలో ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండాను తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ ఎగురవేశారు. మొదటగా జిల్లా సాయుధ బలగాల గౌరవ వందనం స్పీకర్ ప్రసాద్ కుమార్ స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజలనుద్దేశించి సభాపతి మాట్లాడుతూ.. చరిత్రలో ఆగస్టు 15వ తేదీకి విశిష్టమైన స్థానం ఉందని, రెండు శతాబ్దాలపాటు విదేశీయుల నిరంకుశ పాలనలో నలిగిన మన జాతి, స్వేచ్ఛా వాయువులు పీల్చిన మహత్తరమైన రోజు ఇదన్నారు. మహానుభావుల నాయకత్వంలో, ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగా దేశానికి స్వాతంత్రం లభించిందన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆధ్వర్యంలో రూపుదిద్దుకున్న మన రాజ్యాంగం, ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలిచేలా భారతదేశాన్ని నిలబెట్టిందని, మన ఆకాంక్షలకు అనుగుణంగా సమస్యలను పరిష్కరించుకునే ప్రజాస్వామ్య భారతదేశాన్ని మనము నిర్మించుకున్నామన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్ర వ్యవసాయ చరిత్రను తిరగ రాసి అన్నదాతల సంక్షేమానికి గత ఏడాదిన్నరలోనే 1 లక్ష 13 వేల కోట్ల రూపాయలను ఖర్చు చేసిందని అన్నారు. గత ఏడాది ఇదే ఆగస్టు 15న రైతు రుణమాఫీకి శ్రీకారం చుట్టి రాష్ట్రంలోని 25 లక్షల 35 వేల మంది రైతులకు 20 వేల 616 కోట్ల రుణమాఫీ చేసి ఈ దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం రాయని కొత్త చరిత్ర రాసిందని ఆయన అన్నారు. జిల్లాలో రైతు రుణ మాఫీ పథకం క్రింద మొత్తం 1 లక్ష 358 మంది రైతన్నలకు 8 వందల 49 కోట్ల రూపాయలు రుణ మాఫీ చేయడం జరిగిందని ఆయన తెలిపారు ఆర్థిక పరిస్థితి సహకరించకపోయినా, గత పాలకుల పాపాలు శాపాలై వెంటాడుతున్నా... రైతుల విషయంలో ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి రాజీ పడలేదని ఆయన తెలిపారు. ఇందిరమ్మ రైతు భరోసా కింద ఎకరాకు రూ. 12 వేల పెట్టుబడి సాయాన్ని అందజేస్తుట్లు, కేవలం తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్లు రైతుల ఖాతాల్లో వేయడం జరిగిందని ఈ పథకం క్రింద వికారాబాద్ జిల్లాలో ఈ వానాకాలంలో 2 లక్షల 76 వేల 537 మంది రైతులకు గాను 363 కోట్ల 10 లక్షల రూపాయలు ఆయా రైతుల ఖాతాలో జమ చేయబడినదని స్పీకర్ తెలిపారు. వ్యవసాయానికి ఉచిత విద్యుత్ లో భాగంగా 29 లక్షల పంపు సెట్లకు ఉచిత విద్యుత్ అందిస్తూ దీని కోసం ఏడాదికి 16 వేల 691 కోట్ల సబ్సిడీని విద్యుత్తు సంస్థలకు చెల్లిస్తున్నట్లు ఆయన తెలిపారు. నిరుపేదల ప్రతి ఒక్కరి సొంత ఇంటి కల నిజం చేయాలని జిల్లాకు మంజూరైన 13 వేల 640 ఇళ్ళలో ఇప్పటివరకు 10 వేల 885 గృహాలు నిర్మించడానికి ఆమోదించడం జరిగిందని, ఇప్పటివరకు బేస్మెంట్ నిర్మాణం పూర్తి చేస్తుకున్న ఒక వెయ్యి 227 మంది లబ్ధిదారులకు 8 కోట్ల 58 లక్షల రూపాయల చెల్లింపులు జరిగినట్లు ఆయన తెలిపారు. గిరిజన సమూహాల సామాజిక-ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచడానికి జిల్లాలోని చెంచు జాతి వారికి 520 ఇండ్లు మంజూరు అయ్యాయని ఆయన తెలిపారు. ప్రజా ప్రభుత్వం బాధ్యతలు స్వీకరించిన 48 గంటల్లోనే మహాలక్ష్మి పథకం కింద ఇటీవలే 200 కోట్ల జీరో టికెట్ల మైలురాయిని దాటడం రాష్ట్ర ప్రభుత్వం విజయాలలో మరో మైలురాయని , ఈ పథకం కింద ఆడబిడ్డలకు 6 వేల 790 కోట్లు ఆదా అయ్యాయన్నారు. వికారాబాద్ జిల్లాలో ఇప్పటివరకు 4 కోట్ల మంది మహిళలు ఈ ఉచిత రవాణా సౌకర్యాన్ని వినియోగించుకున్నారని ఆయన అన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా పేద మహిళలకు సబ్సిడీపై కేవలం 500 రూపాయలకే వంట గ్యాస్ సిలెండర్ సరఫరా చేయడం జరుగుతుందని, ఇందులో భాగంగా వికారాబాద్ జిల్లాలో ఇప్పటివరకు 1 లక్ష 4 వేల 300 సిలిండర్లను పంపిణీ చేసినట్లు స్పీకర్ తెలిపారు. గృహ జ్యోతి పథకం క్రింద 200 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగం జిల్లాలోని మెత్తం 1 లక్ష 39 వేల 812 కుటుంబాలకు ఇప్పటి వరకు 47 కోట్ల 93 లక్షల రూపాయల సబ్సిడీని ప్రభుత్వం అందజేసినట్లు ఆయన తెలిపారు పేద ప్రజల ఆహార భద్రతకు భరోసా ఇస్తోందని అదే స్ఫూర్తితో ప్రజా ప్రభుత్వం ఉగాది నుంచి “సన్న బియ్యం” పంపిణీని ప్రారంభించి 13 వేల కోట్ల రూపాయల వ్యయంతో, మూడు కోట్ల పది లక్షల మందికి సన్నబియ్యం అందించడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం పదేళ్ళలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదనీ, పేదల మనసు తెలిసిన రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన వారందరికీ ఈ ఏడాది జూలై 14 నుంచి రాష్ట్రం వ్యాప్తంగా నూతన రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభించారని, జిల్లాలో కొత్తగా 25 వేల 669 కొత్త రేషన్ కార్డులు జారీ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. 2024%-%25 సంవత్సరంలో జిల్లాలో మెత్తం 1 లక్ష 49 వేల 882 మంది రైతుల వివరాలు సేకరించి ఎల్ఐసీ పాలసీలో నమోదు చేయబడిందని ఇప్పటివరకు 980 మంది రైతులు మరణించగా, ప్రతి రైతు మరణానికి సంబంధించి 5 లక్షల రూపాయల చొప్పున మొత్తం 49 కోట్ల రూపాయలు వారి కుటుంబ సభ్యుల నామినీ ఖాతాల్లో జమ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. తాండూరు పట్టణంలో అభివృద్ధి పనులు మరియు మౌళిక వసతుల కల్పనకు 7 కోట్ల 32 లక్షలతో అంచనాలు రూపొందించగా భూ భారతి చట్టంలో భాగంగా మొదటగా 236 రెవెన్యూ క్లస్టర్లకు గాను గ్రామ పాలన అధికారుల నియామకం జరుగుతోందని, భూ భారతి చట్టం-2025 క్రింద, భూ మార్పిడికి సంబంధించి సర్వే స్కెచ్ లు తయారుచేయుటకు జిల్లాలో 139 మంది అర్హులైన అభ్యర్థులకు మొదటి విడత శిక్షణ పూర్తి చేయడం జరగిందని అంతే కాకుండ మరొక 128 మంది అర్హులైన అభ్యర్థులకు రెండో విడత క్రింద శిక్షణ ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలో కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా 2025%-%26 ఆర్థిక సంవత్సరంలో



ఇప్పటివరకు 496 మంది లబ్దిదారులకు 4 కోట్ల 96 లక్షలు పంపిణీ చేయడం జరిగిందని అలాగే షాది ముబారక్ పథకం కింద 111 మంది లబ్దిదారులకు ఒక కోటి 11 లక్షలు అందజేయడం జరిగిందని ఆయన అన్నారు మిషన్ భగీరథ పథకం క్రింద జిల్లాలో ఇప్పటివరకు 1,429 ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకులు నిర్మించి 1,920 కిలోమీటర్ల పైప్ లైన్ వేసి మొత్తం 2 లక్షల 2 వేల 120 ఇళ్లకు నల్లాలను బిగించి ప్రతి ఇంటికి స్వచ్ఛమైన త్రాగునీటిని అందించడం జరుగుతున్నదని ఆయన అన్నారు. జిల్లాలో 55 కోట్ల రూపాయల వ్యయంతో 17 కొత్త 33/11 కె.వి. సబ్ స్టేషన్లు మంజూరు కాగా, తాండూర్, దౌల్తాబాద్ మండలాలలో 2 సబ్ స్టేషన్లు ఉపయోగంలోకి రాగా, మిగతావి పురోగతిలో ఉన్నాయని తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు 395 మంది రైతులు ఒక వెయ్యి 510 ఎకరాలలో ఆయిల్ పామ్ ప్లాంటేషన్ చేశారని, 2025-26 సంవత్సరంకి గాను 2,500 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు లక్ష్యంగా ఉందని అందులో భాగంగా ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ కార్యక్రమంను 615 ఎకరాల్లో 35,000 ఆయిల్ పామ్ మొక్కలు ఒకే రోజు జిల్లా వ్యాప్తంగా నాటడం జరిగిందని తెలిపారు .వన మహోత్సవంలో భాగంగా 2 లక్షల 55 వేల మొక్కలు ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ ద్వారా నాటడం జరిగిందని,సూక్ష్మ నీటి పథకం ద్వార డ్రిప్, స్ప్రింక్లర్లను ప్రభుత్వం సబ్సిడీతో అవసరమైన రైతులకు అందజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. జిల్లాలోని ఒక వెయ్యి 129 అంగన్వాడీ కేంద్రాలలో ఆరోగ్యలక్ష్మీ పథకం ద్వారా మహిళలు, చిన్న పిల్లలు, గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పోషక ఆహారం, కోడిగుడ్లు, పాలు ఇవ్వబడుతున్నాయని, జిల్లాలో కొత్తగా 51 అంగన్వాడీ భవనాలు మంజూరయ్యాయని ఆయన తెలిపారు. మహిళా శిశు సంక్షేమ శాఖ ద్వారా 91 మంది దివ్యాంగులకు లాప్ టాప్లు, మోటారు వెహికల్స్, వీల్చైర్స్, వినికిడి పరికరాలు, ట్రై సైకిల్స్ వంటి పరికరాలు పంపిణీ చేశారు, జనవరి 2025 నుండి ఇప్పటివరకు 18 మంది దివ్యాంగులకు 9 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించగా, మరో 25 యూనిట్లు మంజూరు చేయబడ్డాయన్నారు. జిల్లాలోని 19 మండలాలకు సంబంధించి 1 లక్ష 63 వేల 703 మహిళలతో 16 వేల 54 పొదుపు సంఘాలు, 657 గ్రామ సంఘాలు, 19 మండల సమాఖ్యలు, జిల్లా సమాఖ్య అద్వర్యంలో వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, స్త్రీ నిధి బ్యాంకు ద్వారా 2025-26 ఆర్థిక సంవత్సరంలో 468 సంఘాలకు 13 కోట్ల 82 లక్షల రుణాలు ఇవ్వడం జరిగిందన్నారు. చేయూత పథకం ద్వారా జిల్లాలో మొత్తం 1 లక్షా 9 వేల 695 మంది లబ్దిదారులకు ప్రతి నెలా 24 కోట్ల 63 లక్షల రూపాయలు చెల్లించబడుతోందని ఆయన తెలిపారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద2025-26 సంవత్సరంలో 99.76 శాతం పనిదినాలను కల్పించడం ద్వారా వికారాబాద్ జిల్లా రాష్ట్రం లోనే మొదటి స్థానంలో నిలిచిందని, జిల్లాలోని అన్ని మునిసిపాలిటీలలో కలిపి మొత్తం 2 వేల 760 మహిళ సంఘాలు ఏర్పాటయ్యాయనిఇందులో 25 వేల 397 మంది మహిళలు సంఘ సభ్యులుగా ఉన్నట్లు ఆయన తెలిపారు. ఈ ఏడాది నాలుగు మునిసిపాలిటీల్లోని 152 మహిళ సంఘాలకు 19 కోట్ల 52 లక్షల రూపాయలు బ్యాంకు ద్వారా లింకేజ్ ఆయన అన్నారు. 2023%-24, 2024-%25 ఆర్థిక సంవత్సరాల వడ్డీ రాయితీలో భాగంగా మెత్తం 2,640 మహిళ సంఘాలకు 3 కోట్ల 67 లక్షలు విడుదల చేయడం జరిగిందన్నారు .జిల్లాలో పశు సంవర్ధక శాఖ ద్వారా పశువులలో సీజనల్ వ్యాధుల నివారణకు అన్ని రకాల టీకాలు వేయడంతో పాటు అధిక పాల ఉత్పత్తిను ప్రోత్సహించే హైబ్రిడ్ జాతి గడ్డి విత్తనాలు 75 శితం సబ్సిడీపై రైతులకు పంపిణీ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. 2024%-%25 ఆర్థిక సంవత్సరంలో వికారాబాద్ జిల్లాలోని 12 చెరువుల్లో మొత్తం 12 లక్షల 97 వేల చేప పిల్లలు పంపిణీ చేయడం జరిగిందని. 2025%-%26 సంవత్సరానికి, జిల్లాలోని 778 చెరువుల్లో ఒక కోటి 29 లక్షల చేప పిల్లలు పంపిణీ చేయడానికి లక్ష్యంగా పెట్టుకున్నామని స్పీకర్ తెలిపారు. జిల్లాలో 23 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, నాలుగు బస్తీ దవఖానాలు, రెండు పట్టణ ఆరోగ్య కేంద్రాల ద్వారా ప్రజలకు ప్రాథమిక ఆరోగ్య సేవలను అందించడం జరుగుతున్నదని, జిల్లాలోని అన్ని ఆరోగ్య కేంద్రాలలో ఈ సంవత్సరము 4 లక్షల 27 వేల 955 మంది ఔట్ పేషెంట్లకు వైద్య సేవలు అందించడం జరిగిందని వ పట్టణంలో 300 పడకల జనరల్ హాస్పిటల్ ప్రారంభోత్సవం, పరిగి పట్టణం లోని 30 పడకల హాస్పిటల్ ను 100 పడకల హాస్పిటల్ గా శంకుస్థాపన చేయడం జరిగిందని తాండూరులో 250 పడకలతో జిల్లా ఆసుపత్రి, 150 పడకలతో మాతా శిశు హాస్పిటల్ ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించడం జరుగుతున్నదని తెలిపారు. వికారాబాద్ పట్టణంలోని కమ్యునిటీ హెల్త్ సెంటర్ ను మాతా శిశు హాస్పిటల్ గా తీర్చిదిద్దడం జరుగుతుందని ఆయన అన్నారు. జిల్లాలో మొత్తం 1179 చిన్న, పెద్ద చెరువులు ఉండగా కోట్ పల్లి వాగు ప్రాజెక్ట్ ఆధునీకరణకు 90 కోట్లు, జుంటుపల్లి వాగు ప్రాజెక్ట్ కు 12 కోట్ల రూపాయలు మంజూరయ్యాయని, జిల్లాకు సాగునీరు అందించే పాలమూరు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు ఒక వెయ్యి 470 కోట్లు మంజూరై టెండర్ దశలో ఉందని ఆయన తెలిపారు. జిల్లాలో 115 కోట్లతో 23 చెక్డ్యామ్లు మంజూరై, పనులు పురోగతిలో ఉన్నాయని,సర్పన్పల్లి ప్రాజెక్టు ఆధునీకరణకు 3 కోట్ల 60 లక్షల మంజూరుకై పరిపాలన ఆమోదం కోసం సమర్పించామని స్పీకర్ తెలిపారు. వికారాబాద్ జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధిని ప్రోత్సహిస్తున్నాం. మోమిన్ పేట్ మండలం ఎన్కతలలో 45 కోట్లతో ఇండస్ట్రియల్ పార్కును అభివృద్ధి చేస్తున్నాం. జిల్లాలో మొత్తం 1, 909 సూక్ష్మ, చిన్న, మధ్యస్థ, మెగా పరిశ్రమలు 2 వేల 319 కోట్ల పెట్టుబడులతో స్థాపించబడి 7 వేల 639 మందికి ఉపాధి కల్పించబడుతుంది అని తెలిపారు. 2025%-%26 వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా వివిధ శాఖల సహకారంతో అటవీశాఖ ద్వారా ఇప్పటివరకు 30 లక్షల మొక్కలు నాటారని, 2 కోట్ల రూపాయలతో ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా సందర్శకుల సౌకర్యార్థం నాలుగు కాటేజీలతో పాటు నైట్ క్యాంపింగ్, జంగిల్ సఫారీ వసతులు అనంతగిరి లో ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్నాయని ఆయన తెలిపారు. పర్యాటక అభివృద్ధి కోసం జిల్లా పరిధిలో 10 కోట్ల రూపాయల నిధులతో అనంతగిరి, కోట్ పల్లి, గొట్లపల్లి అంతారం , బొంరాస్ పేట్, జాఫర్పల్లిలో అయిదు పట్టణ ఉద్యానవనాలు మంజూరయ్యాయని, అనంతగిరి స్వదేశీ దర్శన్ పథకంలో భాగంగా అనంతగిరి, కోట్ పల్లి ప్రాజెక్టు, సర్పన్ పల్లి, బుగ్గ రామేశ్వరంలను 110 కోట్లు రూపాయలతో పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చేయడానికి నిధులు మంజూరు చేయడం జరిగింది అన్నారు. అనంతగిరి గుట్టను వెయ్యి కోట్ల రూపాయలతో అంతర్జాతీయ ప్రమాణాలతో పర్యాటకంగా అభివృద్ధి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం మెగా సంస్థతో ఒప్పందం కుదుర్చుకుందని ఈ ప్రాజెక్టు ద్వారా రెండు నుండి మూడు వేల మందికి ఉద్యోగాలు లభించడంతో పాటుగా స్థానికులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆయన తెలిపారు. జిల్లాలో రోడ్ల అభివృద్ధి, వంతెనలు, భవనాలు వంటి 48 పనులకు 2 వేల 91 కోట్లు మంజూరయ్యాయని ప్రస్తుతం ఈ పనులు వివిధ దశల్లో పురోగతిలో ఉన్నాయని, అదేవిధంగా వికారాబాద్ ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణం కోసం 235 కోట్ల రూపాయలు మంజూరు చేయగా, ఈ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని ఆయన తెలిపారు. జిల్లాలో పంచాయత్ రాజ్ ఇంజనీరింగ్ శాఖ ద్వారా బిటి రోడ్లు, ఆరోగ్య కేంద్రాలు, సీసీ రోడ్లు, అంగన్వాడీ భవనాల నిర్మాణానికి మొత్తం 1,475 పనులు మంజూరు చేయగా, ఇప్పటివరకు 997 పనులు పూర్తయ్యాయని వీటికి మొత్తం 144 కోట్ల 37 లక్షల రూపాయల వ్యయం కాగా, మిగిలిన పనులు వేగంగా పురోగతిలో ఉన్నాయని తెలిపారు. వెనుకబడిన కొడంగల్ నియోజకవర్గ అభివృద్ధి కొరకు ముఖ్యమంత్రి ప్రత్యేకంగా కొడంగల్ ఏరియా డెవలప్మెంట్ అథారిటీని ఏర్పాటు చేసి నిధులను మంజూరు చేస్తున్నారని కొడంగల్ ఏరియా డెవలప్మెంట్ అథారిటీ లో భాగంగా 2024-25 2025-26 సంవత్సరానికి గాను 150 కోట్లు మంజూరు కాగా 713 పనులకు గాను 142 కోట్ల పనులకు మంజూరు ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆయన చెప్పారు. జిల్లా వ్యాప్తంగా ‘నేను సైతం’ ద్వారా 7 వేల 327 సిసి టివిలు ఏర్పాటు చేస, వాటి ద్వారా జిల్లాలో పలు ముఖ్యమైన కేసులు చేదించడం జరిగిందని,జిల్లా నందు మహిళలు, విద్యార్థుల రక్షణ కొరకు షీ టీమ్ బృందాలను సబ్ డివిజన్ల వారిగా ఏర్పాటు చేయడము జరిగిందని ఆయన తెలిపారు. సుప్రీంకోర్టు తీర్పునకు అనుగుణంగా రాష్ట్రంలోని ఎస్సీల్లో ఉన్న 59 ఉప కులాలను మూడు గ్రూపులుగా విభజించి గ్రూప్- 1 లో 15, గ్రూప్ -2 లో 18, గ్రూప్ -3 లో 26 కులాలను చేర్చిందని ఆయన తెలిపారు. స్థానిక సంస్థలలో విద్యా, ఉద్యోగాలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించే బిల్లులను ఈ ఏడాది మార్చి 17న రాష్ట్ర శాసనసభ ఆమోదించిందని ఆయన తెలిపారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. జిల్లాలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ప్రభుత్వ అధికారులకు సభాపతి చేతుల మీదుగా ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ ఉత్సవాలలో పరిగి, తాండూర్ శాసనసభ్యులు టి. రాంమోహన్ రెడ్డి, బి. మనోహర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్ , అసిస్టెంట్ ట్రైని కలెక్టర్ హర్ష్ చౌదరి, డిఆర్ఓ మంగీలాల్, ఆర్డీవో వాస్తు చంద్ర, జిల్లా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, పోలీసు శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శనివారం
16 ఆగస్టు 2025


# ఇందిరమ్మ ఇల్లుకు.. అడ్డుగా కరెంటు స్తంభం

- కల్వకోల్ గ్రామంలో ఇందిరమ్మ లబ్ధిదారుడు.. రెండు నెలలుగా వినతి
- పట్టించుకోని అధికారులు.. ఇందిరమ్మ ఇల్లు కట్టడం కోసం వేచి చూస్తున్న బాధితులు



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 15 :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కల్వకుల్ గ్రామంలో.. ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు.. గత రెండు నెలల నుండి తన జాగలో.. కరెంట్ పోలు ఉంది అని అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగింది అయినప్పటికీ.. దానిని తీసివేయ కపోవడంతో వేచి చూసిన అతను.. దాదాపు రెండు నెలలు ఆగిన వెంటనే.. ఇంకా ఎన్ని రోజులు కిరా ఇంట్లో ఉంటాము ఇందిరమ్మ ఇల్లు వచ్చింది కానీ కట్టుకోవాలంటే కరెంటు పోలో అడ్డంగా ఉంది అంటూ.. పత్రికా ప్రకటన ద్వారా తెలియజేయడం జరిగింది... దీనిపై వెంటనే అధికారులు స్పందించి.. కల్వకోల్ గ్రామంలో ఉన్నటువంటి ఇందిరమ్మ ఇల్లు కట్టుకోవడానికి అవకాశం ఉన్నప్పటికీ తన స్థలంలో.. కరెంటు పోలు ఉ ండడంతో పనులన్నీ ఆగిపోవడం జరిగింది దయచేసి ఇప్పటికైనా మహేశ్వరం ఏ ఈ చక్రపాణి వెంటనే అధికారులని పంపించి కరెంటు స్తంభాన్ని తీసివేయాలని ఇందిరమ్మ లబ్ధిదారుడు వేడుకోవడం జరుగుతుంది ఇందిరమ్మ ఇల్లుకు.. అడ్డుగా కరెంటు స్తంభం

# స్వతంత్రం ఎంతోమంది అమరవీరులు ప్రాణ త్యాగం



- 79 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా తంగడపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాల మరియు జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్ విద్యార్థులకు ఎలిగేటి శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్యాడ్స్ స్వీట్ అందజేశారు

**నేటి సాక్షి రిపోర్టర్ ( సుధాకర్ గౌడ్ ముదేలి ) చేవెళ్ల న్యూస్ :** ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్యాడ్స్ స్వీట్స్ ఇవ్వడం జరిగింది. సందర్భంగా మాట్లాడుతూ స్వతంత్ర కోసం ఎంతోమంది అమరవీరులు ప్రాణ త్యాగం చేశారని వారు అందించిన ఫలాలను మనం ఈరోజు అనుభవిస్తున్నామని అన్నారు. ప్రతి విద్యార్థి మంచిగా చదువుకొని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సందర్భంగా తెలియజేశారు. ప్రతి ఒక్కరూ మంచి మార్కులు సాధించాలని కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని కోరుకున్నారు. విద్యార్థుల కోసం తన వంతు సహాయం ఎల్లప్పుడూ ఉంటుందని విద్యార్థులకు మరిన్ని సదు-పాయాలు ఏర్పాటు చేస్తానని అన్నారు. తంగడపల్లి గ్రామంలో విద్యార్థుల కోసం గ్రంథాలయం మరియు య-ువత కొరకు కంప్యూటర్ నేర్చుకోవడానికి శిక్షణ గది ఏర్పాటు చేయడానికి కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్ గోపాల్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే వెంకటయ్య, ఉభయ పాఠశాలల చైర్మన్ లావణ్య భుజం రెడ్డి, ఉపాధ్యాయులు అనసూయ, రామచంద్రయ్య, మరియు బహుమతుల ప్రదాత ఆమీర్ భాష, స్వీట్ల ప్రదాత శ్రీనివాస్ రెడ్డి అసఫ్ అలీ ఖాన్, జాకీర్ , పామేన రాములు, మాజీ సర్పంచ్ అనూష సత్తయ్య, గ్రామ పంచాయతీ కార్యదర్శి శేఖర్ ఎలిగేటి శ్రీకాంత్ రెడ్డి, గొల్లగూడెం శ్రీనివాస్ రెడ్డి సైపల్లి ఖాన్ అమీర్ నయీమ్ బాల్ రెడ్డి ఫరీద్ ఇమ్రాన్ గ్రామ పెద్దలు గ్రామ గ్రామ చిన్నలు విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య ఫలాలు అందరికీ అందాలి

## కేరళ గౌతమ్ స్కూల్ యాజమాన్యం




**నేటి సాక్షి అన్నమయ్య జిల్లా :**79వ స్వాతంత్ర్య దినోత్సవశు భాకాంక్షలు తెలిపిన గౌతమ్ స్కూల్ యాజమాన్యం మద్దిరేవుల రవి కుమార్ రెడ్డి రాయచోటి నియోజకవర్గం అన్నమయ్య జిల్లా రామాపురం మండల కేంద్రమైన రామాపురం లో శుక్రవారం గౌతమ్ స్కూల్ ఆధ్వర్యంలో వైభంగా స్వాతంత్ర దినోత్సవం కార్యక్రమం అత్యంత వైభవంగా గౌతమ్ కేరళ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఎస్ షఫీ మద్దిరేవుల రవికుమార్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు.పిల్లల వేషధారణ చూడ డానికి ప్రజలు పలు గ్రామాల నుంచి తరలివచ్చారు. గ్రామ నాయకులు సహకారంతో అడుగుజాడల్లో ప్రతి ఒక్కరమూ నడచి దేశాభివృద్ధికి కృషి చేద్దామని ఆ పాఠశాల యజమాన్యం రవికుమార్ రెడ్డి. పిలుపునిచ్చారు. వీరుల ప్రాణ త్యాగాలతో నిర్మించబడిన మన భారత దేశం మహోజ్వలంగా ఎదగాలని ఆయన ఆకాం క్షించారు. కేంద్రమైన రామాపురం మండలంలో వం-సగా ఏడాది స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుగు చుండడం తక్కువ కాలంలోనే తదితర అభివృద్ధి కార్యక్రమాలు రూపుదిద్దుకుని, స్వాతంత్ర్య వేడుకలు చక్కగా నిర్వహించాలన్న తన కల కొనసాగుతుండడం చాలా సంతోషదాయక మన్నారు. స్వాతంత్ర్య ఫలాలు అందరికీ దక్కి,సామాజిక పరంగానూ, విద్యాపరంగాను అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు. గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం కోసం కేరళ గౌతమ్ స్కూల్ ఉపాధ్యాయులు సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య పాఠశాల పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి



- విద్యార్థులకు స్వతంత్ర దినోత్సవం అంటే ఏంటో తెలియకూడదా?...
- స్వాతంత్ర దినోత్సవం వేడుకలలో 1,2తరగతుల విద్యార్థులకు అనుమతి లేదు.
- ఏబీవీపీ

**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 15 :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలో ఉన్న శ్రీ చైతన్య పాఠశాల మజమాన్యం పాఠశాల విద్యార్థులను స్వాతంత్ర్య దినోత్సం జరుపుకోకుండా, దూరం చేస్తుంది. స్వాతంత్ర దినోత్సవం జాతీయ పండగ అందరు జరుపుకోవాల్సి ఉంది. కాని చైతన్య పాఠశాల యజమాన్యం విద్యార్థులకు పాఠశాలకి సెలవు ఉందని సెలవు ప్రకటించింది. జాతీయ జెండా కోసం ఎందరో ప్రాణాలను అర్పిస్తే, ఈ పాఠశాల విద్యార్థులను ఆగస్టు 15 జాతీయ పండగకి దురం చెస్తుంది. ఇటువంటి చైతన్య పాఠశాలపై చట్టపరమైన చౌర్యలు తీసుకోవాలి.దేశభక్తిని పెంపోందించాల్సిన పాఠశాల విద్యార్థిలకి సెలవు ప్రకటించింది. అధికారులు పాఠశాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.ఏబీవీపీ ఆధ్వర్యంలో యాజమాన్యాన్ని నీలదీయడం జరిగింది. చేతన్య పాఠశాల యాజమాన్యం తప్పిస్తూ మాట్లాడుతూ ఎం చేసుకుంటారో చేసుకోండి అనడంతో వాగ్వాదం జరిగింది.


Forwarded
ప్రియమైన తల్లిదండ్రులారా,
రేపు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నర్సరీ - 2వ తరగతి విద్యార్థులకి సెలవు.

ధన్యవాదాలు.
11:03

Forwarded
Dear Parents,
Tomorrow is a holiday for Nursery - 2nd class students on the occasion of Independence Day.

Thank you.
11:03

Message

# నల్లగుట్ట పల్లి గ్రామం స్వాతంత్ర దినోత్సవం జెండా ఆవిష్కరణ



**నేటి సాక్షి అన్నమయ్య జిల్లా :** నల్లగుట్టపల్లి గ్రామ సచివాలయంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని జెండా ఆవిష్కరణ చేసిన గ్రామ సర్పంచ్ అయోధ్య పురం నాగభూషణ్ రెడ్డి గ్రామ సచివాలయ సిబ్బంది ఈ ఒక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది పంచాయతీ సెక్రటరీ ఓబులమ్మ పంచాయితీ స్టాఫ్ ఫీల్డ్ అసిస్టెంట్ సాయి కుమార్ రెడ్డి పాల్గొన్నారువైయస్సార్సీపి ఎంపీటీసీ సూరం వెంకట సుబ్బారెడ్డి జయరామి రెడ్డి గంప సుబ్బా రాయుడు ఓబులేష్ ఆంజనేయులు పెంచలయ అమర సూరి జగదీష్ పాల్గొన్నారు

# రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**నేటి సాక్షి, జగిత్యాల ప్రతినిధి: గుండ ప్రశాంత్ గౌడ్ :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రం లో శుక్రవారం 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా రజక సంఘం అధ్యక్షులు కలకోట సత్యం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఉప అధ్యక్షులు తిరుపతి క్యాషియర్ మహేష్ రామన్న బుమన్న రఘు పతి సత్యనారాయణ మహేష్ తిరుపతి వెంకటేష్ సంజయ్ తదితరులు పాల్గొన్నారు

# జాతీయ జెండాకు 'సిఎం' అవమానం

## సోషల్ మీడియాలో రచ్చ రచ్చ




**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** 'జాతీయ జెండా కన్నా ఎత్తులో తన ఫోటో పెట్టి ఎక్స్ X ఖాతాలో పోస్ట్ చేసిన జెండాను అవమానించిన సీఎం రేవంత్ రెడ్డి..' సోషల్ మీడియాలో రచ్చరచ్చైతోంది.! 'ఫ్లాగ్ కోడ్ ఆఫ్ ఇండియా, 2002' ప్రకారం, జాతీయ జెండాకు గరిష్ట గౌరవం ఇవ్వడ మేకాకుండా.. జాతీయ జెండా ఎల్లప్పుడూ అత్యంత ఎత్తైన స్థానంలో ఉండి, దాని కన్నా ఎత్తులో ఎలాంటి ఫోటోలు, బ్యానర్లు లేదా ఇతర వస్తువులు ఉంచకూడదు..అని ఓ నిబంధన ఉంది.! కానీ. రాజ్యాంగం మీద ప్రమాణం చేసి, రాష్ట్ర ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న 'రేవంత్ రెడ్డి ఫోటో'ను జాతీయజెండా కన్నా ఎత్తులో ఉంచడం తప్పు అని మండిపడుతున్న ప్రజలు.! ఇదీ పాలకులకు 'పార్టీ జెండా'పై ఉన్న మమకారం..'జాతీయజెండా'కు ఎందుకివ్వరంటూ జనాలు 'అగ్గిమండుతున్నారు'.!!

# ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు




**నేటి సాక్షి, జగిత్యాల ప్రతినిధి:( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రం లో శుక్రవారం 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను బాబు జగ్జీవన్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బాబు జగ్జీవన్ సంఘం అధ్యక్షులు తాండ్ర కిరణ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను గుర్తు చేస్తూ నేటి తరాల బాధ్యతపై ప్రతి ఒక్కరూ దేశభక్తితో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఉప అధ్యక్షులు దావుల రాకేష్ జెరిపోతల కొమురయ్య నల్వాల రమేష్ బాబు రాయలింగ్ రవి అంజి అంజయ్య రాయలింగ్ జగ్జీవన్ రామ్ సంఘం సభ్యులు పాల్గొన్నారు

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
16
శనివారం
16 ఆగస్టు 2025

# బలహీనవర్గాలపై కక్షసాధింపులుచేస్తుంది

- రాష్ట్రంలోకూటమిప్రభుత్వంఏర్పడిన నాటి నుండిపేదబడుగు బలహీనవర్గాలపై కక్షసాధింపులుచేస్తుంది
- స్టేట్ సోషల్ మీడియా విభాగం జాయింట్ సెక్రటరీ మజ్జిగ పాల్ రెడ్డి

**నేటి సాక్షి అన్నమయ్య జిల్లా ప్రతినిధి :** రాయచోటి నియోజకవర్గం అన్నమయ్య జిల్లా 20 ఏళ్ల నుండి పెన్షన్లు పొందుతున్న వారి పెన్షన్లను సైతం తొలగించడం అన్యాయం... తొలగించిన వాటిలో వికలాంగుల పెన్షన్లతో పాటు విడో పెన్షన్లు,కూడా ఉండటం ఆశ్చర్యకరం... ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఒక్క పెన్షన్ కూడా ఇవ్వకుండా ఉన్న పెన్షన్లను తొలగించడం దారుణం... విద్యుత్ బిల్లు ఇతర కారణాలతో అర్హులైన చాలామందికి తల్లికి వందనం ఇవ్వకుండా మోసం చేశారు.. చాలామంది రైతులకు వెబ్ లాండ్ లో పేరు లేదని అనేక కారణాలు చెప్పి అన్నదాత సుఖీభవను ఎగ్గొట్టారు... మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం అని చెప్పి కేవలం ఆర్డినరీ,పల్లె వెలుగు బస్సులకు మాత్రమే ఉచితం చేయటం మోసంలో మరో భాగం.. కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలు చేపడుతున్నామని చెప్పి ప్రజలను మోసం చేస్తుంది.. గౌరవ మాజీ ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు ప్రవేశపెట్టిన అమ్మ ఒడి పేరు మార్చి తల్లికి వందనమని... రైతు భరోసాను అన్నదాత సుఖీభవ అని పేర్లు మార్చడం తప్పితే ఈ కూటమి ప్రభుత్వం ఏమీ చేయడం లేదు... ప్రస్తుతం రాష్ట్రంలో లక్షలాది పెన్షన్లను తొలగించి ఒక్కటంటే ఒక్క కొత్త పెన్షన్ కూడా కేటాయించ కపోవడం దురదృష్టకరం. తొలగించిన పెన్షన్లను వెంటనే పునరుద్ధరించాలి లేనిపక్షంలో ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకుంటారు..



# ఇందిరమ్మ రాజ్యంలో పేదలకు న్యాయం జరుగుతుంది

- మాజీ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు డైనమిక్ లీడర్ నరసింహ చారి

**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 15 :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం రాచలూరు గ్రామంలో... మాజీ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు డైనమిక్ లీడర్ నరసింహ చారి ఆధ్వర్యంలో మరియు రాచులూర్ గ్రామ మాజీ సర్పంచ్ కమలమ్మ లక్ష్మయ్య చేతుల మీదుగా ఇందిరమ్మ ఇల్లు ముగ్గు పోయడం జరిగింది.. డైనమిక్ లీడర్ నరసింహ చారి మాట్లాడుతూ.. పేదవాడి సొంతింటి కల కాంగ్రెస్ ప్రభుత్వంలో అది ఇందిరమ్మ రాజ్యంలోనే.. సాధ్యమవుతుంది పేదల కళ్ళల్లో ఆనందం చూడడం మరియు అలాగే ఫ్రీ బస్సు మహిళలకు.. ఉచిత కరెంటు 500 కే గ్యాస్ రెండు లక్షల వరకు రుణమాఫీ. ఇలాంటి పథకాలు ఎన్నో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నప్పటికీ.. బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎక్కడ పేదలకు న్యాయం లేదు కానీ కాంగ్రెస్ ప్రభుత్వంలో మంచి పని చేస్తుంటే అడ్డుకునే



ప్రయత్నాలు చేస్తున్నారు ఇలాంటి ప్రయత్నాలు అన్నీ కూడా మానుకోవాలని పేదల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పటికీ కొనసాగుతుందని డైనమిక్ లీడర్ నరసింహ చారి తెలియజేశారు

# ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు



- 10వ తరగతిలోఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు ప్రోత్సాహకంగా బహుమతులు అందజేసిన డాక్టర్ ఆనంద్ సార్ సంగారెడ్డి జిల్లా మెడికల్ కాలేజీ ప్రొఫెసర్, ప్రముఖ యూరాలజిస్ట్.

**నేటి సాక్షి (భూమయ్య మెదక్ జిల్లా. కొల్చారం :** మెదక్ జిల్లా కొల్చారం మండలం వరిగుంతం గ్రామంలో జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్ ముందుగా అందరికీ 79వ స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు.ప్రతీ సంవత్సరంలాగే ఈ సంవత్సరం కూడా డాక్టర్ ఆనంద్ సార్ సంగారెడ్డి జిల్లా మెడికల్ కాలేజీ ప్రొఫెసర్, ప్రముఖ యూరాలజిస్ట్ వరిగుంతం గ్రామ ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన స్వతంత్ర దినోత్సవ కార్యక్రమంలో ఆయన హాజరై విద్యార్థి, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రపంచాన్ని, మన బతుకులను మార్చే విలువ ఒక్క చదువూ ఒక్కటే అని, జీవితంలో ఎదగాలంటే కొన్ని విషయాలను దృష్టిలో పెట్టుకోవాలని అవి క్రమశిక్షణ, ఏదైనా ఒక విషయం మీద దృష్టిపెట్టడం, ఆ విషయం మీద స్తిరత్వంగా ఉ ఒడడం, అనవసరమైన విషయాలను త్యాగం చేయడం,మిమ్మల్ని మీరు ఆత్మనియంత్రణ చేసుకోవడం,విజయాలు చేరువయ్యే వరకు ఓపికగా ఉ ఒడడం నేర్చుకోవాలి అని ఆయన విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఆయన మూడు సంవత్సరాల నుండి 10వ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు ప్రోత్సాహకంగా మొదటి బహుమతిగా ఆయన ప్రతినిధులు అంబేద్కర్ యువజన సంఘం నాయకులు 5000₹ ,రెండవ, మూడవ స్థానంలో ఉన్న విద్యార్థులకు 2500₹, 2500₹ ప్రోత్సాహకంగా ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో మొదటి బహుమతిగా ఒ5000₹ రూపాయలు ,రెండవ,మూడవ స్థానంలో ఉన్న విద్యార్థులకు 2500₹,2500₹ రూపాయలు ప్రోత్సాహకంగా ఇవ్వడం జరిగింది. అంబేద్కర్ యువజన సంఘానాయకులు, వరిగుంతం గ్రామ ప్రజలు, నాయకులు హాజరయ్యారు.

# మహేశ్వరం మోడల్ స్కూల్ చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శన

- విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు అందజేత.
- త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన ముఖ్యమంత్రి సలహాదారు నరేందర్ రెడ్డి.

**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం ,ఆగస్టు 15 :** రంగారెడ్డి జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కొంగరకలాన్ లో శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి.పండుగ వాతావరణంలో పంద్రాగస్టు కార్యక్రమాలు కొనసాగాయి.జిల్లా యంత్రాంగం విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేసింది. ముఖ్యమంత్రి సలహాదారు (ప్రజావ్యవహారాలు) వేం నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.అంతకుముందు పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించిన ముఖ్యమంత్రి సలహాదారు (ప్రజావ్యవహారాలు) వేం నరేందర్ రెడ్డి పుర ప్రముఖులను, అధికార అనధికారులను కలిసి స్వాతంత్ర్య దినోత్సవ శు భాకాంక్షలు తెలియజేశారు.జిల్లా ప్రగతి నివేదికను వివరిస్తూ ప్రజలనుద్దేశించి ప్రసం గించారు. గ్రామాణాభివృద్ధి, అటవీ శాఖ, హౌసింగ్, సంక్షేమ శాఖలు, సివిల్ సప్లయ్, వైద్యఆరోగ్య శాఖ, విద్యాశాఖ, అగ్నిమాపక, ఐసిడిసి శాఖలకు సంబంధించి శకటాలు తిలకించిన అనంతరం పరిశ్రమలు ,గ్రామాణాభివృద్ధి, వ్యవసాయం, ఉద్యానవన, పౌర సరఫరాలు, విద్యుత్ శాఖలకు సంబంధించి ఏర్పాటు చేసిన స్టాల్స్ ను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన అనంతరం తిలకించారు. ఉత్తమ సేవలు అందించిన జిల్లా పౌర సంబంధాల అధికారి ( డిపిఆర్ఓ ) పి.సి.వెంకటేశం, కార్యాలయ సిబ్బంది అబ్దుల్ అజీజ్ (టైపిస్ట్),లియాకత్ అలీ (ఆఫీసు సబార్డినేట్),ఇతర జిల్లా అధికారులకు,ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు అందజేశారు.పదవ తరగతి,ఇంటర్ లో అధిక మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు



ప్రోత్సాహకాలు అందజేశారు. పంద్రాగస్టు వేడుక సందర్భంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరింపజేశాయి.ఎదనిండా దేశ భక్తిని నింపుకుని జాతీయ స్ఫూర్తి పెంపొందేలా ఆకట్టుకునే రీతిలో సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించి ఆహుతుల మన్ననలు అందుకున్నారు.కె.జి.బి.వి.స్కూల్ ఆమన్ గల్, మోడల్ స్కూల్ మహేశ్వరం,ఎ.వి.న్ ఇంటర్నేషనల్ స్కూల్, హయాత్ నగర్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తుక్కుగూడ, ఢిల్లీ పబ్లిక్ స్కూల్ నాదర్ గుల్,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇబ్రహీంపట్నం విద్యార్థులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా చిన్నారులను ముఖ్య అతిథితో పాటు అతిథులు, జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేకంగా అభినందించారు.ఈ వేడుకల్లో ఎమ్మెల్సీ ఏ.వి.ఎన్ రెడ్డి, శాసన సభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి, వీర్లపల్లి శంకర్, టీయూఎఫ్ఐడిసి ఛైర్మన్ చల్లా నర్సింహా రెడ్డి,జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి, జిల్లా గ్రంధాలయ సంస్థ ఛైర్మన్ మధుసూదన్ రెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి, మహేశ్వరం డిసిపి సునీతా రెడ్డి,జిల్లా రెవిన్యూ అధికారి సంగీత, కలెక్టరేట్ ఏ.ఓ. సునీల్, ప్రజా ప్రతినిధులు,అన్ని శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది, ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు...

# బీజేపీ ఆధ్వర్యం లో బైక్ ర్యాలీ



**నేటి సాక్షి, కోటపల్లి:** 79వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా హర్ ఘర్ తిరంగా బిజెపి కేంద్ర రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు దుర్గం అశోక్ చెన్నూరు నియోజకవర్గ బిజెపి పార్టీ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఈరోజు కోటపల్లి మండల కేంద్రం నుండి సర్వాయిపేట ఎస్సవాయి ఎడగట్ట పిన్నారం మీదుగా పారుపెల్లి వరకు బైక్ ర్యాలీ తీయడం జరిగినది. ఈ కార్యక్రమంలో కోటపల్లి మండల బిజెపి పార్టీ మండల అధ్యక్షురాలు పెద్దింటి స్వప్న పున్నం చందు, కోటపల్లి మండల బిజెపి పార్టీ మాజీ అధ్యక్షులు మండల ఎన్నికల కన్వీనర్ మంత్రి రామయ్య, బిజెపి పార్టీ సీనియర్ నాయకులు కాసెట్టి నాగేశ్వరరావు మండల జనరల్ సెక్రెటరీ లు కందుల వెంకటేష్, వడ్లకొండ రాజేష్, మండల ఉపాధ్యక్షులు ఇప్ప సంపత్, పెద్దింటి లక్ష్మణ్, తిరుపతి, వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు రాళ్ల బండి శ్యాంసుందర్, కాసెట్టి రాకేష్, దుర్గమ్ మహేష్, ఆలం ప్రవీణ్ కుమార్, జిమిడి రాజబాబు, సుంకే నాగేష్, గజ్జల తిరుపతి, గజ్జల శంకర్, గుర్రం నారాయణ, నాసాని మల్లయ్య, దుర్గం నరసింహులు, కోడిపె మహేష్, మండల కార్యదర్శి దుర్గం సంధ్య, ఆరె మల్లయ్య, గోదారి శ్రావణ్ కుమార్, సేగం చంద్రయ్య, కామెర శశిపాల్, కొఠారి రాజమదనయ్య, మండల కోశాధికారి గాడి పెల్లి బాపు, కొండ గొర్ల రాజేందర్, కొండగొర్ల జెయాకర్, కరిపిత తిరుపతి, జనగామ రామయ్య, సిర్స గ్రామం నుండి అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# స్వతంత్ర దినోత్సవ పతావిష్కరణ చేసిన కార్పొరేటర్ బన్నాల



**నేటి సాక్షి ఉప్పల్ ఆగస్టు 16 :** 79వ స్వతంత్ర దినోత్సవనీ పురస్కరించిన కార్పొరేటర్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్.79వ స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని చిలుక నగర్ డివిజన్లోని పలు కాలనీలో బస్తీల్లో ముఖ్య అతిథులుగా విచ్చేసి జాతీయ జెండాను ఆవిష్కరించిన చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్,ముందుగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తో కలిసి మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం కార్పొరేటర్ కార్యాలయంలో చిల్కానగర్ చౌరస్తాలో బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యుల తో కలిసి జండా ఆవిష్కరించారు.డివిజన్లోని బీరప్ప గడ్డ లైబ్రరీ వద్ద, సౌత్ ప్రశాంత్ నగర్ లో, ఇందిరానగర్ కాలనీలో, అంబేద్కర్ నగర్ గవర్నమెంట్ స్కూల్లో, బ్యాంక్ కాలనీలో, సాయిరాం నగర్ కాలనీలో, న్యూ రామ్ నగర్ లో, చిల్కానగర్ గుట్టపై నవోదయ వెల్ఫేర్ అసోసియేషన్ సకినాల చందు ఫరీద్ ఏర్పాటు చేసిన జాతీయ జండాలను ఆవిష్కరించారు కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు, మహిళలు వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు వారి కమిటీ సభ్యులు, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్, కాలనీ సభ్యులు పాల్గొన్నారు.

# బేగంపేట్ గ్రామంలో చిన్నారుల సంస్కృతిక ప్రదర్శనలు

### అహుతులను అలరించిన చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు




**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 15:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం బేగంపెట్ గ్రామంలో లో 79 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగ వుడ్ అండ్ డీడ్ ఇండియా స్కూల్ బేగంపేట గ్రామంలో జాతీయ పతాకాన్ని ప్రిన్సిపాల్ సంధ్యా రాణి ఎగురవేశారు.ఈ సందర్భంగా పి.ఇ.టి. నవీన్ సార్ మాట్లాడుతూ దేశం కోసం ఎంతో స్వాతంత్ర్య సమరయోధులు త్యాగాల ఫలితమే స్వాతంత్ర్యం అన్నారు..బ్రిటీష్ వారిని ఎదిరించిన అనేక మంది పోరాట యోధులను స్ఫూర్తిగా తీసుకోవాలని దేశ ప్రజలకు స్కూల్ లో ఉపాధ్యాయులు సిబ్బంది సిబ్బంది పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శనివారం
16 ఆగస్టు 2025


# ఆత్మకూరు లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**నేటి సాక్షి ఆత్మకూర్ :** ఆత్మకూరు మండలంలో ప్రజలు అధికారులు యువజన సంఘాలు 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు .ఆత్మకూర్ మండల పరిషత్ ఆఫీసులో ఎంపీడీవో ఏం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో మండల స్పెషల్ ఆఫీసర్ డి నిర్మల జెండా ఆవిష్కరించారు.ఎమ్మార్వో ఆఫీసులో తహసిల్దార్ జగన్మోహన్ రెడ్డి జెండా ఆవిష్కరించి ప్రజలకు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై తిరుపతి సిబ్బందితోపాటు సర్కిల్ ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్ జెండా ఆవిష్కరించారు . గూడెపహాడ్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో మార్కెట్ చైర్మన్ కమిటీ సభ్యులతో కలిసి బీరం సునంద సుధాకర్ రెడ్డి జెండా ఆవిష్కరించారు వీటితోపాటు గ్రామాల్లో గ్రామ స్పెషల్ ఆఫీసర్లు పంచాయతీ కార్యదర్శులు జెండాల ఆవిష్కరించి స్వాతంత్ర దినోత్సవ వేడుకల గురించి ప్రజలకు వివరించారు గ్రామాల్లో యువజన సంఘాలు ఆటో డ్రైవర్లు కుల సంఘాలు ఆధ్వర్యంలో మూడు రంగుల జెండా రెపరెపలాడింది దీనితో గ్రామాల్లో పండుగ వాతావరణం ఏర్పడింది వివిధ రాజకీయ పార్టీలు టిఆర్ఎస్ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు లేతకుల సంజీవరెడ్డి బిజెపి పార్టీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి జెండా ఆవిష్కరించారు. ఈపలు కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కమలాపురం రమేష్ వర్కింగ్ ప్రెసిడెంట్ పరికరాల వాసు .ఉత్తమ సర్పంచ్ అవార్డు గ్రహీత పర్వతగిరి రాజు .కాంగ్రెస్ పార్టీ యూత్ మండల అధ్యక్షులు తనుగుల సందీప్ .తో పాటు స్థానిక సర్పంచులు జడ్పీటీసీలు మాజీ ఎంపీటీసీలు ఎంపీపీలు అందరు కలిసి ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఆత్మకూరు మండలంలో ఘనంగా జరుపుకున్నారు.

# సింగరేణి జియం కార్యాలయంలో స్వతంత్ర దినోత్సవం వేడుకలు




**నేటి సాక్షి గోదావరిఖని (రమేష్) :**రామగుండం ఏరియా 1కార్యలయము 79వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు అత్యంత వైభవముగా నిర్వహించడం జరిగినది. ఇట్టి కార్యక్రమములో ముఖ్య అతిథిగా హాజరయిన ఆర్.జి 1 ఏరియా జిఎం డి.లలిత్ కుమార్.విశిష్ట అతిథులుగా ఆర్జీ.1 సేవా అధ్యక్షురాలు శ్రీమతి డి. అనిత లలిత్ కుమార్ హాజరయి జాతి పితామహత్మ గాంధీ చిత్ర పటానికె పూల మాల వేసి, కొబ్బరి కాయ కొట్టి, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, అనంతరం ఎస్అండ్పిసి చేపట్టిన మార్చ్ పాస్ట్ పరేడ్ ద్వారా గౌరవ వందనం స్వెకరించడం జరిగినది. సందర్భముగా ముఖ్య అతిథి ఆర్జీ -1 జియం మాట్లాడుతూ... ఆర్జీ-1 ఏరియా ఉత్పత్తి ఉత్పాదకతా మరియు ఆర్జీ-1 ఏరియాలో చేపట్టిన పలు సంక్షేమ కార్యక్రమముల గురించి తెలియజేసారు. 79వ స్వాతంత్ర దినోత్సవ వెడుకల సందర్భముగా ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికయిన 9 మంది ఉద్యోగులను శాలువాలు మరియు జ్ఞాపకము బహుకరించి వారివి సన్మానించటం జరిగింది. 1). . సుందిళ్ళ ఎల్లయ్య, టెండాల్, జిడీకే 1& 3 ఇంక్లైన్, 2). పల్లె శ్రీకాంత్ యాదవ్, సపోర్ట్ మెన్ జిడికే 1 & 3 ఇంక్లైన్,3). అన్నెపు సుధాకర్, లైన్ మెన్, జిడికే 2 & 2 ఎ ఇంక్లైన్ ,4). పంజాల రవి సపోర్ట్ మెన్, జిడికె 2 & 2 ఎ ఇంక్లైన్,5). నామని శ్రీనివాస్, ఇ.పి ఆపరేటర్, జిడీకే ఓసి 5, 6). యండి షబ్బీర్ అహ్మద్ జనరల అసిస్టెంట్ జిడీకే ఓసి 5, 7). మొదుంపల్లి రామస్వామి, ఎలెక్ట్రిషన్, జిడికె 11 ఇంక్లైన్, 8). జక్కుల శ్రీనివాస్ యస్.డి.యల్/యల్ హెచ్ డి ఆపరేటర్, జిడికె 11 ఇంక్లైన్, 9). బుదిమ సమ్మయ్య, జనరల అసిస్టెంట్ జిడికె సియస్.పి -1, వీరిని జియం ప్రత్యేక ముగా అభినందించారు. ఉత్తమ యస్.సి.డబ్ల్యూఎ ఉద్యోగిగా ఎంపికయిన రౌతు లక్ష్మినారాయణ ఇ.పి ఆపరేటర్, జిడీకే ఓసి 5 కొత్తగూడెం ప్రధాన వేడుకలలో సన్మానించడం జరుగుతుంది. భారతీ యులంతా ఐక్యమ త్యంగా కలసి మెలిసి ఉండాలని, కుల, మత, జాతి బేదాలు లేకుండా భారతీయులంత ఒకటే అనే సిద్ధాంతం ముందుకు సాగాలని, త్వరలోనే దేశం కూడా అభివృద్ధి చెందిన దేశంగా మారుతుందని, ప్రతి ఒక్క భారతీయుడు దేశభక్తిని కలిగి ఉండాలని, దేశ ఔన్నత్యాన్ని నలువైపుల చాటడానికె ప్రతి ఒక్కరూ విధిగా కృషి చేయాలని, అలాగే సింగరేణి కాలరీస్ కంపెనీ ఈ సంవత్సర వార్షిక ఉత్పత్తి లక్ష్యాలను సాధించడానికి ప్రతి ఒక్క ఉద్యోగి కష్టపడి, అంకిత భావంతో, కలసి మెలసి పనిచేసి రక్షణతో ఉత్పత్తి సాధించి, దేశ ప్రగతిలో మన వంతు కర్తవ్యాన్ని చాటుకోవాలని తెలియజేస్తూ అందరికే 79వ స్వాతంత్ర దినోత్సవ శు భాకాంక్షలు తెలియ జేశారు. అనంతరం వివిధ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు చేసిన దేశభక్తి సాంస్కృతిక నృత్యాల కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఇందులో సింగరేణి హైస్కూల్, సెక్టార్ హార్ట్ హైస్కూల్, సెంట్ పాల్ హైస్కూల్, ఉషోదయ,శ్రీరామ హైస్కూల్, వివేకానంద స్కూల్, జెడ్.పి గర్ల్స్ హై స్కుల్ విద్యార్థులు పాల్గొన్నారు ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న ఎఐటియుసి బ్రాంచి సెక్రటరీ అరెల్లి పోశం, జీఎం క్వాలిటీ భైద్య, సిఎంఓఏఐ నాయకులు కోల మల్లేశం, ఇంచార్జ్ ఎస్ఓటు జిఎం రమేష్, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, ఏరియా ఇంజనీరు పి.రమేష్, ప్రాజెక్ట్ అధికారి రమేష్, 11 గ్రూప్ ఏజెంట్ చిలక శ్రీనివాస్, డిజీఎం వర్క్ షాప్ జితేందర్ సింగ్, డిజీఎం ఫారెస్ట్ కర్ణ, ఏరియ సెక్యూరిటి అధికారి వీరారెడ్డి,సాంబశివ రావు, జి.ఎల్.రాజు, ఎస్.సి వసంత్ కుమార్, డి.వై.పిఎం వేణు, సినియర్ పీఓ లు శ్రావణ్ కుమార్, హనుమత్ రావు మరియు గనుల మేనేజర్లు, ఫిట్ సెక్రటరీలు, సంక్షేమ అధికారులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.

# ఎందరో మహానుభావుల పోరాటమే దేశ స్వాతంత్ర్యం



- ఖనిలో జాతీయ జెండా ఆవిష్కరించిన వ్యాళ్ల హరీష్ రెడ్డి
- కెసిఆర్ ఆలోచనా పోరాట త్యాగాలతోనే తెలంగాణ

**నేటి సాక్షి గోదావరిఖని (రమేష్) :** గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో రామగుండం నియోజకవర్గం బిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం ఎర్పాటు చేసిన 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాళ్ల హరీష్ రెడ్డి పాల్గొని జాతీయ పతాకా విష్కరణ చేశారు. అనంతరం స్వీట్లు పంచారు. సందర్భం గా హరీష్ రెడ్డి మాట్లాడుతూ... ఎందరో మహా నుబావుల త్యాగ ఫలితమే దేశ స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. అదే స్ఫూర్తితో తెలంగాణ యువకుల ఆరాధ్య దైవం కేసిఆర్ ఆలోచన రూపకల్పనతో శాంతియుత ఉద్యమం ద్వారా తెలంగాణ సాధించు కున్నామని, అభివృద్ధి చేస్తున్న సమయంలో అబద్ధాలు హామీలతో గద్దెనెక్కిన రేవంత్ సర్కార్ తెలంగాణ ప్రజలను రైతులను హామీలు అమలు చేయక నట్టేట ముంచిందని ఆరోపించారు. రామగుండం నియోజకవర్గం లో కూడా పేద ప్రజల వైద్యానికి 500 కోట్ల రూపా యలతో వైద్య కళాశాల అనుబంధంగా ఆసుపత్రి నిర్మాణం తో ఈ ప్రాంత ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందించే ఒదుకు కృషి చేశారని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు పరచక కాంగ్రెస్ ప్రభుత్వం చతికిల పడ్డదని ఇంకా మాయమాటలు చెప్పేందుకు ప్రయత్నిస్తుందని అన్నారు. తిరిగి బంగారు తెలంగాణ సాధనకు కెసిఆర్ మరోమారు ముఖ్యమంత్రి కావడమే తెలంగాణ ప్రజల ముందున్న కర్తవ్యం అని ఆ దిశగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.రామగుండం మాజి ఆప్షన్ నెంబర్ తస్నిమ్ భాను జాహిద్ పాషా, పోలాడి శ్రీనివాసరావు, నడిపెల్లి సాయికుమార్, అనుముల కళావతి, పర్స స్వాతి, కొండ సురేష్, బూరుగు వంశీకృష్ణ, ఉస్మాన్, మోబిన్, పోయిల రవి, ఉదయ్, కడార్ల శ్రీధర్, రోడ్డ సంపత్, గుంపుల లక్ష్మి, అల్లి గణేష్, షరీఫ్, వాసాల రమేష్, శ్యామ్, యుగంధర్, మోయిన్ తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**నేటి సాక్షి, జగిత్యాల ప్రతినిధి:గుండ ప్రశాంత్ గౌడ్ :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రం లో శుక్రవారం 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు పడాల జలందర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రిటీష్ పాలన నుండి మనకు స్వాతంత్ర్యం లభించి నేటితో 78 ఏళ్లు పూర్తి చేసుకుంది. ఈ సుదీర్ఘ ప్రయాణంలో దేశం ఎన్నో రంగాలలో అభివృద్ధి సాధించింది. ఈ శుభ సందర్భంలో మన స్వాతంత్ర్య సమరయోధుల గొప్ప త్యాగాలను మనం తప్పకుండా గుర్తు చేసుకోవాలి అని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో .ఈ కార్యక్రమం లో సంఘం అధ్యక్షులు పడాల జలందర్ గౌరవ అధ్యక్షులు బోనగిరి మల్లారెడ్డి ప్రధాన కార్యదర్శి గురిజాల బుచ్చిరెడ్డి సలహా దారు రాపెల్లి గంగన్న గంగుల సత్యం.కోశాధికారి అప్పల మధు కట్ట మహేష్ పుప్పాల మహిపాల్ బోనగిరి భాస్కర్ రంగు స్వామి పడాల తిరుపతి పడాల సత్యం పడాల శ్రీను గంగుల యాదగిరి బండారి బిక్కయ్య గాదె శంకర్ తదితరులు పాల్గొన్నారు

# మెట్పల్లి డివిజన్ నూతన కార్యవర్గం ఎన్నిక



**నేటి సాక్షి, జగిత్యాల ప్రతినిధి:( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** జగిత్యాల జిల్లా కేంద్రంలోని తెలంగాణ నాల్గవ తరగతి జగిత్యాల జిల్లా మెట్పల్లి డివిజన్ నూతన అధ్యక్షులు కార్యవర్గంను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.అధ్యక్షులుగా ఎం.లత నియామకం నూతన అధ్యక్షులు,కార్యవర్గంకు నియామక పత్రం అందజేసిన జిల్లా అధ్యక్షులు బి.చంద్రయ్య ఈ కార్యక్రమంలో సహ అధ్యక్షుడు చంద్రశేఖర్,ఉపాధ్యక్షులు పి.క్రాంతి కుమార్,ఉపాధ్యక్షులు లత,జి. గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**జెండా ఎగురవేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**



**నేటి సాక్షి ఉప్పల్ ఆగస్టు 15 :** చిల్కానగర్ డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు,తెలంగాణ ఉద్యమకారుడు పిట్టల నరేష్ ముదిరాజ్ అధ్వర్యంలో చిల్కానగర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన జాతియజెండా అవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చిల్కానగర్ లోని స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి జాతీయ జెండా ఎగురవేయడం జరిగింది ఈ కార్యక్రమంలో చిల్కానగర్ డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యర్తలు మహిళానాయకురాళ్లు ఉద్యమకారులు యువజన నాయకులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పంద్రాగస్టుజెండా ఎగరవేసిన...


**డైనమిక్ లీడర్ నరసింహ చారి**

**రాచులూరు గ్రామంలో.. గ్రామ శాఖ అధ్యక్షుడు ఊదరి మహేష్ యాదవ్**



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 15:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం రాచూరు గ్రామంలో డైనమిక్ లీడర్ నరసింహ చారి కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో.. పంద్రాగస్టు జండా కార్యక్రమంలో డైనమిక్ లీడర్ నరసింహ చారి పాల్గొని రాచూరి గ్రామ అధ్యక్షుడు ఉదరి మహేష్ యాదవ్ చేతుల మీదుగా జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో.. పార్టీ నాయకులు కార్యకర్తలు యువకులు , పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# ఘనంగా స్వతంత్ర దినోత్సవం వేడుకలు



**నేటి సాక్షి ఉప్పల్ ఆగస్టు 15 :** రామంతాపూర్ మెయిన్ రోడ్డులో రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద,రామంతాపూర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో, సత్యనగర్,ె కసిఆర్ నగర్, శ్రీరామణపురం,చర్చి కాలనీ, దేవేందర్ నగర్ కాలనీ జాతీయ జెండావిష్కరణ చేసిన ఎంపీఆర్ ఉప్పల్ నియోజకవర్గం లో ఘనంగా స్వతంత్ర దినోత్సవం వేడుకలను నిర్వహించారు. కాలనీల్లో బస్తి లలో జరిగిన వేడుకలకు ముఖ్య అతిథిగా ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి విచ్చేసి జాతీయ జెండాను ఎగురవేశారు రామంతాపూర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆయా కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులతో కలిసి జెండాలను ఎగురవేయడం జరిగింది.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..


# రామగుండము కమిషనరేట్ లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

- రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో త్రివర్ణ పతకాన్ని ఆవిష్కరించిన సిపి



**నేటి సాక్షి గోదావరిఖని (రమేష్) :** స్వాతంత్ర్య సమరయోధుల ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి భవిష్యత్తు తరాలకు మంచి అభివృద్ధిని అందించాలి రామగుండము కమిషనరేట్ కార్యాలయం నందు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఐపిఎస్., స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. సాయుధ పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గౌరవ వందనాన్ని పతాకానికి అందిస్తూ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి సిబ్బందికి శుభాకాంక్షలు తెలియ జేశారు.సందర్భంగా సీపీ మాట్లాడుతూ... రామగుండము కమీషనరేట్ ప్రజలకు పోలీస్ అధికారులకు, సిబ్బందికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు భారతదేశ మంతటా ఈరోజు ఆనందంగా జరుపు కుంటున్న స్వాతంత్ర్య దినోత్సవానికి ఎంతో ప్రాముఖ్యత ఉందని బారత దేశపు ప్రజలకు ఒక అందమైన ప్రశాంతమైన జీవితాన్ని ఇవ్వడానికి ఎంతో మంది త్యాగధనుల పుణ్యఫలం స్వాతంత్ర్య సమరయోధుల ప్రాణత్యాగం వలన స్వాతంత్ర్య సిద్ధించిందని ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. భవిష్యత్తు అభివృద్ధిని సాధించి చూపించాలన్నారు. స్వాతంత్ర్య వచ్చిన తర్వాత సుపరిపాలనలో మన దేశం ఎంతో అభివృద్ధి చెందిందని, సర్వస్వం అర్పించి మనకు స్వేచ్ఛను కల్పించిన త్యాగధనులకు మనస్పూర్తిగా అంజలి ఘటిస్తూ దేశానికి అంకితం కావడంలోనే ప్రతి మనిషికి సార్థకత లభిస్తుందని అన్నారు. పోలీసు అధికారులుగా మనమంతా జాతి సమగ్రతకై, శాంతి సమాజ స్థాపనకై తద్వారా ప్రజల అభివృద్ధికి బాటలు వేసేందుకు దృఢనిశ్చయంతో పని చేయాలని, ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ నీతి నిజాయితీగా సేవలు అందించాలని తెలిపారు. ప్రజలకు పోలీసులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజలు ప్రశాంత వాతావరణంలో జీవనం గడిపే విధంగా చూస్తాం అన్నారు. సందర్భంగా విధి నిర్వహణ లో అత్యుత్తమ ప్రతిభను కనబరిచిన పోలీసు అధికారులకు, సిబ్బందికి ప్రసంశ పత్రాలను అందించారు. కార్యక్రమం లో గోదావరి ఖని ఏసీపీ రమేష్, స్పెషల్ బ్రాంచ్ ఎసిపి మల్లారెడ్డి, ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాస్ , ఎ ఓ శ్రీనివాస్, సీఐ లు, ఎస్ఐ లు, రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు శ్రీనివాస్, వామన మూర్తి, సూపరిం టెండెంట్ ఇంద్రసేనారెడ్డి సందీప్ సంధ్య, సిసి హరీష్ వివిధ వింగ్స్ , సిపిఓ, ఎ ఆర్ స్పెషల్ పార్టీ, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# మహనీయుల ప్రాణ త్యాగాల ఫలితం స్వాతంత్ర్యం



- బిఆర్ఎస్ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే
- గాంధేయ మార్గంలో తెలంగాణ సాధించిన మహా నాయకులు కేసీఆర్

**నేటి సాక్షి గోదావరిఖని (రమేష్) :** ఎందరో మహనీయుల ప్రాణ త్యాగాల ఫలితమే భారతదేశానికి స్వాతంత్ర్యమని వారి ఆశయాల సాధన కోసం ప్రతి పౌరుడు కృషి చేయాలని రామగుండం మాజీ శాసనసభ్యులు కోరుకంటి చందర్ పిలుపునిచ్చారు. 79 వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని గోదావరిఖని ప్రధాన చౌరస్తాలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాలను మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఎగరవేశారు. సందర్భంగా మాట్లాడుతూ... ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని కెసిఆర్ గాంధేయ మార్గంలో ఎలాంటి హింసకు తావు లేకుండా స్వాతంత్ర్యం తీసుకువచ్చారని చెప్పారు. కెసిఆర్ పాలనలో 10 సంవత్సరాల పాటు తెలంగాణ రాష్ట్ర అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు సాగిందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నీ తుంగలో తొక్కి ప్రజలను మోసం చేస్తుందని అన్నారు. రామగుండం నియోజకవర్గం ప్రజలకు 79 వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమం లో మాజీ కార్పోరేటర్లు కల్వచర్ల కృష్ణ వేణి గాదం విజయ,పెంట రాజేష్, గోపు అయులయ్య యాదవ్, నడిపెల్లి మురళీధర్ రావు, అచ్చ వేణు ,వడ్డెపల్లి శంకర్,చెలకలపల్లి శ్రీనివాస్, నీరటి శ్రీనివాస్, పిల్లి రమేష్, యాసర్ల తిమె[illegible]తి, మేతుకు దేవరాజ్, నూతి తిరుపతి, నారాయణదాసు, మారుతి, గుంపుల లక్ష్మి, కనకలక్ష్మి, సట్టు శ్రీనివాస్, దొమ్మేటి వాసు, బుర్ర వెంకటేష్, ఆవునూరి వెంకటేష్, కిరన్, జీ రామారాజు, బచ్చాల రాములు తదితరులు పాల్గొన్నారు.

# కలిసి కట్టుగా పనిచేస్తేనే సమస్యల పరిష్కారం

- ప్రెస్ క్లబ్ జేఏసీ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**నేటి సాక్షి, రాయికల్ :** కలిసికట్టుగా పనిచేస్తేనే సమస్యల పరిష్కారం లభిస్తుందని,దానికి అనుగుణంగా పాత్రికేయు లందరూ సమిష్టిగా సమస్యల పరిష్కారం కోసం ఉ ద్యమించాలని రాయికల్ ప్రెస్ క్లబ్ జేఏసీ మండల అధ్యక్షులు వాసరి రవి అన్నారు.రాయికల్ పట్టణంలోని ప్రెస్ క్లబ్ జేఏసీ కార్యాలయంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాత్రికేయులంతా కలిసి సమిష్టిగా జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ జేఏసీ మండల అధ్యక్షుడు రవి మాట్లాడుతూ పాత్రికేయ రంగంలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరు సమాజ శ్రేయస్సుతో పాటు,వ్యక్తిగత కుటుంబ శ్రేయస్సు కోసం కృషి చేయాలని అన్నారు.అనంతరం జాతీయ జెండా ఆవిష్కరణ చేసి,స్వీట్ల పంపిణీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ జేఏసీ ప్రధాన కార్యదర్శి కడకుంట జగదీశ్వర్, ఉపాధ్యక్షులు చింతకుంట సాయి కుమార్, సంయుక్త కార్యదర్శి గంగాధరీ సురేష్, సీనియర్ పాత్రికేయులు సింగిడి శంకరయ్య, పటేల్ నరేందర్ రెడ్డి, బొంగొని శ్రీనివాస్, ఏనుగంటి రవి,ఎండి రసూల్, వాసం లింబాద్రి, సింగనీ శ్యాంసుందర్,కల్లెం శ్రీనివాస్, ఇమ్మడి విజయ్, లింబాద్రిగౌడ్, కిరణ్, మల్లేష్, రాజు, గంగాధర్, ప్రవీణ్, రాజేష్,షాకీర్, రషీద్, జితేందర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# స్త్రీ శక్తి పథకాన్ని ప్రారంభించిన మంత్రి



- చిత్తూరులో స్త్రీ శక్తి పథకాన్ని ప్రారంభించిన మంత్రి సత్య కుమార్ యాదవ్.
- ఈ కార్యక్రమంలో పాల్గొన్న చిత్తూరు ఎంపీ దగ్గు మళ్ళ ప్రసాదరావు,

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) చిత్తూరు:** జిల్లా కేంద్రమైన చిత్తూరు నగరంలోని ఆర్టీసీ బస్టాండ్ లో శు క్రవారం సాయంత్రం స్త్రీ శక్తి పథకంలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ కార్యక్రమాన్ని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రారంభించారు. అనంతరం బస్సులో మంత్రి, చిత్తూరు ఎంపీ దగ్గు మళ్ళ ప్రసాదరావు, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ లు బస్సులో ప్రయాణించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీ లో భాగంగా మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణ సదు-పాయాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని సుమారు 2.6 కోట్లమంది మహిళలు ఆడపిల్లలు ట్రాన్స్ జెండర్ల కు ఐదు రకాల ఆర్టీసీ బస్ సర్వీసులో ఉచితంగా ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ అముద, చుడా చైర్ పర్సన్ కటారి హేమలత, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, మాజీ ఎమ్మెల్యే ఏఎస్ మనోహర్ పలువురు ఆర్టీసీ అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# విధుల్లో విశిష్ట సేవలు కు సేవా పథకం

అందించిన రిటైర్డ్ ఏ ఎస్ ఐ పి లక్ష్మీనారాయణ



**నేటి సాక్షి గన్నేరువరం (బుర్ర అంజయ్య గౌడ్):** గతంలో గన్నేరువరం మండల పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐ గా విధులు నిర్వహించిన రిటైర్డ్ పి లక్ష్మీనారాయణ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా శుక్రవారం నాడు పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఐటి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు చేతుల మీదుగా సేవా పథకం అందుకున్నారు ఈ కార్యక్రమంలో సిపి గౌస్ అలం కలెక్టర్ ప్రమేల సత్పతి పోలీసులు అధికారులు పాల్గొన్నారు

# ఏఐటీయూసీ ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర దినోత్సవవేడుకలు



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం ఆగష్టు 15:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండలం తుక్కుగూడ పట్టణ కేంద్రంలో సురంగుట్ట ఆటో డ్రైవర్స్ ఏఐటీయూసీ యూనియన్ ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.జాతీయ పతాకాన్ని ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బీ.దత్తు నాయక్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ జాపాల సుధాకర్, శివన్న, ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు కొమ్మగళ్ళ రాజు,యూనియన్ ప్రధాన కార్యదర్శి సురేష్, రాములు నాయక్, గణేష్ గౌడ్ నాయక్, సురేష్ బాలు నాయక్, పాండురంగారెడ్డి, వెంకటేష్,శ్రీరాములు యూత్ తదితర యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఎదుట పంద్రాగస్టు వేడుకలు

పెద్దపులి నాగారం గ్రామంలో స్వతంత్ర దినోత్సవ వేడుకలు



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం ఆగష్టు 15:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో అంబేద్కర్ కాలనీలోని అంబేద్కర్ ఎదుట.. జాతీయ జెండా గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఆవిష్కరణ.. ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు మాజీ వార్డు సభ్యులు యువ నాయకులు వివిధ సంఘాల నాయకులు పెద్దలు చిన్నారులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

# నిండుకుండలా కోళ్లపడకల్ పతేసాగర్ చెరువు



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం ఆగష్టు 15:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం కోళ్లపడకల్ గ్రామంలో.. పతేసాగర్ చెరువును రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ నందిగామ నరసింహ,ప్రభాకర్ రెడ్డి మరియు మాజీ సర్పంచ్ నందిగామ యాదయ్య శుక్రవారం సందర్శించారు.ఇటీవల కురిసిన వర్షాల ప్రభావంతో చెరువులు నిండుకుండలా ఉన్నాయా, వారు ప్రత్యక్షంగా పరిశీలించారు.ఈ సందర్శనలో చెరువుల గట్టుల బలపాటు, నీటి ప్రవాహ మార్గాలు, చెరువు లోతు,అదనపు నీరు వెళ్ళే సౌకర్యాలు వంటి అంశాలపై సమీక్ష జరిపారు. స్థానిక రైతులు,గ్రామ పెద్దలు ఈ నీటి నిల్వ వలన పంట సాగుకు ఉపయోగం అవుతుందని,భూగర్భ జలాల స్థాయి పెరుగుతుందని తెలియజేశారు.అధికారులు చెరువుల సంరక్షణకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శనివారం
16 ఆగస్టు 2025



# సామాజిక ఓట్ల తొలగింపు ప్రజాస్వామ్యానికి ప్రమాదం

- బీజేపీ ఓట్ల చోరీ మానుకోవాలి.
- భారత్ పై ట్రంపు సుంకలాలు వెనక్కిటిస్కోవాలి




**నేటి సాక్షి వికారాబాద్:** వికారాబాద్ జిల్లా కేంద్రంలో సిపిఎం ముఖ్య కార్యకర్తల జిల్లా సమావేశం రామకృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఆర్ వెంకట్రాములు పాల్గొని మాట్లాడుతూ దేశంలో రాజ్యాంగానికి, ఓటు హక్కుకు ప్రమాదం ఏర్పడింది. అమెరికా ఇండియాపై విధించిన సంకల పన్నులు వెన్నకి తీసుకోవాలి. ఎన్ డి ఏ కుటుమీ భాగస్వామిగా ఎన్నికల కమిషన్ తయారైంది. జాతీయ భావాన్ని, రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది అన్నారు. బిజెపి నాయకులు ఆధునిక కాలానికి అనుగుణంగా సూటుబోటు చేసుకున్న, వారి మనసులో ఫూడల్ భావాలు ఉన్నాయి. అని విమర్శించారు. బీజేపీ రాచరిక వ్యవస్థను తేవాలని భావిస్తున్నారు. దేశంలో అనేక మతాలు భాషలు ఆహారపు అలవాట్లు సాంస్కృతిక సంప్రదాయలు ఉన్నాయి. తాత్వికాసింతన కల్పిస్తూనే జాతీయ భావన అవుతుం దన్నారు. కానీ బిజెపి సంకుచిత ధోరణితో భావాన్ని భాషను ఆహారాన్ని ఓ జాతికి పరిమితమై ఆలోచిస్తుందని విమర్శించారు. దేశాన్ని విడదీసి ప్రజలో ఐక్యతను విచ్ఛిన్నం చేసేందుకు కుట్ర చేస్తుందని అన్నారు. నూతన ఆలోచన నిజం పట్ల బిజెపికి నమ్మకం లేవని, మానవత్వాన్ని అంగీకరించట్లేదని చెప్పారు. ఓవైపు ట్రంపు భారత్ పై అనేక సుంకలాలు విధిస్తున్న మోడీ ప్రభుత్వం నోరు మెదపకుండా చూస్తుందన్నారు. అంటే బిజెపికి దేశ ప్రజలు అంటే రాజ్యాంగం అంటే పట్టనట్లుగా, ఓ నాజీ ఇట్లర్ పరిపాలనగా మోడీ ప్రభుత్వం తలపిస్తుంది. స్వతంత్రానికి ముందు అందరికీ ఓటు హక్కు లేదని, దేశంలో అందరికీ ఓటును రాజ్యాంగ కల్పించిందని గుర్తు చేశారు. దీనివల్ల భారత్లో అధ్యక్షత తరహాలో పాలన కాకుండా పార్లమెంటరీ ప్రజాస్వామ్యం అమలులో ఉందన్నారు. కానీ మోడీ పాలనలో రాజ్యాంగ వ్యవస్థలు నిర్వీర్యం అవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అందుకే మనమందరం భారతీయులం భారతదేశ సర్వ బహుమతికారాన్ని కాపాడుకునేందుకు, అమెరికా ట్రంప్ భారతదేశంపై విధిస్తున్న సుంకోలాలకు పనులకు వ్యతిరేకంగా, మోడీ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకునేందుకు మనమందరం పోరాటాలకు సిద్ధం కావాలని, ప్రశ్నించాలని, అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్, జిల్లా కమిటీ సభ్యులు వెంకటయ్య, రామకృష్ణ, చంద్రయ్య, సుదర్శన్, నవీన్, నరసమ్మ,నాయకులు మల్కయ్య హబీబ్, రఘు లక్ష్మయ్య ,శ్రీనివాస్ యాదయ్య, సత్తయ్య, లాలయ్య, సత్యాయ్య మహిపాల్ రెడ్డి, అనసూయ, రాజు, ఉలెందర్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా79 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు



**నేటి సాక్షి గోదావరిఖని (రమేష్) :** 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఎమ్మెల్లే క్యాంప్ కార్యాలయం లో రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాగూర్ నేతృత్వంలో జెండా ఆవిష్కరణ దేశం స్వతంత్రం పొందిన 79 సంవత్సరాల గర్వకారణమైన యాత్రలో, రామగుండం నియోజకవర్గం గర్వంగా మరో అడుగు వేసింది. సందర్భంగా రామగుండం శాసనసభ్యులు, ఎం.ఎస్. రాజ్ ఠాగూర్ తాను ఆధ్వర్యం వహిస్తున్న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించి, స్వాతంత్ర్య సమర యోధులకు వినమ్రమైన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, కార్మిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, ప్రజలు పాల్గొని వేడుకను విజయవంతంగా చేసారు. జెండా ఆవిష్కరణ అనంతరం రాజ్ ఠాగూర్ ప్రసంగిస్తూ... స్వాతంత్రం అనేది మనకు భిక్షగా లభించినది కాదు. ఇది వేలాది మంది మహాన-ుభావుల త్యాగఫలితంగా లభించింది. వారు పోరాడిన విలువలపై మనం నడవాలి. రామగుండం ప్రజల అభివృద్ధే నా ప్రథమ లక్ష్యం. అభివృద్ధి, సంక్షేమం, సమానత్వం అనే మూడు సూత్రాలతో నేను ముందుకు సాగుతున్నాను అని అన్నారు.

**అభివృద్ధి పథంలో రామగుండం**

రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను వివరించుతూ మాట్లాడుతూ... రామగుండం లో విద్యుత్ నీరు, రోడ్లు, వైద్యం, విద్య రంగాల్లో అనేక ప్రాజెక్టులు అమలులో ఉన్నాయి. కేంద్రం మరియు రాష్ట్రం కలిసికట్టుగా ముందుకు వెళ్తున్నాయి. ముఖ్యంగా గిరిజనులు, బీసీలు, ఎస్సీలు, ఎస్టీల సంక్షేమం కోసం ప్రత్యేక నిధులు మంజూరయ్యాయి. యువత కోసం స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాలు, మహిళా శక్తికరణకు ప్రత్యేక పథకాలు అమలవుతున్నాయి అన్నారు.

**పాలకులదే బాధ్యత ప్రజలది పాలుపంచుకోవాలి**

ప్రజలు పాలకులతో కలిసి ముందుకు రావాలని సూచించారు. ప్రభుత్వం చేసే అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల సహకారంతోనే ఫలవంతం అవుతాయి. ప్రతి పౌరుడి బాధ్యత, దేశాభివృద్ధిలో తనవంతు పాత్ర పోషించడం. పాత సామెతే అయినా గుర్తుంచుకోవాలి సర్వజన హితాయ, సర్వజన సుఖాయ' అనే లక్ష్యంతో ముందుకెళ్లాలి అని రాజ్ ఠాగూర్ అన్నారు.

**సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి**

జెండా ఆవిష్కరణ అనంతరం స్థానిక విద్యార్థులు దేశభక్తి గీతాలు, నృత్యాలు ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు. విద్యార్థులకు పతకాలు, బహుమతులు పంపిణీ చేస్తూ వారి ప్రతిభను అభినందించారు. ఈ 79వ స్వాతంత్ర దినోత్సవం మరింత బాధ్యతతో, ఉత్సాహంతో, దేశాభిమానం, ప్రజా సంక్షేమం పట్ల అపారమైన అంకితభావంతో ముందుకు సాగాల్సిన అవసరం ఉందని రాజ్ ఠాగూర్ అన్నారు. రామగుండం రాబోయే సంవత్సరాల్లో రాష్ట్రంలో ఒక ఆదర్శ నియోజకవర్గంగా నిలవాలి ఇదే నా కల, ఇదే నా లక్ష్యం అని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ కార్పొరేటర్లు వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులు ఉన్నారు.


# దాడి చేసిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలి

**సిపిఎం నాయకుల డిమాండ్.**



**నేటి సాక్షి వికారాబాద్:** వికారాబాద్ జిల్లా ధరూర్ మండలం పరిధిలోని నాగారం గ్రామంలో హొటల్ లో ఫాస్ట్ ఫుడ్ తిని ఆయిల్ తక్కువ అయిందని హొటల్ యజమాని భారతమ్మ పై భర్త పై గ్రామస్తులపై మారణాయుధాలతో దాడిచేసి పంపేందు ప్రయత్నించిన రాస్నం హత్యాయత్నం కనాగారం గ్రామంలో హొటల్ లో ఫాస్ట్ ఫుడ్ తిని ఆయిల్ తక్కువ అయిందని బూతులు తిట్టి భారతమ్మ దాడి చేస్తుండగా అడ్డుపోయిన భర్త అంజిలయ్య పై కర్రలతో రాళ్లతో దాడి చేసి చంపేందుకు ప్రయత్నించిన రాస్నం గ్రామానికి చెందిన గంజాయి అమ్ముకునే వ్యక్తులు అనంతయ్య ముదిరాజు, బాలరాజు ముదిరాజు వీరి అనుచరులు 5మంది దాడిచేశారు. గ్రామస్తులు ఇరువురికి సర్ది చేప్పిన వినకుండా పైగా వారి అనుచరులకు ఫోన్ చేసి కార్లపై బైకులపై పిలిపించి 2వా సారి 20మందికి పైన వచి దాడి చేస్తుండగా అడ్డుపోయిన గ్రామస్తులపై కూడా మారణాయుధాలతో కట్టెలతో ఇనుప రాడ్లతో కొడుతూ చంపేందుకు ప్రయత్నించారు. గ్రామ-స్తులు అనేకమంది గాయాలపాలు అయినారు. ధరూర్ పోలీసులకు పిర్యాదు చేసిన పోలీసులు పట్టించుకోవడం లేదు. 2రోజులుగా నిందితులంకోసం గాలిస్తున్నాము అందరూ దొరికిన తరువాత కేసులు నమోదు చేస్తాము. అంటూ కాలయాపన చేస్తున్న పోలీసుల పై కూడా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి జిల్లా ఎస్ పి కలెక్టర్ కు భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్ డిమాండ్ చేశారు. గంజాయి అమ్ముకునే వ్యక్తులు హొటల్ యజమాని భారతమ్మ పై భర్త పై గ్రామస్తులపై దాడిచేసిన నిందితులపై హత్యాయత్నం కేసులు, మహిళను అవమానించి దాడి చేసినందుకు కేసులు పెట్టీ వెంటనే అరెస్టు చెయ్యాలి జైలుకు పంపాలని, లేనిచో ఆందోళనలు తీవ్రతరం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కేవీపీస్ రైతు సంఘాల నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**నేటి సాక్షి (రేగుంట ప్రసాద్)లక్షెట్టిపేట :** మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పలు రాజకీయ పార్టీల నాయకులు, ప్రభుత్వ అధికారులు, ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థలు,పలు సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలో తహసీల్దార్ దిలీప్ కుమార్, పోలీస్ స్టేషన్లో సీఐ రమణ మూర్తి, ఎంపిడిఓ సరోజ, అగ్రికల్చర్ ఏ ఓ శ్రీకాంత్, సబ్ రిజిస్ట్రార్ సాయి కుమార్, ఎస్టీఓ వసంత్ కుమార్, మున్సిపల్ కమీషనర్ సంపత్, ఐ కే పీ లో ఏ పి ఎం, వెటర్నరీ లో డాక్టర్ యాకుబ్ రెడ్డి, ఏం ఈ ఓ శైలజ, ఎక్సైజ్ ఎస్సై శంకర్, సామాజిక ఆసుపత్రిలో డాక్టర్ ఆకుల శ్రీనివాస్, ఫారెస్ట్ ఆఫీస్ లో డిఆర్ఓ సునీత,న్యాయస్థానంలో సూపరిం టెండెంట్ ఇంతియాజ్, ఉత్కూర్ చౌరస్తా లో మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణాధ్యక్షుడు ఆరిఫ్ , ఆవోపా ఆధ్వర్యంలో గాంధీ చౌక్ లో అధ్యక్షులు కొత్త కిరణ్ కుమార్, ప్రెస్ క్లబ్ లో అధ్యక్షులు బోనగిరి కుమార్లు జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం చేశారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డు లలో పార్టీలకు అతీతంగా అందరూ కలిసి జెండా ఆవిష్కరణ చేసి ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పెన్నులు పంపిణీ



**నేటి సాక్షి ఆత్మకూర్ :** ఆత్మకూరు మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా మండల కేంద్రంలో ఉన్న ఆదిత్య ఫర్టిలైజర్ యజమాని కందికొండ అశోక్ 5000 వేల రూపాయల విలువగల పరీక్ష ప్యాడులు పెన్నులు పెన్సిల్స్ ఉచితంగా పంపిణీ చేశారు విద్యార్థులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులు పరీక్షల్లో ఉతీర్ణత సాధించి కష్టపడి చదివి పై స్థాయికి ఎదగాలని విద్యార్థులకు సూచించారు సమాజానికి సేవ చేయాలని విద్యార్థులు ఎంతో ఎత్తు ఎదగాలని భారత దేశ అభివృద్ధి కోసం పాటుపడాలని దేశ భవిష్యత్తు విద్యార్థులపై ఆధారపడి ఉందని దేశానికి ఎంతో సేవ చేసి ప్రజల మన్నువలు పొందాలని విద్యార్థిని విద్యార్థులకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు స్థానిక నాయకులు తదితరులు అందరు పాల్గొన్నారు విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేసిన ఫర్టిలైజర్ యజమాని కందికొండ అశోకుని ఉపాధ్యాయులు అభినందిస్తూ ఇలాంటి సేవలు మరిన్ని చేయాలని విద్యార్థులకు అండగా ఉండాలని అతనికి కృతజ్ఞతలు తెలిపారు.

# పుల్లయ్య పల్లెలో ఘనంగా స్వాతంత్ర వేడుక నిర్వహించిన గ్రామస్తులు



**నేటిసాక్షి(కె గంగాధర్)పెగడపల్లి :** పెగడపల్లి మండలంలోని బతికే పెల్లి ఆమ్లెట్ గ్రామమైన పుల్లయ్య పల్లెలో శుక్రవారం ఉదయం 79 వ స్వాతంత్ర వేడుకను ఘనంగా జరిపారు గ్రామస్తులు జాతీయ జెండాను ఎగురవేసి ప్రసంగించారు ఈ సందర్భంగా జరిగిన వేడుకలో పుల్లయ్య పల్లె విద్యార్థులు దేశభక్తి గీతాలు ఆలపించడం అందరి దృష్టిని ఆకర్షించుకున్నారు అనంతరం పలు సాంస్కృతిక ప్రదర్శనలు విద్యార్థులు చేశారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు క్యాస సందీప్ క్యాస గంగన్న క్యాస జితేందర్ క్యాస శ్రీనివాస్ క్యాస రాకేష్ చీపిరిశెట్టి తిరుపతి క్యాస శేఖర్ క్యాస గణేష్ బెస్త రామన్న బెస్త లక్ష్మణ్ పెద్దలు ఇతరులు పాల్గొన్నారు

# అమీర్పేట్ లో జెండా ఆవిష్కరించిన సిహెచ్ యాదయ్య

**మహేశ్వరం నియోజకవర్గం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చాకలి యాదయ్య**



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 15:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం అమీర్పేట్ గ్రామంలో... మహేశ్వరం నియోజకవర్గం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చాకలి.యాదయ్య, అమీర్పెట్ గ్రామంలో 7వా వార్డ్ లో జాతీయ జెండాను ఎగురవేశారు.అమీర్పేట్ గ్రామం ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆవుల యాదయ్య మహేశ్వరం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజి సర్పంచులు బస్వా శ్రీశైలం గౌడ్, కాసుల అనంతయ్య గౌడ్, మాజీ ఎంపిటిసి కుమారి రాయప్ప, మాజీ ఉప సర్పంచ్ పోతుల నర్సింగ్ పటేల్, వర్కల యాదగిరి, మాజీ వాడు మెంబర్స్ ,కడల భాస్కర్, ఎర్ర చంద్రమోహన్,హైదాబాద్ రాజేందర్ గ్రామ శాఖ అధ్యక్షులు, మహేశ్వరం మండలం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు ఎర్ర నవీన్ కుమార్,మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారుదేశ స్వాతంత్ర్యం కోసం త్యాగాలు చేసిన అమరవీరులను,ఉద్యమకారుల పోరాటాలనుఈసందర్భంగా గుర్తు చేసుకున్నారు.

# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..




# ఎండపల్లిలో ఎగిరిన మువ్వన్నెల జెండా

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**నేటి సాక్షి, ఎండపల్లి (రియాజ్):** మండల వ్యాప్తంగా వాడవాడలా మువ్వన్నెల జెండా ఎగిరింది. శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవంను పురస్కరించుకుని వేడుకలు ఘనంగా జరిగాయి. పలు ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, కుల సంఘ భవనాలు, గ్రామాలలోని ప్రధాన కూడలిలో రంగు రంగుల తోరణాలతో శోభాయమానంగా తీర్చిదిద్ది జాతీయ త్రివర్ణ పథకాన్ని ఆవిష్కరించారు. తహశీల్దార్ కార్యాలయంలో ఎడ్ల అనిల్ కుమార్, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో యు.నరేష్ కుమార్, పోలీసు శాఖ కార్యాలయంతో పాటు రాజారాంపల్లి కూడలిలో ఎస్సై ఆర్.ఉమా సాగర్ టీయూడబ్ల్యూజే ప్రెస్ క్లబ్ లో అధ్యక్షుడు నల్లాల కుమార్, గుల్లకోట రైతువేదిక వద్ద వ్యవసాయ అధికారి కమల్ల మహేష్, ఎండపల్లి లో ఎస్సీ సంక్షేమ బాలుర వసతి గృహంలో అధికారి మహ్మద్ అప్సర్, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సింహచలం జగన్, గ్రామ పంచాయితీ కార్యాలయాల్లో ప్రత్యేక అధికారులు, కార్యదర్శులు, పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండా ఎగురవేశారు. రాజారాంపల్లి అక్షర హై స్కూల్ విద్యార్థులు, భారత మాత, భగత్ సింగ్, గాంధీ, ఆర్మీ జవాన్ వేశాదరణతో నిర్వహించిన ర్యాలీ, విన్యాసాలు అలరించాయి. ఈ సందర్భంగా పలువురు మాట్లడుతూ.. బ్రిటీష్ బానిస సంకెళ్లు తెంచి స్వేచ్ఛా వాయువులు పీల్చుకునేందుకు ఎందరో మహనుబావుల త్యాగాల ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న భారత స్వాతంత్ర్యం అని అన్నారు. ఈ కార్యక్రమాలలో పలు శాఖల అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గొల్లపల్లి లో ఆకట్టుకున్న విద్యార్థుల ప్రదర్శన



**నేటి సాక్షి, దేవరకద్ర ఆగస్టు 15 :** మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల మండలం గొల్లపల్లి లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల ప్రదర్శన అందర్నీ ఎంతగానో ఆకట్టుకుంది. 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా పాఠశాల విద్యార్థులు వివిధ వేషధారణలో అందరిని అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విజయకృష్ణ, శ్రీశైలం, గమలమ్మ, విజయలక్ష్మి, పురుషోత్తం, బలరాం, శ్రీనివాస్ ఆర్య, పి ఈ టి సాధియా ఫర్హాత్, జయమ్మ, మొక్తదీర్ ఆయా తరగతుల విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉద్యోగులకు ఉత్తమ అవార్డులు



**నేటి సాక్షి(రేగుంట ప్రసాద్) లక్షెట్టిపేట :** 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని గురువారం ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్ రావు మరియు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ చేతుల మీదుగా లక్షెట్టిపేటకు చెందిన పలువురు అధికారులు ఉత్తమ ఉద్యోగిగా గుర్తింపు పొందుతూ జిల్లా సమీకృత కార్యాలయం మంచిర్యాలలో ప్రశంస పత్రాలను అందుకున్నారు. ఉత్తమ ఉద్యోగిగా ఎంపిడిఓ సరోజ, సి డి పి ఓ రేష్మ, ఏ డీ ఈ (ఆపరేషన్స్ )గా ప్రభాకర్ రావు, ప్రోహిబిషన్ ఎక్సైజ్ కానిస్టేబుల్ సాయిబాబు, ప్రభుత్వ ఆసుపత్రి స్టాఫ్ నర్స్ పరం జ్యోతి అవార్డు అందుకున్నారు. ప్రభుత్వ సలహాదారు, జిల్లా కలెక్టర్ లతో పాటు డీసీపీ భాస్కర్ చేతుల మీదుగా సబ్ ఇన్స్పెక్టర్ సురేష్ , పోలీస్ కానిస్టేబుల్ రంజిత్ కుమార్ (3049) లు అవార్డు అందుకున్నారు. అవార్డు గ్రహీతలను ఉన్నత అధికారులు, సహా ఉద్యోగులు, సన్నిహితులు అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.


# దేశ ప్రజలకు స్వాతంత్ర్యదినోత్సవ శుభాకాంక్షలు

## మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్



**నేటి సాక్షి వికారాబాద్:** స్వతంత్ర దినోత్సవం సందర్భంగా వికారాబాద్ జిల్లా బీ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలతో కలిసి వికారాబాద్ పట్టణం ఎన్నెపల్లి లోని బీ ఆర్ ఎస్ భవన్ (బీ ఆర్ ఎస్ పార్టీ జిల్లా కార్యాలయం) లో జాతీయ జెండా ను ఆవిష్కరించారు ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ.. ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగా పరాయి పాలన అంతమై మనం సంతోషంగా ఉన్నామని, వారి త్యాగాలకు ఎంతో రుణపడి ఉండాలని కోరుకుంటూ... దేశ ప్రజలకు 79 వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ కార్యక్రమం లో నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కోయిల్ సాగర్ లో నిలకడగా నీటిమట్టం



**నేటి సాక్షి, దేవరకద్ర ఆగస్టు 15 :** మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం పరిధిలోని దేవరకద్ర మండలం భారీ నీటిపారుదల ప్రాజెక్టు కోయిల సాగర్ లో శుక్రవారం నీటిమట్టం నిలకడగా ఉంది. దీంతో కేవలం 1 షట్టర్ తెరిచి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. ఇది ఇలా ఉండగా కోయిల్ సాగర్ ప్రాజెక్టు లోకి వచ్చి చేరే కోయిలకొండ, అంకిళ్ల వాగుల ఉధృతి కూడా తగ్గింది. దీంతో ప్రాజెక్టులో అంతగా నీటిమట్టం పెరగడం లేదు.

# మహేశ్వరం సేవాదళ్ అధ్యక్షునిగా చింపంగి మల్లేష్

## రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్ చేతుల మీదుగా నియామక పత్రం



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 15 :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండలం కోళ్ల పడకల్ గ్రామానికి చెందిన చెంపంగి మల్లేష్ ని మహేశ్వరం మండల్ సేవాదళ్ అధ్యక్షునిగా.. రాష్ట్ర అధ్యక్షులు విద్యల జితేందర్ ఆధ్వర్యంలో... మరియు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి మరియు పిసిసి కార్యవర్గ సభ్యులు దెప భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ యొక్క నియామక పత్రం అందజేయడం జరిగింది మల్లేష్ మాట్లాడుతూ.. మహేశ్వరం మండల్ సేవాదళ్ అధ్యక్షునిగా.. నియమించిన సందర్భంగా.. మహేశ్వరం మండల ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉండి నా యొక్క బాధ్యతని నిర్వహిస్తానని తెలియజేశారు అతి త్వరలోనే.. గ్రామాల వారిగా కమిటీలు కూడా వేయడం జరుగుతుందని తెలియజేశారు నన్ను నమ్మి మండల అధ్యక్షుడు పదవి ఇచ్చినందుకుగాను కేఎల్ఆర్ కి,డిబిఆర్ కి, ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు

# ప్రజా నాయకుడు ఇరుగురాల ఆనందం జన్మదినం సందర్భంగా..



**నేటిసాక్షి (కె గంగాధర్ )పెగడపల్లి :** పెగడపల్లి మండలంలో ప్రజా నాయకుడు ఇరుగురాల ఆనందం పుట్టినరోజు వేడుకను ఘనంగా నిర్వహించిన ప్రధాన అనుచరులు ఈ వేడుకలో అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కేక్ కటింగ్ చేయడం జరిగింది . ఆనందం పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు బహుమతులు అందజేశారు తన పుట్టినరోజున ఇరువురాల ఆనందం మాట్లాడుతూ ప్రజాసేవ చేయడం ఎంతో గొప్ప వరమని తన పుట్టినరోజు ఆగస్టు 15న రావడం తన అదృష్టంగా భావిస్తున్నారని చెప్పడం జరిగింది ఈ పుట్టినరోజును ఇంత ఘనంగా నిర్వహించినటువంటి మిత్ర బృందానికి ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో క్యాస గంగాధర్, కోరుగంటి రాజేశ్వరరావు లోక మల్లారెడ్డి ఉప్పుగండ్ల నరేందర్ రెడ్డి షేక్ షకీల్ మడిగెల తిరుపతి మాజీ సర్పంచ్ ఉప్పులంచ లక్ష్మణ్ మాజీ వైస్ ఎంపీపీ కర్ణాకర్ రావు రాజశేఖర్ మాజీ ఎంపిటిసి బొమ్మని స్వామి మాజీ సర్పంచ్ ఆనందం ఇతర ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ప్రభుత్వ హాస్పిటల్ ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

## డాక్టర్ రాంచద్రయ్య ఆధ్వర్యంలో.



**నేటి సాక్షి వికారాబాద్ :**వికారాబాద్ జిల్లా కేద్రం లో నీ ప్రభుత్వ హాస్పిటల్ లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎందరో స్వాతంత్ర సమరయోధుల త్యాగాల ఫలితమే ఈ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్నాం. కులము మతము బేధం లేకుండా ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో జీవించాలని 79 వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ కార్యక్రమంలో డాక్టర్లు నర్సింగ్ ఆఫీసర్, సెక్యూరిటీలు ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

# ఏనుగు చెరువు తండాలో ఘనంగా జెండా పండుగ



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 15:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామం ఏనుగు చెరువు తండాలో... గ్రామ పెద్దల ఆధ్వర్యంలో.. జాతీయ జెండా ఆవిష్కరణ. చేసిన నాయకులు.. అనంతరం పిల్లలకి నోట్ బుక్స్ పంపిణీ చేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో తండావాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది

# పెండ్యాల జెడ్పిహెచ్ఎస్‌కి మైక్ సెట్ అందజేసిన మాదిలపురం అంజిరెడ్డి



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 15 :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం పెండ్యాల గ్రామ జెడ్పిహెచ్ఎస్ స్కూల్‌లో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా గ్రామ పెద్ద మాదిలపురం అంజిరెడ్డి వారి కుమారుడు మహేందర్ రెడ్డి,విద్యార్థుల పాఠశాల కార్యక్రమాలు,సమావేశాలు సాఫీగా జరిగేలా ఉండేందుకు స్వయంగా రూ.40,000 ఖర్చు పెట్టి అత్యాధునిక మైక్ సెట్‌ను స్కూల్‌కి అందజేశారు.ఈ సదుపాయం విద్యార్థుల ప్రతిభ ప్రదర్శనలకు,జాతీయ పండుగలకు,సాంస్కృతిక కార్యక్రమాలకు ఎంతో ఉపయోగపడుతుందని, స్కూల్ ప్రధానోపాధ్యాయులు తెలిపారు.గ్రామ పంచాయతీ తరపున,ఉపాధ్యాయ వర్గం మరియు విద్యార్థుల తరపున అంజిరెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఆయన చేసిన ఈ సేవ ఇతర గ్రామ పెద్దలకు స్ఫూర్తిదాయకం అని పలువురు ప్రశంసించారు.

# శ్రీ చైతన్య హై స్కూల్ నిర్లక్ష్యం

## మహేశ్వరంలో శ్రీ చైతన్య హై స్కూల్లో 10 : 20 అయినా ఎగరని త్రివర్ణ పతాకం



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 15:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల్ కేంద్రంలోని శ్రీ చైతన్య హై స్కూల్ లో 10:20 వరకు ఎగురవేయని త్రివర్ణ పథకం స్వాతంత్ర దినోత్సవం రోజున శ్రీ చైతన్య హై స్కూల్ నిర్లక్ష్యం మహేశ్వరం గ్రామ శాఖ అధ్యక్షుడు బంగరి గల్ల లాజర్, స్వర్ణ గంటి ఆకాష్, ప్రిన్సిపల్ ని నిలదీయగా జెండా ఎప్పుడైనా ఎగరవేయొచ్చు అని నిర్లక్ష్య సమాధానం చెప్పిన . స్కూల్ ప్రిన్సిపాల్, యజమాన్యం, పై కఠినమైన చర్య తీసుకోవాలని అధికారులను కోరుతున్న మహేశ్వరం గ్రామ శాఖ అధ్యక్షుడు బంగారుగళ్ల లాజర్. ఆకాష్ ,

# ముువ్వన్నెల వేషాలు-పసిపాపల దేశభక్తి మెరుపులు

- స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో అలరించిన చిన్నారులు
- జైహింద్ నినాదాలతో మారుమ్రోగిన కోరుట్ల వీధులు

**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** 79 వ స్వాతంత్ర్య దినోత్సవం వేళ కోరుట్ల పట్టణం పసిపాపల వేషధారణలతో, దేశభక్తి నినాదాలతో ఉత్సాహభరితంగా మారింది కోరుట్ల పట్టణం పండుగ వాతావరణంలో కళకళలాడింది. వివిధ పాఠశాలలకు చెందిన చిన్నారులు మహాత్మా గాంధీ, ఝాన్సీ లక్ష్మీబాయి, భగత్ సింగ్, సుభాష్ చంద్రబోస్, అల్లూరి సీతారామరాజు, రైతుబిడ్డ,సర్దార్ పటేల్ వంటి స్వాతంత్ర్య సమరయోధుల వేషాలలో పాల్గొని ప్రజల మనసులు గెలుచుకున్నారు.పాఠశాలల ప్రాంగణాల నుంచి ప్రధాన వీధుల వరకూ దేశభక్తి కవాతు నిర్వహించగా, "జైహింద్" నినాదాలు మారుమ్రోగాయి. వేదికలపై దేశభక్తి గేయాలు, నృత్యాలు, ప్రేక్షకులను అలరించాయి. చిన్నారుల ఉత్సాహానికి హర్షధ్వానాలతో ప్రజలు స్పందించారు.స్థానిక పెద్దలు, తల్లిదండ్రులు పిల్లల్లో



దేశభక్తి, చరిత్రపై అవగాహన పెంచే ప్రయత్నాన్ని మెచ్చుకున్నారు. ముువ్వన్నెల పతాకాలు, పసిపాపల చిరునవ్వులు, దేశభక్తి నినాదాలు పట్టణానికి మరపురాని స్వాతంత్ర్య దినోత్సవాన్ని అందించాయి.

# జిల్లా పరిషత్ హై స్కూల్ లో జెండా ఆవిష్కరణ




- జిల్లా పరిషత్ హై స్కూల్ లో జెండా ఆవిష్కరణలో పాల్గొన్న తాజామాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలతభాగ్యరాజ్

**నేటి సాక్షి (భూమయ్య) మెదక్ జిల్లా .చేగుంట :** మెదక్ జిల్లా చేగుంట మండలంలి చందాయిపేట ఈరోజు గ్రామ ప్రజలకు పెద్దలకు 79 వ స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు.ముఖ్య అతిథిగా జిల్లా పరిషత్ హై స్కూల్ లో జెండా ఆవిష్కరణలో పాల్గొన్న తాజామాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలతభాగ్యరాజ్ గారు గ్రామ ప్రజల ఆశీర్వాదంతో సర్పంచ్ మాట్లాడుతూ 15 ఆగస్టు సందర్భంగా ఉపాధ్యాయులు ఆటల పోటీలు పాల్గొని గెలుపొందిన వారికి సర్పంచ్ తన సొంత డబ్బులతోనే సుమారు 8500.రూపాయలు ప్రైస్లను తీసుకొని తన చేతిలో మీదుగా గిఫ్ట్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కిషన్ సార్ వార్డ్ మెంబర్స్ కోఆప్షన్ మెంబర్స్ ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు బాల బాలికలు గ్రామస్తులు యువకులు తదితరులు పాల్గొనడం జరిగింది

# ఘనంగా 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**నేటి సాక్షి, నల్లబెల్లి ప్రతినిధి ఆగస్టు 15 :** నల్లబెల్లి మండలంలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. మండల కేంద్రమైన నల్లబెల్లి సహా గ్రామాల్లో ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. తహసిల్దార్ ముప్పు కృష్ణ, ఎంపీడీవో రవి, ఎస్ఐ గోవర్ధన్ నేతృత్వంలో కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆచార్య అంగన్వాడి కేంద్రాలలో ధనలక్ష్మి సునీత ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు రవీందర్ హైస్కూల్లో ప్రధానోపాధ్యాయురాలు వసంత స్థానిక గ్రామపంచాయతీలో కార్యదర్శి ధర్మేందర్ ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలతో పాటు కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఎదుట పార్టీ మండల అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం ఎదుట మాజీ జడ్పిటిసి జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న, బిజెపి పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు తడుక వినయ్గౌడ్ యువ జ్యోతి యూత్ క్లబ్ ఆవరణలో దామ సాంబయ్య బస్టాండ్ ఆవం-ణలో దళిత మేధాశక్తి రాష్ట్ర నాయకుడు బొట్ల పవన్ ఆటో యూనియన్ లు వి ఎఫ్ జి సొసైటీ ఆవరణలో సంఘం అధ్యక్షుడు నాగవెల్లి శ్రీను తెలంగాణ గ్రామీణ బ్యాంక్ యూనియన్ బ్యాంక్ కోఆపరేటివ్ బ్యాంక్ ఆవరణలో బ్యాంక్ మేనేజర్లు పంద్రాగస్టు సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేసి ఘనంగా వేడుకలను నిర్వహించారు పలు పార్టీలు సంఘాలు ఈ వేడుకల్లో భాగస్వామ్యం అయ్యాయి. పలు సంఘాలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించాయి. జాతీయ జెండా ఆవిష్కరణ అనంతరం ప్రసంగాలు జరిగాయి. స్వాతంత్ర్య వీరులను స్మరించ కున్నారు. ప్రజల్లో దేశభక్తి ఉత్సాహం వెల్లివిరిసింది.

# అక్రమకేసులకు భయపడేది లేదు..!!

- అండగా బిఆర్ఎస్ ఉంటుంది, ఆడబిడ్డగా కవిత ఉంటుంది

**నేటి సాక్షి మహబూబాబాద్ భూక్యా రవి నాయక్ ఆగస్టు 15 :** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం కస్తూరిన గరం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు మురళికృష్ణనాయక్ పైన కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టించి జైల్లో పెట్టించిందని, ఇలాంటి చర్యలకు భయపడేది లేదని బిఆర్ఎస్ మహబూబాబాద్ జిల్లాఅ ధ్యక్షురాలు మాలోత్ కవిత అన్నారు.మహబూబాబాద్ సబ్ జైలులో ఉన్న బిఆర్ఎస్ నాయకుడు మురళికృష్ణనాయక్ ను కలిసి పరామర్శించి, వారిలో మనోధైర్యాన్ని నింపారు. అనంతరం మురళీకృష్ణ నాయక్ కుటుంబ సభ్యులతో మాట్లాడి, అధైర్యపడవద్దని, అండగా ఉంటానని భారస జిల్లాఅధ్యక్షురాలు, మహబూబాబాద్ మాజీపార్లమెంట్ సభ్యురాలు మాలోత్ కవిత వారికి భరోసా ఇచ్చారు.బిఆర్ఎస్ జిల్లాపార్టీ అధ్యక్షురాలు మాలోత్ కవిత వెంట మహబూబాబాద్ జిల్లాపరిషత్ మాజీ కో-ఆప్షన్ సభ్యులు మహబూబ్ పాషా, బిఆర్ఎస్ నాయకులు బొడ లక్ష్మణ్ నాయక్, గంగుల సత్యనారాయణ, బండమీద సంపత్ తదితరులు ఉన్నారు.



# పాఠశాలకు కుర్చీల విరాళం



**నేటి సాక్షి,వేమనపల్లి :**కేతనపల్లి గ్రామానికి చెందిన బొద్దున బాపూజీ(బాపన్న)ఎప్పటిలాగే కేతనపల్లి పాఠశాలకు విరాళం అందించడంలో మళ్ళీ ముందున్నారు. 2010 సంవత్సరం నుండి పాఠశాలకు శాశ్వత దాతగా ఉన్న బాపూజీ ప్రధానోపాధ్యాయుల కోరిక మేరకు విద్యార్థులకు సుమారుగా రూ. 10వేల విలువ చేసే కుర్చీలను విరాళంగా అందించారు. గతంలో కూడా 20వేలు విలువ చేసే బెంచీలు అందించారని ప్రధానోపాధ్యాయులు విజయలక్ష్మి తెలిపారు. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ పేదరికంలో పుట్టి పెరిగిన పిల్లలకు, పేదలకు, పాఠశాలలకు నేనున్నా అంటూ విరాళం అందించడంలో ముందున్న బాపూజీకి పాఠశాల తరుపున కృతజ్ఞతలు తెలపడం జరిగిందని ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని చేయాలనీ కోరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు లావణ్య,ప్రత్యేక అధికారి పవన్ కుమార్ పాఠశాల చైర్మన్ తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఘనంగా 79 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**నేటి సాక్షి కొమురం భీమ్ అసిఫాబాద్ ప్రతి నిధి ఆగస్టు 15 :** కొమురం భీం జిల్లా కాగజ్నగర్ పట్టణంలో పలు వీధుల్లో ఘనంగా 79 వ గణతంత్ర దినోత్సవం వేడుకలను పలు పార్టీలు నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు సర్ సిల్క్ కాలనీలో సర్కిల్ చౌరస్తాలో మాజీ శాసనసభ్యులు కోనేరు కోనప్ప జెండాఎగరవేసి ఎగరవేసినారు అదే చౌరస్తాలో డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మరియు ఎం ఐ ఎం పట్టణ అధ్యక్షులు మొబిన్ వారి కార్యకర్తలు గణతంత్ర దినోత్సవ వేడుకలను జరుపుకున్నారు ప్రజలకు గణతంత్ర దినోత్సవ. శుభాకాంక్షలు తెలిపినారు ఎందరో త్యాగాల ఫలితాలు మేము ఈరోజు అనుభవిస్తున్నాను అని వారు కొనియాడారు ఈ కార్యక్రమంలో పలు పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# తాటిచెట్టుపై జాతీయ జెండా ఆవిష్కరణ



**నేటి సాక్షి, జగిత్యాల ప్రతినిధి గుండ ప్రశాంత్ గౌడ్ :** జగిత్యాల రూరల్ మండలం జాబితాపూర్ గ్రామంలో.స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఓ అరుదైన దృశ్యం కనిపించింది. దేశభక్తిని చాటుకుంటూ కొందరు గౌడ కులస్తులు య-ువకులు కలిసి పెద్ద సైజు జాతీయ జెండాను తయారు చేశారు. అనంతరం ఒక గౌడ కులస్థుడు తాటిచెట్టు ఎక్కి దానిని ఎగరవేయడం అందరినీ ఆకట్టుకుంది. ఈ అద్భుత దృశ్యం ఇప్పుడు.సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది ఈ వినూత్న.కార్యక్రమంపై సర్వత్రా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి.

# ఎందరో మహానుభావుల త్యాగాల ఫలమే స్వాతంత్ర దినోత్సవం



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** ఎందరో అమరవీరుల త్యాగాల ఫలితమే 79వ స్వాతంత్ర దినోత్సవం వేడుకలని శ్రీ అరవరాజ్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ దుర్గారెడ్డి అన్నారు. పట్టణంలోని టాకా రోడ్డులో ఉన్న "శ్రీ అరోరా జూనియర్ కళాశాలలో" శుక్రవారం 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ దుర్గారెడ్డి జాతీయ అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి, ఘన నివాళులర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కళాశాల కార్యక్రమంలో డైరెక్టర్స్ మట్టయ్య, రాజశేఖర్, వెంకటేశ్వర్లు, పరమేష్, నరసింహా, అధ్యాపక బృందం మరియు విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.